శ్రీకాళహస్తీశ్వర శతకము
రూ॥40/-
పేజీలు:48

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్),
హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్,
కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్
హన్మకొండ.

www.prajapaksham.in
PRAJAPAKSHAM ★

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

జయజయహే తెలంగాణ
తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు నెరవేర్చాలి
రాష్ట్ర అవతరణ వేడుకలకు కెసిఆర్‌కు ఆహ్వానం
- లోపలి పేజీల్లో...

సంపుటి 07, సంచిక: 180 | శనివారం | 01-06-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 8+8 | వెల రూ. 5.00

# ఝుఠోకే సర్దార్.... దో షెహజాదే

## ‘విష గురు’, ‘అనుభవి చోర్’

### లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో పరుష పదాలతో విమర్శల పర్వం

**న్యూఢిల్లీ :** లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో మునుపెన్నడూ లేని రీతిలో పరుష పదాలతో విమర్శల పర్వం సాగింది. ‘విష గురు’, ‘అనుభవి చోర్’, ‘దో షెహజాదే’, మొదలు ‘మంగళ సూత్రం, ముజ్రా, మటన్, మచ్లీ’ వంటి అనేక పదాలు మనకు ప్రచారంలో వినపడ్డాయి. కొన్ని వ్యంగ్య బాణాలు కాగా, మరికొన్ని ప్రత్యర్థి పార్టీ వారిని ఉద్దేశించిన తప్పుడు పేర్లతో విమర్శలు ఉన్నాయి. ఎన్నికల వేడి పెరిగిన కొద్ది వాగ్బాణాలలో వాడి పెరిగిది. పప్పెట్ కింగ్ ఆఫ్ టెంపో బిలియనర్స్ (టెంపో బిలియనీర్‌ల తోలు బొమ్మ ) అని మోదీని ఉద్దేశించి రాహుల్ గాంధీ అన్నారు.ఆదానీ, అంబానీలు టెంపో నిండా డబ్బును పంపారని మోదీ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా ఆయన పై వ్యాఖ్యలు చేశారు. రాహుల్‌గాంధీ, అఖిలేశ్ యాదవ్‌లను ఉద్దేశించి ‘దో షెహజాదే’ (ఇద్దరు యువరాజులు) అని, వారిద్దరూ బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రచారంలో మోదీ ఆరోపణలు గుప్పించారు. మోదీ ప్రసంగాలను ఆయన వాడిన భాషను ఉద్దేశించి ఆయన ‘విశ్వ గురు’ కాదు ‘విష గురు’ అని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థి, ప్రముఖ తరువాయి 2లో





# తుది పోరు నేడే

## 8 రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో ఎన్నికలు

- బరిలో ప్రధాని మోదీ సహా ప్రముఖులు
- పోలింగ్ గడువు ముగిసిన తరువాత ఎగ్జిట్ ఫలితాలు



### మోదీ నియోజకవర్గం ఎన్నికలు ఈ దశలోనే

ఏడోవిడత లోకసభ ఎన్నికల్లో ముఖ్యంగా ఐదు స్థానాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అందులో మొదటిది ప్రధాని నరేంద్రమోదీ పోటీ చేస్తున్న వారణాసి. ఆయన ప్రత్యర్థిగా కాంగ్రెస్ తరపున అజయ్ రాయ్ పోటీ చేస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో వారణాసి నుంచి రెండుసార్లు విజయం సాధించిన మోదీ, ఇప్పుడు మూడోసారి జయకేతనం ఎగురవేసి హ్యాట్రిక్ సాధించాలని భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌రాయ్ 2012లో బిజెపికి రాజీనామా చేసి హస్తం గూటికి చేరారు. ఉత్తర్‌ప్రదేశ్ గోరఖ్‌పుర్‌లో సినీనటుల మధ్య పోటీ నెలకొంది. బిజెపి తరఫున భోజ్‌పురీ నటుడు రవికిషన్, నటి కాజల్ నిషాద్ సమాజ్‌వాదీ పార్టీ నుంచి బరిలో నిలిచారు.

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల ఏడోది, చివరివిడత పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. జూన్ 1న 8 రాష్ట్రాల్లోని 57 నియోజకవర్గాల్లో పోలింగ్ జరగనుంది. ఇందులో ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్‌లో 13 చొప్పున స్థానాలు ఉన్నాయి. బెంగాల్‌లో 9, బీహార్ 8, ఒడిశా 6, హిమాచల్ ప్రదేశ్ 4, జార్ఖండ్ 3, కేంద్రపాలిత ప్రాంతం చండీగఢ్‌లోని ఒకచోట పోలింగ్ జరగనుంది. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే ఓటింగ్ సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. ఏడో విడత ఎన్నికల బరిలో వివిధపార్టీల తరఫున 904 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరిలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు కేంద్రమంత్రి అనురాజ్ ఠాకూర్, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, లాలు ప్రసాద్ కమార్తె మిసా భారతి, ప్రముఖ నటి కంగనా రనౌట్ కూడా ఉన్నారు. పంజాబ్‌లో అత్యధికంగా 328 మంది, ఆ తర్వాత వరుసగా యుపిలో 144 మంది, బీహార్ 134, ఒడిశా 66, జార్ఖండ్ 52, హిమాచల్ 37, చండీగఢ్‌లో 19మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకుంటున్నారు. 10.06 కోట్ల మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని ఇవిఎంలలో నిక్షిప్తం చేయనున్నారు. అందులో 5.24 కోట్ల మంది పురుషులు కాగా, 4.82 కోట్ల మంది మహిళలు, 2,574 మంది థర్డ్ జెండర్లు ఉన్నారు. చివరి విడత పోలింగ్ జరిగే 57 నియోజకవర్గాల్లో మొత్తం 1,09 లక్షల పోలింగ్ కేంద్రాలను ఇసి ఏర్పాటు చేసింది. ఇప్పటికే పోలింగ్ సిబ్బందితో పాటు సామాగ్రిని తరలించింది. కాగా, శనివారం నాటి పోలింగ్‌తో సార్వత్రిక ఎన్నికలు ముగియనున్నాయి. ఏప్రిల్ 19వ తేదీన తొలి విడత పోలింగ్ తరువాయి 2లో



# ప్రధానిగా రాహుల్

- ఆయనే నా చాయిస్
- కాంగ్రెస్‌కు 128 సీట్లు : ఖర్గే

**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే వంద స్థానాల మార్కును దాటిందని, తాము 128 స్థానాలలో గెలుస్తామని ఆశిస్తున్నట్లు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఇండియా కూటమి భాగస్వాములు మూడవసారి బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాన మంత్రి పదవికి రాహుల్ గాంధీ తాను కోరుకుంటానని, ఆయన దేశ యువతకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని తెలిపారు. మల్లిఖార్జున ఖర్గేతో ఎన్‌డిటివి శుక్రవారం చేసిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ దేశ ఉన్నత పదవికి రాహుల్ గాంధీనే ఏకాభిప్రాయ అభ్యర్థి అవుతారని అనేక మంది భావిస్తున్నట్లు తెలిపారు. తాను ప్రధాని అభ్యర్థిని అవుతాననే వార్తలను ఖర్గే కొట్టిపారేశారు. నా పేరును నేనే ఎలా ప్రతిపాదిస్తాను? పార్టీ నిర్ణయిస్తుంది. భాగస్వామ్య పార్టీలు నా పేరు చెప్పి ఉండొచ్చునని, తమ పార్టీలో కూర్చొని నిర్ణయిస్తామని, 2004, 2009 తరహాలో ఒక ప్రక్రియ ఉంటుందన్నారు. ప్రధానిగా ఖర్గే పేరును గత డిసెంబర్‌లో పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ప్రతిపాదించగా, తరువాయి 2లో

# నీళ్లివ్వండి మహాప్రభో...

## సుప్రీంకోర్టు తలుపుతట్టిన ఢిల్లీ సర్కార్..

**న్యూఢిల్లీ :** నీటి యుద్ధాలు వస్తాయని పర్యావరణవేత్తలు ఎప్పటి నుంచో చెబుతున్నారు. ఆ మాటలకు ప్రస్తుత పరిస్థితులుఅక్షర సత్యాలుగా నిలుస్తున్నాయి. మొన్నటి మొన్న బెంగళూరు నగరం తీవ్ర కరవులో అల్లాడిపోగా.. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీ వంతు వచ్చింది. అక్కడ నీటి కొరత ఎంతలా ఉందంటే.. ఏకంగా సిఎం కేజ్రీవాల్ సర్కార్ చేతులెత్తేసి శుక్రవారం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. హర్యానా, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఢిల్లీకి నీటిని సరఫరా చేయాలని కోరింది. అది కూడా నెల రోజులపాటు. అంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో బుధవారం అత్యధికంగా 52.9 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఇక అక్కడి నుంచి మొదలయ్యాయి నీటి కష్టాలు. రాజధాని ప్రజలు ఒక్క బకెట్ నీరు దొరికినా ఎలాగోలా సర్దుకుపోదామని అనుకుంటున్నారు. దీంతో ప్రభుత్వానికి వినతుల మీద వినతులు ఇస్తున్నారు. ప్రభుత్వం కూడా ఏమీ చేయలేక నీరు ఇవ్వాలని అత్యుత్తమ ధర్మాసనంలో పిటిషన్ దాఖలు చేసింది. ఎండల తీవ్రతతో ఢిల్లీకి నీటి అవసరం పెరిగిందని, రాజధాని తరువాయి 2లో



## నీటిపారుదల శాఖపై

# ఎసిబి దాడులు

- నలుగురు అధికారుల అరెస్టు

ప్రజాపక్షం/హైదరాబాద్



రెండ్‌హిల్స్‌లోని రంగారెడ్డి జిల్లా నీటి పారుదల శాఖ కార్యాలయంపై గురువారం రాత్రి ఎసిబి అధికారులు దాడి చేశారు. ఈ దాడిలో లంచం డబ్బులు తీసుకున్న నలుగురు అధికారులను అరెస్టు చేశారు. వీరి నుంచి లక్ష రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. అర్ధరాత్రి వరకు కూడా నీటిపారుద శాఖ కార్యాలయంతో పాటు నిందితుల ఇళ్లపై సోదాలు నిర్వహించారు. ఎసిబి అధికారుల కథనం మేరకు... రంగారెడ్డి జిల్లా నెక్నామ్‌పూర్‌కు చెందిన బొమ్ము ఉపేంద్రనాథ్‌రెడ్డి తన ఖాళీ ప్లాట్‌లో బహుళ అంతస్థుల భవనం నిర్మించతలపెట్టాడు. ఇందుకు నీటిపారుదల శాఖ నుంచి ఎన్‌ఒసి తీసుకోవాల్సి ఉంది. ఈ మేరకు ఆ శాఖ ఇఇ కె.బన్సీలాల్, ఎఇలు కార్తీక్, నిఖేశ్‌లతో పాటు ఎంఆర్‌ఒ కార్యాలయంలో పనిచేసే సర్వేయర్ పి.గణేష్‌ను ఉపేంద్రనాథ్‌రెడ్డి ఆశ్రయించాడు. ఎన్‌ఒసి ఇచ్చేందుకు రూ.2.5 లక్షలు డిమాండ్ చేశారు. అందుకు అంగీకరించిన బాధితుడు రూ.1.5 లక్షలు ముట్టచెప్పాడు. ఇంకో రూ.లక్ష ఇవ్వాల్సి ఉంది. దీన్ని గురువారం సాయంత్రం తరువాయి 2లో

## ఎసిబికి చిక్కిన ఎస్ఐ,సిఐ

ప్రజాపక్షం/చర్లపలి

హైదరాబాద్‌లోని కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ షఫీ, సిఐ వీరాస్వామి భారీ మొత్తంలో లంచం తరువాయి 2లో





# పోడు భూములపై మళ్లీ రభస

## అటవీ అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు

ప్రజాపక్షం / ఆసిఫాబాద్

పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న గ్రామస్తులను అటవీ శాఖ అధికారులు అడ్డుకున్న ఘటన శుక్రవారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. గ్రామస్థులు, పోడు రైతులు తెలిపిన వివరాల ప్రకారం ఆసిఫాబాద్ మండలం దానాపూర్ గ్రామంలో గత 75 ఏళ్లుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వ్యవసాయ పనుల నిమిత్తం పంట భూముల్లోకి వెళ్లగా అటవీ అధికారులు అడ్డుకుంటున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ అధికారులు తమ భూములను లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని, పోడు భూముల పైనే ఆధారపడి ఉన్న తమ జీవితాలను విచ్ఛిన్నం చేయాలని అధికారులు చూస్తున్నట్లు ఆరోపించారు. పోడు భూములను సాగు తరువాయి 2లో

## ప్రజ్వల్ రేవణ్ణకు 6 వరకు సిట్ కస్టడీ



**బెంగళూరు:** పలువురు మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టు కస్టడీ విధించింది. జూన్ 6 వరకు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అశ్లీల తరువాయి 2లో



## అమరవీరుల చిహ్నాన్ని

# ఎందుకు పెట్టొద్దు

తెలంగాణ చిహ్నం విషయంలో వెనక్కి తగ్గేదేలేదు

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్

అమరవీరుల చిహ్నాన్ని ఎందుకు పెట్టకూడదు అని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ చిహ్నం విషయంలో వెనక్కి తగ్గేదేలేదని స్పష్టం చేశారు. తెలంగాణ చిహ్నంలో ఉద్యమకారుల అభిప్రాయం మేరకు అమరవీరుల స్థూపాన్ని పెడితే మీకున్న(కెసిఆర్ కుటుంబానికి) కడుపు నొప్పి ఎంటి అని అడుగుతున్నామన్నారు. గాంధీభవన్‌లో శుక్రవారం తరువాయి 8లో



పరేడ్ గ్రౌండ్స్‌లో తెలంగాణ ఆవిర్భావ రిహార్సల్స్



## ధ్యానంలో ప్రధాని మోదీ

**చెన్నై :** స్వామి వివేకానంద 131ఏళ్ల క్రితం ధ్యానం చేసిన ప్రదేశంలోనే ప్రధాని నరేంద్ర మోదీ 45 గంటల సుదీర్ఘ ధ్యాన ప్రక్రియ చేపట్టారు. గురువారం రాత్రి మొదలైన ఈ ధ్యానం శనివారం సాయంత్రం వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ఆయన మౌనంగా ఉంటారు. ప్రధాని మోదీ కాషాయ దుస్తులు ధరించి ధ్యానం చేస్తున్న దృశ్యాలను బిజెపి ఎక్స్ ద్వారా షేర్ తరువాయి 8లో

## న్యూజిలాండ్‌లో మావోరీల నిరసన




న్యూజిలాండ్ ప్రభుత్వం తమ పట్ల అవలంభిస్తున్న అనుచిత వైఖరికి వ్యతిరేకంగా మావోరీలు నిరసనలు చేపట్టారు. వేలాదిమంది మావోరీలు వీధుల్లోకి వచ్చి, ప్రధాని క్రిస్టోఫర్ లక్సన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తున్నారు. ఆక్లాండ్, వెల్లింగ్టన్ తదితర ఇతర నగరాల్లో మావోరీల ప్రదర్శలు జోరందుకున్నాయి. దీర్ఘకాలంగా తనకు ఉన్న చట్టపరమైన రక్షణలను లక్సన్ ప్రభుత్వం బలహీన పరుస్తున్నదని వారి ఆరోపణ. చాలా ప్రాంతాలకు ఉన్న మావోరీ పేర్లను ఇంగ్లీషులోకి మార్చడం కూడా వారి ఆగ్రహానికి మరో కారణం. అదే విధంగా మావోరీల ఆరోగ్యం భద్రతకు అమల్లో ఉన్న పథకాన్ని రద్దు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేయడాన్ని కూడా వారు వ్యతిరేకిస్తున్నారు. 1840లో కుదిరిన వైతాంగి ఒడంబడికను కూడా లక్సన్ సర్కారు సమీక్షించడం అన్యాయమని వారు అంటున్నారు. ఈ చర్యలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని మావోరీ పార్టీ నాయకులు స్పష్టం చేస్తున్నారు. తమ మొకొపునా (భవిష్యత్ తరాలు) వారసత్వంగా పొందే వేనువా (భూమి)నినాశనం చేసే ఎలాంటి విధానాలనైనా అంగీకరించేది లేదని తేల్చి చెప్తున్నారు. ఇలావుంటే, మావోరీల ప్రదర్శనల కారణంగా వెల్లింగ్టన్‌తోసహా పలు నగరాలు, పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. చాలా మంది నిరసనకారులు ఎరుపు నలుపు మావోరీ జెండాను ఊపుతూ, అక్యత కోసం పిలుపునిచ్చే 'టుటిరా మైన్గా ఇవి' పాట పాడుతున్నారు. తాజాగా మావోరీ నేతలు పార్లమెంటు ఏర్పాటుకు పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, స్వతంత్ర పార్లమెంటును నడిపిస్తామని ప్రకటించారు.

# డోనాల్డ్ ట్రంప్ దోషి

## స్టార్మీ డేనియల్స్ కేసులో న్యూయార్క్ జ్యూరీ తీర్పు



పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్‌తో సంబంధం బయటపడకుండా అనైతిక ఆర్థిక ఒప్పందం చేసుకున్నారన్న కేసులో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను దోషిగా పేర్కొంటూ న్యూయార్క్ జ్యూరీ తీర్పును వెల్లడించింది. అమెరికా చరిత్రలో ఒక మాజీ అధ్యక్షుడు దోషిగా తేలడం ఇదే మొదటిసారి. ఆయనపై మోపిన మొత్తం 34 నేరాభియోగాలు నిజమేనని జ్యూరీ సంచలన తీర్పునిచ్చింది. మరో ఐదు నెలల్లో జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి, మరోసారి అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ఉన్న ట్రంప్‌కు ఈ తీర్పు పరోక్షంగా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం లేకపోలేదు. జ్యూరీ తీర్పునిచ్చినంత మాత్రాన ఆయన అమెరికా అధ్యక్ష పదవికి పోటీ నుంచి వైదొలగాల్సిన అవసరం లేదు. అయితే, ప్రజల్లో ఆయనపై వ్యతిరేక వ్యక్తమయ్యే అవకాశాలు ఉండవచ్చని పరిశీలకుల అభిప్రాయం. కాగా, మాన్‌హాటన్‌లోని కోర్టుకు వెళ్లిన ట్రంప్, న్యాయమూర్తి తీర్పును చదువుతున్నంత సేపు మౌనంగా ఉన్నారు. కోర్టు బయటకు వచ్చిన తర్వాత, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది ప్రభుత్వం తనపై చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. కోర్టులో కూడా రిగ్గింగ్ జరిగిందని ఆరోపించారు. ఈ ఏడాది నవంబర్‌లో జరిగే అధ్యక్ష ఎన్నికల అనంతరం ప్రజలే నిజమైన తీర్పునిస్తారని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ కేసులో శిక్షను జ్యూరీ వెల్లడించలేదు. ఒకవేళ ట్రంప్‌కు జైలు శిక్ష పడినప్పటికీ, అమెరికా చట్టాల ప్రకారం ఆయన అధ్యక్ష పదవికి పోటీలో కొనసాగవచ్చు. ప్రస్తుతానికి ట్రంప్‌ను దోషిగా పేర్కొన్న న్యూయార్క్ కోర్టు, జులై 11న కీలక తీర్పును వెల్లడించనుంది. ఆ తీర్పు వెలువడడానికి కొన్ని రోజుల ముందు, మిల్వాకీలో రిపబ్లికన్ నేషనల్ కన్వెన్షన్ జరుగనుంది. ఆ ఈవెంట్‌లో డెమోక్రటిక్ అభ్యర్థి బైడెన్‌పై పోటీకి రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్ పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇలావుంటే, పోర్న్ స్టార్‌తో అక్రమ సంబంధం పెట్టుకొని, ఆ విషయం బయటకు పొక్కకుండా దాచేందుకు భారీ మొత్తాలను చెల్లించినట్టు వచ్చిన ఆరోపణల్లో ట్రంప్ దోషిగా తేలడంపై బైడెన్ బృందం స్పందించింది. చట్టానికి ఎవరూ అతీతులు కారన్న విషయం రుజువైందని ఓ ప్రకటనలో పేర్కొంది. రెండు రోజుల్లో, 11 గంటలపాటు చర్చించిన 12 మంది సభ్యులతో కూడిన జ్యూరీ, మొత్తం 34 అభియోగాల్లోనూ ట్రంప్‌ను దోషిగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్యానికి ట్రంప్ పెను ముప్పుగా మారారని బైడెన్ బృందం వ్యాఖ్యానించింది. ప్రాసిక్యూషన్ వాదనను అనుసరించి, 2006లో ట్రంప్ తనతో శారీరక సంబంధం పెట్టుకున్నట్టు పోర్న్ స్టార్ స్టార్మీ డేనియల్స్ ఆరోపించింది. ఈ విషయం బయటపడితే, 2016 అధ్యక్ష ఎన్నికల్లో తన అభ్యర్థిత్వంపై ప్రభావం చూపుతుందని ట్రంప్ భయపడ్డారు. ఆ విషయాన్ని దాచిపెట్టేందుకు ఆమెకు భారీ మొత్తాన్ని చెల్లించారు. సంబంధిత రికార్డులను ధ్వంసం చేశారు. ఈ ఆరోపణలను నిరూపించేందుకు ప్రాసిక్యూషన్ అనేక సాక్ష్యాధారాలను సేకరించింది. ట్రంప్ తన నిజమైన వ్యక్తిత్వాన్ని ప్రజల ముందు దాచిపెట్టారని ఆరోపించింది. ట్రంప్ తరఫు న్యాయవాదులు ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. ఎన్నికలను ప్రభావితం చేయడం అనేది ప్రజాస్వామ్యంలో భాగమని వ్యాఖ్యానించారు. స్టార్మీ డేనియల్స్‌తో తనకు ఎలాంటి శారీరక సబంధం లేదని ట్రంప్ వాదించారు. అయితే, కోర్టులో తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోలేకపోయారు. ఇలావుంటే, 2020 ఎన్నికల్లో ఓడిన తర్వాత ట్రంప్ తన అనుచరులను క్యాపిటోల్‌పైకి పంపి, అల్లర్లు సృష్టించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆ కేసు కూడా రుజువైతే, ఆయనకు కఠిన శిక్ష పడే అవకాశాలు ఉన్నాయి. ఏదిఏమైనా, స్టార్మీ డేనియల్స్ కేసులో ట్రంప్ దోషిగా తేలడం అమెరికా రాజకీయాల్లో అలజడి సృష్టిస్తున్నది. రిపబ్లికన్ పార్టీ తరఫున ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం ఆయనకు లభిస్తుందో? లేదో? అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. చట్టప్రకారం మాత్రం, ట్రంప్ పోటీని అడ్డుకునే అవకాశాలు లేవు.

ప్రపంచం

# రైల్వే కార్మికుల మెరుపు సమ్మె



బ్యూనస్‌ఎయిర్స్‌లో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం

అర్జెంటీనా రాజధాని బ్యూనస్‌ఎయిర్స్‌లో రైల్వే కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించకుండా, డిమాండ్లను ఆమోదించకుండా తాత్సారం చేస్తున్న ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రైల్వే యూనియన్ కార్మిక సంఘం ఇచ్చిన పిలుపు మేరకు సమ్మె జరిగింది. దీనితో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పలు రైళ్లు రద్దయ్యాయి. కొన్ని రైళ్లను దారి మళ్లించారు. మెరుగైన వేతనాలతో సహా, తమ డిమాండ్లపై జూన్ 4వ తేదీ వరకూ స్పందించకపోతే, దేశ వ్యాప్తంగా 24 గంటల పాటు రైళ్లను నిలిపివేస్తామని రైల్వే కార్మిక సంఘం హెచ్చరించింది. అయితే, దేశాధ్యక్షుడు జేవియర్ మిలే సూచన మేరకు, జూన్ 6వ తేదీన చర్చలకు రావాల్సిందిగా రైల్వే యూనియన్ నాయకులను ఆహ్వానించినట్టు అధికారులు ప్రకటించారు. ఇటీవల కాలంలో అన్ని రకాల వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో, అర్జెంటీనా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వార్షిక ద్రవ్యోల్బణం 300 శాతానికి చేరడం అక్కడి ఆర్థిక పరిస్థితులకు అద్దం పడుతుంది. ఈ నేపథ్యంలోనే మెరుగైన వేతనాల కోసం రైల్వే కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఇతరత్రా డిమాండ్లను కూడా ప్రస్తావిస్తున్నారు. లా ఫ్రాటెర్నిడాడ్ (ది బ్రదర్‌హుడ్) రైల్వే వర్కర్స్ యూనియన్, రైలు నెట్‌వర్క్‌ను పర్యవేక్షిస్తున్న ప్రభుత్వ సంస్థ ట్రెనెస్ అర్జెంటీనోస్‌తో వేతన చర్చలు విఫలమవడంతో, గురువారం (భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటిన తర్వాత) మెరుపు సమ్మెకు దిగారు. రైళ్లను గంటకు కేవలం 19 మైళ్ల (30 కిలోమీటర్లు) వేగానికి పరిమితం చేయాలన్న యూనియన్ పిలుపుమేరకు, సమ్మెను కొనసాగించడంతో, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణ సమయం రెండుమూడు రెట్లు పెరగడంతో ఎంతో మంది ప్రయాణికులు సమస్యలు ఎదుర్కొన్నారు. రైళ్లలో కొంత దూరం ప్రయాణించి, ఆపై బస్సుల్లో వెళ్లే వారి పరిస్థితి మరింత దారుణంగా మారింది. రైల్వే కార్మికులతో చర్చలు జరిపి, సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ప్రయాణికులు కోరుతున్నారు. కాగా, జూన్ నాలుగో తేదీలోగా ప్రభుత్వం స్పందించకపోతే, 24 గంటల దేశ వ్యాప్త సమ్మె తప్పదని రైల్వే కార్మిక సంఘం ప్రకటించడంతో, ప్రయాణికుల్లో ఆందోళన మరింత పెరుగుతున్నది.

# పోలాండ్‌కు చొరబాటుదారుల బెడద



వివిధ కారణాలతో బెలారస్ నుంచి పారిపోయి, పోలాండ్‌లోకి చొరబడుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఇటీవల పోలాండ్‌లోని బియాలోవిజా అటవీ ప్రాంతం మీదుగా పోలాండ్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన కొంత మందిని సైనికులు అడ్డుకున్నారు. దీనితో ఆగ్రహించిన ఒక శరణార్థి ఓ సైనికుడిపై కత్తితో దాడి చేసి, గాయపరిచాడు. ఈ ఘటనతో పోలాండ్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. బెలారస్‌తో ఉన్న సరిహద్దును పటిష్టపరుస్తామని పోలాండ్ ప్రధాన మంత్రి డొనాల్డ్ టస్క్ ప్రకటించారు. వలస వచ్చిన ఓ వ్యక్తి సైనికుడిని గాయపరచడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. అల్జీరియా నుంచి కూడా పోలాండ్‌లోకి చొరబాట్లు పెరిగిపోతున్నట్టు ఆయన చెప్పారు. ఇలావుంటే, బెలారస్ నుంచి వరసలను నిరోధించడానికి ఇప్పటికే ఉన్న 118 మైళ్ల పొడవైన ఇనుప ఫెన్సింగ్‌తో పాటు, సరిహద్దు వెంట 660 అడుగుల వెడల్పు గల బఫర్ జోన్‌ను ఏర్పాటు చేయనున్నట్టు పోలాండ్ అధికారులు ప్రకటించారు. వలస వచ్చిన ఓ వ్యక్తి దాడిలో గాయపడిన సైనికుడి పరిస్థితి విషయమంగా ఉందని, ప్రస్తుతం అతనికి ఆసుపత్రిలో చికిత్స జరుగుతున్నదని వివరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. బెలారస్ సరిహద్దు నుంచి పోలాండ్‌లోకి వస్తున్న వలసదారులతో చర్చలు జరపాలన్న ప్రతిపాదనను అధికారులు తోసిపుచ్చారు. సరిహద్దు ప్రాంతాలను పరిరక్షించుకుంటామని స్పష్టం చేశారు. అక్కడ అదనపు బలగాలను పంపి, పరిస్థితిని చక్కదిద్దుతామని అన్నారు. మొత్తం మీద సైనికుడిపై వలసదారుడు దాడి చేసిన ఘటన సంచలనం రేపుతున్నది. గతంలో మహిళలు, పిల్లలు ఎక్కువగా ఒక దేశం నుంచిమరో దేశానికి శరణార్థులుగా వెళ్లేవారు. కానీ, ఇప్పుడు యువకుల సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తున్నదని పోలాండ్ అధికారులు అంటున్నారు. ఈ ఏడాది ఇప్పటి వరకూ 13,000 కంటే ఎక్కువ అక్రమ క్రాసింగ్ ప్రయత్నాలు నమోదయ్యాయని చెప్తున్నారు.

## 6 వరకు సిట్ కస్టడీ (మొదటి పేజీ తరువాయి)

వీడియోల కేసులో ప్రధాన నిందితుడైన ప్రజ్వల్ తన నియోజకవర్గం హాసనలో ఎన్నిక ముగియగానే విదేశాలకు వెళ్లిపోయారు. దాంతో అతడిని స్వదేశానికి రప్పించేందుకు పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. స్వదేశానికి వచ్చి విచారణకు సహకరించాలని జెడిఎస్ పెద్దలు దేవెగౌడ, కుమారస్వామి హెచ్చరించిన నేపథ్యంలో.. శుక్రవారం జర్మనీ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు వచ్చిన అతడిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం బెంగళూరులోని కోర్టు ముందు హాజరుపర్చారు. పోలీసులు 14 రోజుల కస్టడీ కోరగా.. ప్రస్తుతం కోర్టు అతడికి ఏడు రోజుల కస్టడీ విధించింది. ఇదిలా ఉంటే.. అతడిని అరెస్టు చేసిన సిబ్బంది అంతా మహిళలే కావడం గమనార్హం. 'ఎంపి పదవిని, పలుకుబడిని అడ్డంపెట్టుకొని మహిళలపై బెదిరింపులకు పాల్పడ్డాడు. అందుకే అతడిని అరెస్టు చేసే అధికారం కూడా ఆ మహిళలకే ఉందనే సందేశాన్ని ఇవ్వాలని అనుకున్నాం' అని సిట్ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే.

**తల్లినీ ప్రశ్నించనున్న సిట్..**

ప్రజ్వల్ అరెస్టులో దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు.. ఆయన తల్లి భవానీ రేవణ్ణను విచారించేందుకు సిద్ధమయ్యారు. బాధితురాలి కిడ్నాప్ కేసులో భాగంగా జూన్ 1న విచారించనున్నట్లు ఆమెకు ఇచ్చిన నోటీసులో పేర్కొన్నారు. మహిళా పోలీసుల సమక్షంలోనే విచారణ ఉంటుందని.. ఇందుకోసం శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని సూచించారు. ఓ మహిళను కిడ్నాప్ చేసిన కేసులో భవానీ రేవణ్ణ ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. బాధిత మహిళ కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై కిడ్నాప్ కేసు నమోదయ్యింది. ఈ క్రమంలోనే ఆమెను విచారించేందుకు సిట్ సిద్ధమైంది. అయితే, ముందస్తు బెయిల్ కోసం ప్రజ్వల్, భవానీలు ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు.

## ప్రధానిగా రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ సమర్థించారు. కూటమిలోని 12 పక్షాలు ఆయన పట్ల సానుకూలంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి.

**నేడు ఇండియా కూటమి సమావేశం**

లోక్‌సభ ఎన్నికల చివరి దశ పోలింగ్ రోజైన జూన్ 1న ఇండియా కూటమి ఢిల్లీలో సమావేశం కానుంది. కౌంటింగ్ రోజున అవలంభించాల్సిన వ్యూహం గురించి ఈ సమావేశంలో చర్చించనున్నారు.

**ఎగ్జిట్‌పోల్ చర్చలకు కాంగ్రెస్ దూరం**

లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్ ఫలితాలపై టివి ఛానళ్ళలో జరిగే చర్చలకు దూరంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. జూన్ 1న లోక్‌సభ తుది దశ ఎన్నికల పోలింగ్ ముగిసిన అరగంట తరువాత వివిధ సంస్థలు ఎగ్జిట్ పోల్స్ విడుదల చేస్తాయి. ఊహాగానాలతో వెలువడే ఎగ్జిట్ పోల్స్‌పై టిఆర్‌పి కోసం జరిగే డిబేట్‌లో పాల్గొనకూడదని నిర్ణయించినట్లు కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేడా శుక్రవారం తన 'ఎక్స్' ఖాతాలో తెలిపారు. జూన్ 4న జరిగే చర్చల్లో సంతోషంగా పాల్గొంటామన్నారు.

## ఎసిబికి చిక్కిన ఎస్ఐ,సిఐ

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుంటుండగా ఎసిబికి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఎసిబి డిసిపి ఆనంద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం కుషాయిగూడకు చెందిన భరత్‌రెడ్డి భూవివాదానికి సంబంధించిన కేసును ముగించేందుకు మధ్యవర్తి ఉపేందర్ ద్వారా 3 లక్షల రూపాయలకు డీల్ కుదుర్చుకున్నాడు. కుషాయిగూడలో మధ్యవర్తి ద్వారా మూడు లక్షల రూపాయలు తీసుకుంటుండగా ఎసిబి అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ కేసులో ఎస్ఐ షఫీ, సిఐ వీరాస్వామి, ఉపేందర్‌ను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆనంద్‌కుమార్ తెలిపారు.

# రాష్ట్రంలో దంచికొడుతున్న ఎండలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : నైరుతి రుతుపవనాలు ప్రవేశించే ముందు రాష్ట్రంలో ఎండల తీవ్రత విపరితంగా పెరిగిపోతోంది. రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఎండల వేడికి ప్రజలు తల్లడిల్లిపోతున్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో రాష్ట్రంలో ఎండలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ప్రస్తుతం పశ్చిమ, వాయువ్య దిశల నుంచి వడగాల్పులు వీస్తుండటంతో గురువారం రాష్ట్రంలో చాలచోట్ల అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మంచిర్యాల జిల్లా భీమారంలో అత్యధికంగా 47.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైంది. ఇప్పటివరకు ఈ వేసివిలో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత కావడం గమనర్హం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గరిమెల్లపాడులో 47.1, కమాన్‌పూర్‌లో 46.7, కుంచపల్లిలో 46.6, కాగజ్‌నగర్, పమ్మిలో 46.5, పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైంది. చాలాచోట్ల గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీలు అధికంగా నమోదైనట్లు వాతావరణ శాఖ చెప్పింది. అలాగే రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే ఖమ్మంలో 44.5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డయింది.

**రాష్ట్రంలో తేలికపాటి వర్షాలు..**

నైరుతి రుతుపవానాలు శుక్రవారం కేరళలలోని మిగిలిన కొన్ని ప్రాంతాలు, తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో ప్రవేశించనున్నాయి. శనివారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రధానంగా శనివారం నల్లగొండ, వరంగల్, హనుమకొండ, జనగామ, సిద్ధిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేశామని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఆదివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. రాజన్నసిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోంగులాంబ గద్వాల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## నీళ్లివ్వండి మహాప్రభో...

(మొదటి పేజీ తరువాయి)

అవసరాలను తీర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిటిషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. చాణక్యపురి సంజయ్ క్యాంప్ ప్రాంతం, గీతా కాలనీ సహా పలు ప్రాంతాలు తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి. కాలనీలలోకి ట్యాంకర్లు వస్తున్నా.. ఆ నీరు ఏ మూలకూ చాలట్లేదు. కనీసం ఒక్క బకెట్ అయినా దొరుకుతుందా అనే ఆశతో గంటల తరబడి లైన్లలో వేచి చూస్తున్నారు. నీరు వృథా చేస్తున్న వారికి ప్రభుత్వం రూ.2 వేల జరిమానా విధిస్తోంది. ఈ నిబంధనను కచ్చితంగా అమలు పరచడానికి 200 బృందాలను ఏర్పాటు చేసింది. ఢిల్లీ పరిస్థితి భవిష్యత్తులోనూ ఇలాగే ఉంటే నీటి యుద్ధాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అసలు రాజధానికి ఏమైంది. పరిస్థితి ఎందుకింత అధ్వానంగా మారింది.

**అల్లాడుతున్న ప్రజలు..**

నీటి సమస్యపై ప్రభుత్వానికి దరఖాస్తులు చేసినా తమ వినతులను పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తూర్పు ఢిల్లీలోని గీతా కాలనీలో నివసించే రుడాల్ మాట్లాడుతూ, 'నీటి ఎద్దడి పెద్ద సమస్యగా మారింది. మేం ప్రభుత్వానికి రెండు దరఖాస్తులు రాశాం. కానీ పేదల మాట ఎవరు వింటారు? బతకాలంటే నీళ్లను కొనుక్కోవాల్సిందే. మునుపటి కంటే ట్యాంకర్ల ధరలు అమాంతం పెంచేశారు. మా బాధలు ఎవరు పట్టించుకుంటారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. 4 వేల నుంచి 5 వేల మందికి ఒక ట్యాంకరే సరఫరా చేస్తున్నారని.. ఆ నీరు ఎవరికి సరిపోతుందని మరొకరు ప్రశ్నించారు. 'ప్రభుత్వ ట్యాంకర్‌కు ఆర్డర్ ఇస్తే, అది రావడానికి 20 రోజులు పడుతుంది. ప్రైవేట్ ట్యాంకర్ కోసం రూ.18002000 చెల్లించాలి' అని మరొకరు వాపోయారు.

**3 రాష్ట్రాలపై ఆధారం..**

ఢిల్లీ జనాభా 2.4 కోట్లు. ఇక్కడ వర్షపాతం నిమిషానికి 600 మి.మీ, ఇది అవసరం కంటే చాలా తక్కువ. ఢిల్లీ నీటి అవసరాలలో 50 శాతం హర్యానా, ఉత్తరప్రదేశ్, పంజాబ్‌పై ఆధారపడి ఉంది. ఈ రాష్ట్రాలు నిరాకరిస్తే ఢిల్లీలో నీటి యుద్ధాలు రావడం పక్కా అంటున్నారు నిపుణులు. దీనికితోడు అత్యధిక ఉష్ణోగ్రతలు నీటి వాడకాన్ని పెంచాయి. భూగర్భ జలాలు అడుగంటాయి. దేశవ్యాప్తంగా రానున్న రోజుల్లో సైతం ఢిల్లీ, రాజస్థాన్‌లోని జైపూర్, పంజాబ్‌లోని భటిండా, ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలు కరవు పరిస్థితులను ఎదుర్కోనున్నాయి. ప్రభుత్వం పటిష్ట చర్యలు చేపట్టకపోతే కరవుతో ప్రజలు అల్లాడి చనిపోయే రోజులు వస్తాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తుది పోరు నేడే

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభం కాగా, శనివారంతో చివరి విడత పోలింగ్ ముగియనుంది. సార్వత్రిక ఎన్నికలతో పాటు ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీకు కూడా ఎన్నికలు జరిగాయి. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రక్రియ జరగనుంది. అయితే శనివారం పోలింగ్ సమయం ముగిసిన వెంటనే ఎగ్జిట్ పోల్స్ వెల్లడి కానున్నాయి.

**కింగ్ వర్సెస్ క్వీన్**

అందరి దృష్టిని ఆకర్షిస్తున్న మరో నియోజకవర్గం హిమాచల్‌ప్రదేశ్‌లోని మండి. అక్కడ రాజు, రాణి మధ్య పోటీ నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ నటి, క్వీన్ కథానాయిక కంగనా రనౌత్ బిజెపి తరఫున బరిలో ఉన్నారు. ఆమె తొలిసారి ఎన్నికల బరిలో నిలిచారు. మండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా గుర్తింపు పొందింది. ఇక్కడి నుంచి ఆ పార్టీ తరఫున రాజకుటుంబానికి చెందిన విక్రమాదిత్యసింగ్ రంగంలో ఉన్నారు. ఆయన మాజీ సిఎం వీరభద్రసింగ్, హిమాచల్ ప్రదేశ్ పిసిసి చీఫ్ ప్రతిభాదేవి సింగ్ దంపతుల కుమారుడు. హిమాచల్‌ప్రదేశ్‌లోని హమీర్‌పూర్‌లో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో కాంగ్రెస్ అభ్యర్థి సత్‌పాల్ సింగ్ రాయ్‌జాదా తలపడుతున్నారు. అనురాగ్ ఠాకూర్ ఇక్కడి నుంచి ఇప్పటివరకు వరుసగా 3సార్లు ఎంపిగా గెలుపొందారు.

**బెంగాల్‌లో అత్యధిక స్థానాలే బిజెపి టార్గెట్**

బెంగాల్‌లోని డైమండ్ హార్బర్ లోక్‌సభ నియోజకవర్గంలో సిఎం మమతా బెనర్జీ మేనల్లుడు, ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ పోటీలో ఉన్నారు. తృణమూల్ కాంగ్రెస్‌కు వ్యూహాత్మకంగా కీలకమైన ఈ స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. సిపిఐ(ఎం) నుంచి ప్రతికూర్ రహమాన్, బిజెపి తరఫున అభిజిత్ దాస్ బరిలో ఉన్నారు. బంగాల్ ఎన్నికలు కూడా ఉత్కంఠ రేపుతున్నాయి. ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బిజెపి మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. 2019 ఎన్నికల్లో టిఎంసి 22 స్థానాల్లో గెలుపొందగా బిజెపి 18 సీట్లు దక్కించుకుంది. ఈసారి బిజెపి అత్యధిక స్థానాలు గెలుపొందే రాష్ట్రాల్లో బంగాల్ మొదటి స్థానంలో ఉంటుందని కమలనాథులు చెప్పటం వల్ల ఉత్కంఠ నెలకొంది. 2016 అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు ఎంఎల్ఎలు ఉన్న బిజెపిని 2021లో ప్రధాని మోదీ 77 స్థానాల్లో గెలిపించారని ఉదహరిస్తున్నారు.

**ఇండియా కూటమి మధ్యే పోరు – కాంగ్రెస్ వర్సెస్ ఆప్**

పంజాబ్‌లో ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆప్ మధ్యే ప్రధానంగా పోటీ నెలకొంది. ఇతర రాష్ట్రాల్లో కలిసి పనిచేస్తున్న ఈ రెండు పార్టీలు అక్కడ కత్తులు దూస్తున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 చోట్ల గెలుపొందింది. బిజెపి 2, శిరోమణి అకాలీదళ్ 2, ఆప్ ఒక స్థానాన్ని నిలబెట్టుకున్నాయి. అయితే 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ బలం ఒక్కసారిగా పెరిగింది. 117 శాసనసభ స్థానాలు ఉండగా ఆప్ 92 సీట్లతో అధికారం కైవసం చేసుకుంది. కాంగ్రెస్ 18చోట్ల విజయం సాధించింది.

## అపెక్స్ బ్యాంక్ చైర్మన్, వైస్ చైర్మన్ రాజీనామా

ప్రజాపక్షం/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు శుక్రవారం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ నెల 10వ తేదీన వీరిపై అవిశ్వాస తీర్మానం ఉంది. తొమ్మిది మంది డైరెక్టర్లలో ఏడుగురు వీరికి వ్యతిరేకంగా ఉన్నారు. ఎలాగైనా ఓడిపోతామనే ఉద్దేశ్యంతో వీరిద్దరు రాజీనామా చేశారు.

## ఎసిబి దాడులు

(మొదటి పేజీ తరువాయి)

ఇఇ కార్యాలయంలోనే తీసుకుంటామని అధికారులు చెప్పారు. ఈ లోపు బాధితుడు ఎసిబి అధికారులుకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఎసిబి అధికారులు నిఘా పెట్టారు. రాత్రి 8 గంటల సమయంలో రూ.లక్ష లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఈ విషయం గ్రహించిన ఇఇ బన్సీలాల్ అక్కడి నుంచి చాకచక్యంగా పారిపోయాడు. నాలుగు గంటలు ఎసిబి అధికారులు శ్రమించి ఇఇని పట్టుకున్నారు. ఈ నలుగురు నిందితులను ఎసిబి కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ విధించారు. దీంతో వీరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.నిందితుల కార్యాలయంతో పాటు వారి ఇళ్లపై కూడా ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు.కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## మళ్లీ రభస (మొదటి పేజీ తరువాయి)

చేసుకుంటున్న వారిపై కేసులు నమోదు చేస్తామని అటవీ శాఖ అధికారులు బెదిరించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో గ్రామస్థులకు అటవీ అధికారులకు మధ్య వాగ్వాదం పెరగడంతో కొంతసేపు గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు పోడు భూముల సమస్యలను ప్రభుత్వము దృష్టికి తీసుకెళ్ళి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

**అటవీ భూముల పరిశీలకే గ్రామంలోకి వచ్చాం : అటవీ అధికారులు**

గ్రామ సమీపంలోని అటవీ భూములను పరిశీలించడానికి మాత్రమే వచ్చామని, గ్రామస్థుల భూములను లాక్కోవడానికి రాలేదని, ఈ విషయంపై గ్రామస్తులకు వివరించామని అయినప్పటికీ వారు వినలేదని మరోవైపు అటవీ అధికారులు చెప్పుకొచ్చారు.

## దో షెహజాదే (మొదటి పేజీ తరువాయి)

సినీ నటి కంగనా రనౌత్‌ను ఉద్దేశించి 'మండీ మే భావ్ క్యా చల్ రహా హై' అంటూ ఆమె ఫోటోను పెట్టి కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాతే సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు. దీనిపై పెద్ద ఎత్తున వ్యతిరక వ్యాఖ్యలు రావడంతో ఆమె వెంటనే ఆ పోస్టును తన సామాజిక ఖాతా నుండి తొలగించారు.తాను కేవలం భౌతికంగానే తన తల్లికి జన్మించానని మోదీ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందిస్తూ ఇలా సామాన్యుడు అంటే మానసిక నిపుణుల దగ్గరకు తీసుకెళ్ళారని అన్నారు. మోదీ స్వ ఘోషిత్ భగవాన్ (మోదీ .. స్వీయ ప్రకటిత దేవుడు) అని మరో కాంగ్రెస్ నేత జై రామ్ రమేశ్ ఎద్దేవా చేశారు. అనుభవి చోర్ (అనుభవం కలిగిన దొంగ) అని, అందుకే ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు సంబంధించి డబ్బు ప్రమేయం కనపడకుండా చేశారని అరవింద్‌కేజ్రీవాల్‌ను ఉద్దేశించి ఒక ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ అన్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఇండియా కూటమి బానిసత్వం చేస్తుందని, ముజ్రా చేస్తుందని మోదీ అన్నారు. శ్రావణ మాసంలో ఆర్‌జెడి నేత తేజస్వీ యాదవ్ చేపలు భుజించడం, లాలూ ప్రసాద్ యాదవ్ మాసం తింటున్న వీడియోలను బిజెపి పెద్ద ఎత్తున ప్రచారం చేసింది. దీనిపై మోదీ స్పందిస్తూ ప్రతిపక్షాలు మొఘలుల ఆలోచన విధానంతో వ్యవహరిస్తున్నాయని, మెజారిటీ మతాన్ని అవమానిస్తున్నాయని అన్నారు. అలాగే రాజస్తాన్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హిందూ మహిళల మంగళ సూత్రాలు లాగేసుకొని , చొరబాటుదారులకు , ఎక్కువ పిల్లలు ఉన్నవారికి పంచుతారని పరోక్షంగా ముస్లింలను ఉద్దేశించి అన్నారు. జూటోంకా సర్దార్ (అబద్ధాల సర్దార్) అంటూ మోదీని ఉద్దేశించి మల్లిఖార్జున ఖర్గే అన్నారు. ఇలా అనేక పదాలు ప్రచారంలో నేతల నోటి నుండి వెలువడ్డాయి.

## ఆర్చ్‌బిషప్ తుమ్మబాలకు సిఎం నివాళి



**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మబాల పార్థీవదేహానికి ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నివాళులర్పించారు. శుక్రవారం సికింద్రాబాద్ సెయింట్ మేరీ స్కూల్‌కు వెళ్ళి బిషప్ తుమ్మబాల పార్థీవదేహంపై ముఖ్యమంత్రి శ్రద్ధాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో తుమ్మబాల ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. శాంతి,మతసామరస్యం,విద్యను ఆయన ప్రజలకు అందించారని తెలిపారు. వ్యక్తిగతంగా తుమ్మబాలతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని, 2019 ఎంపి ఎన్నికల్లో, 2023 శాసనసభ ఎన్నికల్లో బిషప్ తుమ్మబాల మంచి మనసుతో ఆశీర్వదించారని, ఆయన ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సిఎం అన్నారు. బిషప్ తుమ్మబాల మరణం వారి అభిమానులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని, ఆయన సేవలను కొనియాడారు. తుమ్మబాల సందేశం స్ఫూర్తితో ముందుకెళ్లాలని సిఎం అన్నారు.

**డిప్యూటి సిఎం సంతాపం**

విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మ బాల మృతి పట్ల డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తుమ్మ బాల పేద, సామాన్య ప్రజలకు తమ సంస్థల ద్వారా మెరుగైన విద్యను అందించి సమాజ వికాసానికి దోహదపడ్డారని ఆయన పేర్కొన్నారు. తుమ్మ బాల మరణం అభిమానులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని, శాంతి, సామరస్యం పరిడవిల్లాలని డిప్యూటీ సిఎం ఒక సంతాప సందేశంలో పేర్కొన్నారు.

## గుర్తింపులేని పాఠశాలలను సీజ్ చేయాలి

డిఇఒకు ఎఐఎస్‌ఎఫ్ వినతి




**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గుర్తింపు లేని ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలను గుర్తించి వాటిని సీజ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్‌ఎఫ్) ఖమ్మంజిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ తెలిపారు. గుర్తింపు లేని పాఠశాలలను గుర్తించి అడ్మిషన్ల ముసుగులో ఫీజుల మోత మోగిస్తున్న, యూనిఫాం, స్టేషనరీ, పుస్తక విక్రయాలు నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం ఏఐఎస్‌ఎఫ్ ఖమ్మంజిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖర శర్మకు వినతి పత్రం సమర్పించారు.రామకృష్ణ మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యాలు అనుమతులు లేకుండానే కోట్ల రూపాయలు దండుకుంటున్నాయన్నారు. డోనేషన్ల పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడంతో పాటు పుస్తకాలు, యూనిఫాం ఇతరత్రా అంటూ సపరేట్‌గా ప్రైవేటు పాఠశాలలు వసూళ్ల దందాకు పాల్పడుతున్నాయన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలో ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ విద్యార్థులకు 25 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని నిబంధన ఉన్నా వాటిని ఉల్లంఘిస్తున్నారన్నారు. జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా సహాయ కార్యదర్శులు మధు, శివ, అయ్యప్ప, నరేష్, గోపి, సాయి పాల్గొన్నారు.

## 'తెలంగాణ తేజం' పాట ఆవిష్కరణ




**ప్రజాపక్షం/హైదరాబాద్:** జబర్దస్త్ నటుడు రాకింగ్ రాకేశ్ హీరోగా తెరకెక్కిన కెసిఆర్ ( కేశవ చంద్ర రమావత్ ) సినిమాలోని 'తెలంగాణ తేజం'పాటను బిఆర్‌ఎస్ అధ్యక్షుడు కెసిఆర్ ఆవిష్కరించారు. హైదరాబాద్ నందినగర్‌లోని కెసిఆర్ నివాసంలో రాకింగ్ రాకేశ్ శుక్రవారం కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ తేజం పాటను కెసిఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ చరణ్ అర్జున్, జోర్దార్ సుజాత, సింగర్లు విహ, గీత, రచయిత సంజయ్ మహేశ్ పాల్గొన్నారు.

### రాష్ట్రావతరణ వేడుకకు కెసిఆర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం /హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు ఆహ్వానం అందింది. సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ నందినగర్‌లో గల కెసిఆర్ నివాసానికి వెళ్లి స్వయంగా అయనను రాష్ట్ర అవతరణ వేడుకలకు ఆహ్వానించినట్లు ప్రభుత్వ సలహాదారు, ప్రోటోకాల్ ఇంచార్జ్ హర్కర వేణుగోపాల్‌రావు తెలిపారు. ఆహ్వాన పత్రికతో పాటు కెసిఆర్‌కు సిఎం రాసిన లేఖను కూడా అందజేసినట్లు తెలిపారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఆయనను కోరామని, కెసిఆర్ సానుకూలంగా స్పందించారని అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించేందుకు సిద్ధమవుతోందని, ప్రజలందరికీ ఇది పండుగ ఆయన అన్నారు.

## భక్తులకు మోదీ క్షమాపణలు చెప్పాలి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రధాని నరేంద్ర మోదీ కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద 45 గంటల ధ్యానంతో రోజూ వేలాది గా వచ్చే యాత్రికులకు తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు జి.నిరంజన్ ఆవేదన వ్యక్తం చేశారు. రాక్ మెమోరియల్‌కు వచ్చే భక్తులకు మోదీ క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మెమోరియల్ నిర్వాహకులు యాత్రికుల ఇబ్బందులు పట్టించుకోకుండా మోదీకి ఎలా అనుమతి ఇచ్చారు అని ప్రశ్నించారు. మోదీ నిర్వాకం తెలియక దేశ, విదేశాల నుండి కన్యాకుమారి కి వచ్చిన యాత్రికులు, వివేకానంద రాక్ మెమోరియల్ ను దర్శించకుండానే వెనుతిరిగి వెళ్లాల్సి వచ్చిందన్నారు.మోదీకి తన సోయి తప్ప ప్రజల వెతలు పట్టవని మరోసారి తేలి పోయిందని విమర్శించారు.ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అవేమితనకు పట్టనట్టు 45గంటల ధ్యానం చేయడం మోదీకే చెల్లిందన్నారు. ఇది ధ్యానమా, కొంగ జపమా భగవంతుడి కే తెలియాలని పేర్కొన్నారు.

## న్యాయవాదుల సంక్షేమానికి నిధులు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం రూ.7 కోట్లను మంజూరు చేసింది. న్యాయశాఖ కార్యదర్శి ఆర్. తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ స్టేట్ అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ అమలు చేస్తున్న న్యాయవాదులహెల్త్ ఇన్స్యూరెన్స్ స్కీమ్, గ్రూప్ యాక్సిడెంట్ పాలసీ నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం 2024/25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.7 కోట్లను మంజూరు చేసింది.

# బీడీల కమీషన్ రేటు పెంపు

### వెయ్యి బీడీలకు రూ.4.50లు

ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రతి వెయ్యి బిడిలకు గతంలో చెల్లిస్తున్న రూ.18.10 నుండి రూ.4.50 పైసలను పెంచి, మొత్తం రూ.22.60పైసలు పెంచేందుకు అంగీకారం కుదిరింది. పెరిగిన కమీషన్‌ను ఏప్రిల్ 2024 నుండి అమలు చేసేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి. ఏరియర్స్ కమీషన్ కూడా చెల్లించేందుకు బిడి కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో నిజామాబాద్‌లో బిడి యాజమానులకు, మధ్య శుక్రవారం జరిగిన చర్చలలో ఒప్పందం కుదిరింది. ఈ మేరకు ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ ఒక ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్‌లో జరిగిన బిడి యాజమానులకు, బిసి కార్మిక సంఘాల నాయకుల సమక్షంలో జరిగిన చర్చలు సఫలమయ్యాయని తెలంగాణ బిడి ఫెడరేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, నిజామాబాద్ జిల్లా కార్యదర్శి వై. ఓమయ్య, జగిత్యాల జిల్లా కార్యదర్శి ముక్రం, భానుచందర్ సంయుక్తంగా ప్రకటించాయి. తెలంగాణ రాష్ట్రంలోని బిడి పరిశ్రమలో పని చేస్తున్నకమీషన్ రేటును పెంచాలని చాలా కాలంగా యాజమాన్యాలతో చర్చలు, సంప్రదింపులు జరుగుతున్నప్పటికి, యాజమాన్యాలు వాయిదా వేస్తున్నాయని, రాష్ట్రంలో పని చేస్తున్న ఏడు లక్షల బిడి కార్మికులకు వేతనాలను పెంచినరోజు టేజు పెంచకుండా యాజమాన్యాలు కాలయాపన చేసేందుకు ప్రయత్నించాయని వారు తెలిపారు.కాగానిజామాబాద్‌జిల్లాకేంద్రంలోని నికిల్ సాయి హోటల్‌లో జరిగిన బిడి మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హితేంద్ర ఉపాధ్యాయ, రాష్ట్ర కార్యదర్శి ధర్మేంద్రగాంధీ, యాజమాన్యాల ప్రతినిధులు, టేపతినిధులు,బిడి ఫెడరేషన్‌నాయకులు యాజమాన్యాలతో చర్చలు జరిపినట్టు వారు తెలిపారు. ప్రతి వెయ్యి బిడిలకు గతంలోచెల్లిస్తున్నరూ.18.10 నుండి రూ. 4.50 పైసలు పెంచి మొత్తం రూ.22.60పైసలు పెంచేందుకు అంగీకరించారని, పెరిగిన కమీషన్ను ఏప్రిల్ 2024 నుండి అమలు చేసేందుకు యాజమాన్యాలు అంగీకరించాయని, అలాగే ఏరియర్స్ కమీషన్ కూడా చెల్లించేందుకు ఒప్పందం కుదిరిందన్నారు. ఒప్పందం రెండేళ్ల వరకు కొనసాగుతుందని,ప్రతి రెండేళ్లకు ఒకసారి కమీషన్ పెంచేందుకుయాజమాన్యాలుఅంగీకరించాయన్నారు. చర్చలు సఫలీకృతమయ్యేందుకు కృషి చేసిన మిగతా కార్మిక సంఘాల నాయకులకు, కార్మిక సంఘాలకు, యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. పెంచిన కమీషన్‌ను వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.

# బిఆర్‌ఎస్ చేసిందేమీ లేదు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్‌ఎస్ తన తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చలేదని ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ విమర్శించారు. ఉద్యమ ఆకాంక్షల నినాదాలు, నీళ్లు, నిధులు, నియామకాల అమలు జరగలేదన్నారు.పేపర్ లీకేజిలు, పరీక్షల నిర్వహణలో తప్పులు,విద్యార్థుల చదువులకు నిధులు ఇవ్వక పోవడం, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను కూడా నాటి బిఆర్‌ఎస్ ప్రభుత్వం భర్తీ చేయలేదని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా సీమాంధ్ర పెట్టుబడి దారులకు అధిక ప్రాధాన్యత నిచ్చారని, వారికే రాష్ట్రంలోని బడా ప్రాజెక్టుల నిర్మాణాలను కట్టబెట్టారని, ఈ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో అవి కుంగిపోయినేడు స్వరాష్ట్రంలో నీళ్ల కరువును తీసుకొచ్చారని దుయ్యబట్టారు. తెలంగాణలో విద్యవ్యాపారం చేస్తున్న ఏనాడూ పట్టించుకోలేదని, ఉద్యమ సమయంలో కెసిఆర్ మాట్లాడిన మాటలు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పొంతన లేదన్నారు. ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడీ చేస్తున్న కనీసం ఫీజులను నియంత్రించే పని కూడా చేయలేదని విమర్శించారు. అనేక విషయాల్లో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రాష్ట్రం ఏర్పడిన పది సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చేలా పాలనను కొనసాగించాలని కోరారు. ఉద్యమ ఆకాంక్షల్లో ముఖ్యమైన నిధులు, నియామకాల విషయంలో గత తొమ్మిదిన్నర సంవత్సరాల్లో బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేయకుండా, ప్రజలు మెచ్చేలా మన్ననలు పొందాలని సూచించారు. తెలంగాణ పదవ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తూ బడ్జెట్ లో విద్యారంగానికి అధిక నిధులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం, యూనివర్సిటీలకు అధిక ప్రాధాన్యత, నిరుద్యోగ యువతకు ఉపాధి,జాబ్ క్యాలెండర్ ప్రకటించే దిశగా అడుగులు వేయాలని వారు తెలిపారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చేలా సిఎం రేవంత్‌రెడ్డి జూన్ 2న అమరవీరుల సాక్షిగా విద్యార్థి, యువతకు, సబ్బండ వర్గానికి భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ ప్రభుత్వాన్ని కోరారు.

## ఇజ్రాయిల్ దారుణాలపై వామపక్షాల నిరసన నేడు

ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్‌లో ప్రదర్శన

**ప్రజాపక్షం /హైదరాబాద్:**పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్నదారుణాలు, అఘాయిత్యాలకు నిరసనగా, కాల్పుల విరమణను తక్షణమే అమల్లోకి తేవాలని,ఇజ్రాయిల్‌కుమోడీ ప్రభుత్వం ఆయుధ సరఫరాను, మిలటరీ సంబంధాలను ఆపాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న ఉదయం10 గంటలకు హైదరాబాద్‌లోని ఆర్‌టిసి క్రాస్ రోడ్డు వద్ద నిరసనను నిర్వహించనున్నట్లు వామపక్ష పార్టీలు ప్రకటించాయి. ప్రజాస్వామ్యవాదులు, శాంతికాముకులు, కార్యకర్తలు ఈ నిరసనలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు వామపక్ష పార్టీల నాయకులు కూనంనేని సాంబశివరావు (సిపిఐ), తమ్మినేని వీరభద్రం (సిపిఐ(యం), పోటు రంగారావు (సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్), వేములపల్లి వెంకట్రామయ్య (సిపిఐఎంఎల్ (న్యూ డెమోక్రసీ), కె గోవర్ధన్ (సిపిఐఎంఎల్ (న్యూ డెమోక్రసీ), గాదగోని రవి (ఎంసిపిఐ (యు), సిహెచ్.మురహరి ఎస్‌యుసిఐ(సి), ప్రసాదన్న (సిపిఐ(ఎంఎల్), ఎ.జానకి రాములు (ఆర్‌ఎస్‌పి), బి సురేందర్‌రెడ్డి (ఫార్వర్డ్ బ్లాక్), రమేష్‌రాజ (సిపిఐ ఎంఎల్) లిబరేషన్, శుక్రవారం సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఇజ్రాయిల్ గత కొన్ని నెలలుగా పాలస్తీనాలోని గాజా, రఫా ప్రాంతాలపై అత్యంత అమానుషమైన రీతిలో దాడులు కొనసాగిస్తున్నది. పాలస్తీనాజాతినిహననం చేయాలనేకుట్రతో వైమానిక, రాకెట్‌దాడులు చేస్తున్నది. ఈ దాడుల్లో 36వేల మంది మరణించారు.పాలస్తీనాలోని రఫా ప్రాంతంలో తాత్కాలిక నిర్వాసిత శిబిరంపై ఇటీవల ఇజ్రాయిల్ చేసిన దాడిలో పిల్లలు, వృద్ధులు, మహిళలు 45మంది సజీవ దహనమయ్యారు. తక్షణమే దాడులు ఆపాలని అంతర్జాతీయ న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇజ్రాయిల్ దాడులను నిలిపివేయకుండా కొనసాగిస్తున్నది.

## కెసిఆర్‌ను కాపాడేందుకే బిజెపి 'సిబిఐ' అంటోంది

ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి




**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ కేసులో బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌ను కాపాండేందుకు బిజెపి ప్రయత్నిస్తుందని ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. బిజెపి మిత్రపక్షం అయిన బిఆర్‌ఎస్‌ను కాపాడేందుకే ఈ కేసును సిబిఐకి అప్పగించాలని బిజెపి డిమాండ్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బిజెపి ఎప్పుడైతే సిబిఐ విచారణకు డిమాండ్ చేసిందేతన నిజస్వరూపం బయటపడిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించండి అని బిజెపి నిరసన చేయడం చూస్తుంటే ఆశ్చర్యం కల్గుతుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఎలా బిజెపికి కొమ్ముకాసిందో ప్రజలందరు చూశారన్నారు. అందుకు ప్రతిఫలంగా కెసిఆర్‌ను కాపాడాలని బిజెపి చూస్తుందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలు పాలనలో కాళేశ్వరం మీద కేంద్ర బృందాల తో నివేదికలు తీసుకుంటున్నామన్నారు. కాళేశ్వరం మీద జ్యుడీషియల్ కమిటీ వేసి.. విచారణకు ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందేనన్నారు. ఇడి, ఐటి, సిబిఐలతో కేసులు పెట్టి వేధించి.. పార్టీలో చేర్చుకోవాలని బిజెపి చూస్తుందన్నారు. కేసిఆర్ ను ఫోన్ ట్యాపింగ్ లో నుంచి కాపాడటం ఎవరి తరం కాదన్నారు. బిఎస్ సంతోష్ ను ఎంఎల్‌ఎ లా కొనుగోలు కుట్రలో ఇరికించారు అని చెబుతున్నారు కదా ఎందుకు నిరూపించలేక పోయారు అని ప్రశ్నించారు. ఇందులో బిజెపి చిత్తశుద్ధి అర్థం మవుతుందన్నారు. బిఆర్‌ఎస్‌ను బిజెపి అనుబంధ సంస్థగా మార్చుకున్నారన్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ డ్రామాలు ఇప్పటికైనా ఆపాలన్నారు.

## తాగు, సాగు నీటికి సత్వర పరిష్కారం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం:** పాలేరు నియోజక వర్గంలో సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకోనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్నికలప్పుడు వచ్చి ఓట్లు అడిగి ఆ తర్వాత ముఖం చాటేసే రకం కాదని నిరంతరం ప్రజల మధ్యనే ఉంటామని మీ సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి, ఎర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్లచెరువు , బీరోలు, ఏలువారిగూడెం, బచ్చోడు తండా, సోలిపురం, బంధంపల్లి, రాజారం, పైనంపల్లి, జూపేడ, కాకరవాయి గ్రామాలలో పర్యటించారు. వినతులు స్వీకరించారు. ఇండ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లు, రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో తనను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటానని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదేండ్లలో ప్రతి నియోజక వర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు దక్కేలా చూస్తామని హామీ ఇచ్చారు. పాలేరు నియోజక వర్గంలో మూడేళ్ల లోపే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఏడాది లోపు రోడ్లు, డ్రైన్లు పూర్తి చేస్తామని తెలిపారు. విద్య, వైద్యం ఇలా ఏ సమస్య వచ్చినా తీర్చేందుకు తాను ఎల్లవేళల అందుబాటులో ఉంటానని తెలిపారు. గ్రామ గ్రామాన పొంగులేటికి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలుకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తిరుమలాయపాలెం జెడ్పిటిసి బెల్లం శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేష్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి తలసాని ఒఎస్‌డి అరెస్ట్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో వెలుగు చూసిన 'గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం' కేసులో ఎసిబి అధికారులు పురోగతి సాధించారు. ఈ కేసులో తాజాగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఒఎస్‌డి గుండమరాజు కళ్యాణ్‌కుమార్‌తో పాటు రాష్ట్ర గొర్రెలు మరియు మేకలఅభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ సిఇఒ సబావత్ రాంచందర్‌లను ఎసిబి అధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. వీరిద్దరిని ఎసిబి కోర్టులో హాజరుపర్చగా 14 రోజుల జ్యూడీషియల్ కస్టడీ విధించారు. దీంతో చంచల్ గూడ జైలుకు తరలించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో పశుసంవర్ధక



శాఖలో 'గొర్రెల పంపిణీ పథకం కుంభకోణం' వెలుగు చూసింది. ఇందులో అధికారులతో పాటు మంత్రి ఒఎస్‌డి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడినట్లు ఎసిబి విచారణలో తేలింది. దీంతో గతంలో ఈ కేసులో పలువురు అధికారులను అరెస్టు చేసిన ఎసిబి అధికారులు తాజాగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఒఎస్‌డి కళ్యాణ్‌కుమార్‌తో పాటు మరో ఉన్నతాధికారి సబావత్ రాంచందర్‌లను అరెస్టు చేశారు. వీరిద్దరు ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై రూ.2.1 కోట్ల విలువైన ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినట్లు దర్యాప్తులో తేలింది. వీరు ఇచ్చిన వాంగ్మూలం మేరకు ఈ కుంభకోణం కేసులో మరికొంత మంది అధికారులు అరెస్టు అయ్యే అవకాశాలు ఉన్నాయి. తలసాని మంత్రిగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న ఈ కుంభకోణంతో అతనికి ఏమైనా సంబంధాలు ఉన్నాయా అనే విషయంపై ఎసిబి అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు మాజీ మంత్రి పాత్రపై ఎసిబి అధికారులు ఏమీ చెప్పలేదు. ఇంతకుముందు వచ్చిన ఆరోపణలను తలసాని ఖండించారు.

## ఎసిపి ఉమామహేశ్వర్‌రావుకు ముగిసిన ఎసిబి కస్టడీ

రియల్ ఎస్టేట్ దందాపై ఆరా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ఆదాయానికి మించి ఆస్తులు కలిసిగిన కేసులో సిసిఎస్ ఎసిపి ఉమామహేశ్వర్‌రావు మూడు రోజుల ఎసిబి పోలీసుల కస్టడీ శుక్రవారంతో ముగిసింది. అతని శుక్రవారం ఎసిబి కోర్టులో హాజరుపర్చగా మెజిస్ట్రేట్ 14 రోజుల జ్యూడీషియల్ రిమాండ్ విధించారు. దీంతో ఉమామహేశ్వర్‌రావును చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఈ మూడు రోజులలో ఉమామహేశ్వర్‌రావు నుంచి కీలక విషయాలు ఎసిబి అధికారులు రాబట్టారు. బినామి పేర్లపై ఉన్న సుమారు రూ.3 కోట్ల ఆస్తులపై దర్యాప్త అధికారులు దృష్టి సారించారు.ఉమామహేశ్వర్‌రావు సబ్‌ఇన్‌స్పెక్టర్ నుంచి ఎసిపిగా విధులు నిర్వహించిన సమయంలో అతను దర్యాప్తు చేసిన కేసులను సైతం పరిశీలిస్తున్నారు. ఈ కేసులలో అతని వద్దకు వచ్చిన బాధితులు, నిందితుల నుంచి డబ్బులు తీసుకున్నట్లు కూడా దర్యాప్తులో తేలింది. ఈ మేరకు బాధితుల నుంచి వాంగ్మూలాలను స్వీకరిస్తున్నారు. అక్రమంగా సంపాదించిన సంపాదనతో ఉమామహేశ్వర్‌రావు రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహించినట్లుగా ఎసిబి అధికారులు నిర్ధారించారు.ఈ రియల్ ఎస్టేట్ దందాలో ఉమామహేశ్వర్‌రావుతో పాటు మరో ముగ్గురు డిసిపి స్థాయి అధికారులు కూడా ఉన్నట్లు విచారణలో తేలినట్లు తెలిసింది. అయితే సదరు డిసిపిలు కూడా వారి కుటుంబ సభ్యుల పేర్లపై కూడా బినామి వ్యక్తుల పేర్లతో ఆస్తులు ఖరీదు చేసినట్లు తెలిసింది. ఈ ఆస్తులకు ఎక్కువ ధర రాగానే తిరిగి అమ్మి సొమ్ము చేసుకునేవారని తెలిసింది. ఆ ముగ్గురు డిసిపిలపై పోలీసు శాఖలో చర్చానీయాంశంగా మారింది. వీరిని కూడా త్వరలో ఎసిబి అధికారులు ప్రశ్నిస్తారని తెలిసింది. అలాగే బినామి వ్యక్తులను కూడా అరెస్టు చేస్తారని తెలిసింది.

## ప్రైవేటు పాఠశాలల్లో పుస్తకాలు, స్టేషనరీ అమ్మకాలపై నిషేధం

**ప్రజాపక్షం/హైదరాబాద్:** ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలలో విద్యార్థుల యూనిఫాములు, బెల్టులు, పుస్తకాలు, పలు స్టేషనరీ తదితర వాటి విక్రయాలపై విద్యాశాఖ హైదరాబాద్ జిల్లా నిషేధించింది. ప్రైవేటు పాఠశాలల నిరంతర పర్యవేక్షణకు మండలస్థాయి కమిటీని ఏర్పాటు చేసి, నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించింది.ఈ మేరకు విద్యా శాఖ హైదరబాద్ జిల్లా ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్ర సిలబస్‌తో సహా సిబిఎస్ఇ, ఐపిఎస్ఇ పుస్తకాలను స్కూల్స్‌లో విక్రయించొద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో హైదరాబాద్ విద్యాశాఖాధికారులు ఆదేశాలు జారీ చేశారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. అయితే ఎటువంటి లాభాపేక్ష లేకుండా వ్యాపారం కాకుండా విక్రయాలకు మాత్రం అనుమతినిచ్చింది. ఇదిలా ఉండగా ప్రైయివేటు పాఠశాలలో పుస్తకాల విక్రయాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి.పుస్తకాలను కొనుగోలు చేసుకోవాలని పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారాన్ని కూడా పంపించాయి. పలు పాఠశాలల నుంచి కొందరు పుస్తకాలను కూడా కొనుగోలు చేశారు.

## రేపు టివి చౌదరి వర్థంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం:** భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, రైతు సంఘం నేత టివి చౌదరి నాల్గవ వర్థంతి సభ ఈ నెల 2న గిరిప్రసాద్ భవన్‌లో జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ నేడు తెలిపారు. భారత కమ్యూనిస్టుపార్టీ జిల్లా కార్యదర్శిగా, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా, జాతీయ సమితి సభ్యునిగా వివిధ హోదాలలో చౌదరి పనిచేశారని తెలిపారు. వర్థంతి సభలో సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకులు పాల్గొంటారని ప్రసాద్ తెలిపారు.

## టిపిసిసి లీగల్‌సెల్ కన్వీనర్‌గా ఇనాయతుల్లా

**ప్రజాపక్షం/హైదరాబాద్:** టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్‌గా మహ్మద్ ఇనాయతుల్లా నియమితులయ్యారు. ఈ మేరకు టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇనాయతుల్లా మాట్లాడుతూ తనను లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమించినందుకు సంతోషంగా ఉందని, ఈ పదవి వల్ల తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

# రెండవ ఏఎన్‌ఎంల పట్ల వివక్ష

ఎఐటియుసి నేత నర్సింహా




**ప్రజాపక్షం/ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఎం లో పని చేస్తున్న రెండవ ఏఎన్‌ఎంల పట్ల ప్రభుత్వం వివక్ష ప్రదర్శిస్తుందని ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నర్సింహా తెలిపారు. రెండవ ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేసే వరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం గిరిప్రసాద్ భవన్‌లో రెండవ ఏఎన్‌ఎంల జిల్లా స్థాయి అవగాహన సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన నర్సింహా మాట్లాడుతూ భారతదేశంలో 157 000 మంది రెండవ ఏఎన్‌ఎంలు ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో ఆరువేల మంది ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారని రెండవ ఏఎన్‌ఎంలకే పని భారం ఎక్కువగా ఉందన్నారు. రోజుకు 10 నుంచి 12 గంటల పాటు పని చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో విడుదల చేసిన జీవో నెం. 16లో రెండవ ఏఎన్‌ఎంలను చేర్చి రెగ్యులర్ చేయాలన్నారు. సమ్మె కాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన 100 శాతం గ్రాస్ శాలరీని వెంటనే అమలు చేయాలని, త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి పని భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నర్సింహా డిమాండ్ చేశారు. గ్రామ పంచాయితీ పరిధిలో ఏఎన్‌ఎంల సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం శోచనీయమన్నారు. ఉద్యోగాల్లో చేరి 25 ఏళ్ల పాటు సేవలు అందించి వట్టి చేతులతో ఇంటికి వెళ్లడం బాధాకరమన్నారు. వెంటనే ఏఎన్‌ఎంలనురెగ్యులర్ చేయాలనిడిమాండ్ చేశారు.ఏఐటియుసి రాష్ట్ర నాయకులు శింగు నర్సింహారావు, రెండవ ఏఎన్‌ఎం సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు తోట రామాంజనేయులు, సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ధనలక్ష్మి , సహాయ కార్యదర్శి హేమలత, నాయకులు సునీత,నాగమణి,కృష్ణవేణి, రాజేశ్వరి, విజయలక్ష్మి ,శైలజ,ఉమారాణిపాల్గొన్నారు.

ప్రజాపక్షం

శనివారం, జూన్ 01

# జయజయహే తెలంగాణ

## 'ఆ కాపీరైట్ మీదే' : మన్మోహన్

మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్‌సింగ్ కాస్త ఆలస్యంగానైనా ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కర్రుకాల్చి వాతపెట్టినట్లు సమాధానమిచ్చారు. శనివారం చివరి విడత పోలింగ్ జరిగే రాష్ట్రాల్లో పంజాబ్ ఉన్న సందర్భాన్ని పురస్కరించుకుని డాక్టర్ సింగ్ తమ స్వరాష్ట్ర ఓటర్లను ఉద్దేశించి రాసిన మూడు పేజీల లేఖలో నరేంద్రమోదీని చీల్చిచెండాడేరు. ''ఈ ఎన్నికల ప్రచార కాలంలో రాజకీయ సంవాదాలను నేను శ్రద్ధగా గమనిస్తున్నాను. మోదీజీ కేవలం విభజించే స్వభావం కలిగిన ద్వేష ప్రసంగాలకు అత్యంత దుర్మార్గంగా ఒడిగట్టారు. బహిరంగ సంవాదం హుందాతనాన్ని దిగజార్చిన మొట్టమొదటి ప్రధాని మోదీజీ. తద్వారా ప్రధానమంత్రి పదవి గాంభీర్యాన్ని దిగజార్చారు. సమాజంలోని ఒక విభాగాన్ని లేదా ప్రతిపక్షాన్ని ఉద్దేశించి గతంలో ఏ ప్రధానమంత్రి కూడా అటువంటి ద్వేషపూరితమైన, అన్‌పార్లమెంటరీ, మొరటు భాషను ఉపయోగించలేదు. కొన్ని తప్పు ప్రకటనలను ఆయన నాకు కూడా ఆపాదించారు. నేను నా జీవితంలో ఎన్నడూ ఒక సముదాయాన్ని (కమ్యూనిటీ) మరో దానినుంచి వేరుచేసి మాట్లాడలేదు. అది బిజెపికి మాత్రమే చెందిన కాపీరైట్'' అని చురక అంటించారు డాక్టర్ సింగ్. ఏ సముదాయమో ప్రస్తావించకపోవటం ఆయన హుందాతనం. ప్రధాని నరేంద్రమోదీ రాజస్థాన్‌లో ఒక బహిరంగసభ ప్రసంగంలో, డాక్టర్ సింగ్ 2006లో జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో చేసిన ప్రసంగం నుంచి ఒక వాక్యాన్ని తీసుకుని, ''దేశ వనరులపై ముస్లింలకు మొదటి క్లెయిం ఉంటుంది'' అని అన్నట్లు వక్రీకరించారు. ఎస్‌సిలు, ఎస్‌టిలు, ఇతర వెనుకబడిన తరగతులు, ముస్లింల్లో వెనుకబాటుతనాన్ని పారద్రోలేందుకై వారి అభివృద్ధికిగాను దేశవనరుల వినియోగంలో ప్రాధాన్యత ఇవ్వాలనేది డాక్టర్ సింగ్ భావం. మోదీజీ దాన్ని అక్కడినుంచి విడదీసి ముస్లింలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా హిందువులను రెచ్చగొట్టేందుకు దాన్ని ఉపయోగించారు. అమెరికాలోలాగా భారతదేశంలో వారసత్వ సంపదపై పన్ను విధించాలని ఇండియన్ ఓవర్‌సీస్ కాంగ్రెస్ ఛైర్మన్ శామ్ పిట్రోడా అక్కడ ఏదో ఇంటర్వ్యూలో అంటే, ప్రధాని దాన్ని పట్టుకుని కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తే అటువంటి పన్ను విధించి ఆ ఆస్తిని ముస్లింలకు పంచిపెడుతుందని, చివరకు హిందూ స్త్రీల మెడలోని మంగళసూత్రాలను లాక్కెళ్లి ముస్లింలకు పంపిణీ చేస్తుందని కాంగ్రెస్‌పై నిరాధారమైన విషంగ్రక్కారు. ఇలాంటివి ఎన్నో... పాకిస్తాన్‌ను, ముస్లింలను టార్గెట్‌గా చేసుకుని అదేపనిగా నిందలుమోపుతూ హిందూ ఓట్లకు గాలంవేశారు.

82 రోజులపాటు సాగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోదీ మొత్తం 206 బహిరంగసభలు, రోడ్‌షోలు నిర్వహించగా, ఆయన గత 15 రోజుల్లో ఎన్నికల ప్రసంగాల్లో ''మందిర్ – మసీదు'', ఇతర విభజన సమస్యలను 421 సార్లు ప్రస్తావించారని, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గూర్చి ఒక్కసారైనా ప్రస్తావించలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారంనాడు ఢిల్లీలో పత్రికాగోష్టిలో ఉదహరించారు.

రాజ్యాంగాన్ని కాపాడతానని దానిపై ప్రమాణం చేసి రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన ప్రధాని నరేంద్రమోదీ తాను ఒక్క హిందువులకే ప్రతినిధి అయినట్లు ముస్లింలకు వ్యతిరేకంగా ద్వేషాన్ని వెళ్లగ్రక్కటం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? దాని మౌలిక సూత్రాల్లో ఒకటైన 'లౌకికత'కు ధిక్కారంకాదా? 20 కోట్లకుపైగా ముస్లిలున్న ఈ మిశ్రమ నాగరికత కలబోసిన దేశంలో ఆర్‌ఎస్‌ఎస్‌కు దాని రాజకీయ విభాగమైన బిజెపికి ముస్లింలంటే ద్వేషం. ఈ దేశం హిందూమత రాజ్యంకాకుండా అడ్డుపడినందుకు మహాత్మాగాంధీ అంటే ద్వేషం, ఆయన్ను హత్యచేసిన హిందూమతోన్మాది గాడ్సే అంటే ప్రేమ. 1980వ దశకంలో గాంధీజీపై సినిమా వచ్చేవరకు ఆయనగూర్చి విదేశాల్లో తెలియదని మోదీజీ ఇటీవల వాక్రుచ్చారు. అందులోనే ఆయన ద్వేషం వ్యక్తమవుతున్నది. రాజ్యాంగాన్ని తలకిందులు చేసేందుకై ఈ ఎన్నికల్లో 400లకు పైగా సీట్లు కోరుతున్న మోదీ భజనలో మునిగి ఉన్న బిజెపి ఒక్క సీటుకూ ముస్లింకు టిక్కెట్లు ఇవ్వలేదు. గతంలో ఉత్సవ విగ్రహాలుగా ఉండే ఇద్దరు – ముగ్గురు ముస్లింనేతలను కూడా గత ఎన్నికల్లోనే దూరంపెట్టింది. అటువంటి పార్టీ ఈ దేశ ఐక్యత, సమగ్రతలను కాపాడగలదా? జనాభాలోని మెజారిటీకి మాత్రమే ప్రతినిధినని భావిస్తున్న అపరబాబాకు ప్రధానమంత్రిగా ఉండే అర్హత ఉందా? లేదు, లేదుగాక లేదు. రాజ్యాంగాన్ని గౌరవించి, అనుసరించే వ్యక్తే ఈ దేశానికి ప్రధాని కావాలి. అప్పుడే ప్రజాస్వామ్యం, లౌకికత పరిరక్షించబడతాయి.

---



ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ
పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం

'ఇది నా తెలంగాణ –
సంజీవ దీవిరా
ఇది నా తెలంగాణ –
పుణ్యాల దేవిరా'

అంటూ ఇచటి మాగాణాలను స్వర్ణకేదారాలుగా, ఇచటి పర్వత పంక్తిని కోహినూరుల మాలగా అభివర్ణించారు కవులు. ఈ తెలంగాణము, ఆంధ్ర, రాయలసీమలతో కలిసి 1956 నవంబర్ ఒకటిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. అయితే ఇది ఆనాటి మూడు ప్రాంతాల ప్రజల, మేధావుల, రాజకీయ నాయకుల ఏకాభిప్రాయంతో జరుగలేదు. మూడు ప్రాంతాల్లోనూ ఈ సమైక్య రాష్ట్ర నిర్మాణాన్ని వ్యతిరేకించినవారున్నారు. అయితే 1956 ఫిబ్రవరి 20 నాటి 'పెద్దమనుషుల ఒప్పందం' ద్వారా రాష్ట్రం ఏర్పడింది. ఈ ఒప్పందంలో తెలంగాణ ప్రాంతానికి అనేక రక్షణలు కల్పించబడ్డాయి. అయినా ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలు మానసికంగా కలవలేకపోయాయి.

1968 నాటికి వేర్పాటువాద భావజాలం ఇటు తెలంగాణ ప్రాంతంలోనూ, అటు ఆంధ్ర ప్రాంతంలోనూ పొడచూపసాగింది. ఈ 12 సంవత్సరాల కాలంలో 'పెద్ద మనుషుల ఒప్పందం'లోని అనేకాంశాలు నిర్లక్ష్యం చేయబడ్డాయి. విద్య, ఉద్యోగ, ఆర్థిక నిర్లక్ష్యానికి తెలంగాణ ప్రాంతం గురయింది. అసమ అభివృద్ధి, అసమ అవకాశాల పట్ల తెలంగాణ ప్రజల్లో క్రమంగా అసంతృప్తి ప్రారంభమయింది. 1968 డిసెంబర్ మాసంలో తెలంగాణ విద్యార్థులు ఆందోళనను ప్రారంభించారు. 1969 మార్చి 3వ తేదీనాడు 'తెలంగాణా బంద్' జరిగింది. మార్చి 8, 9 తేదీల్లో 'తెలంగాణ సదస్సు' హైదరాబాద్‌లో జరిగింది. వేలాది మంది పాల్గొన్న ఈ సదస్సు 'ప్రత్యేక తెలంగాణా'ను నినదించింది. 1969 మార్చి 27వ తేదీనాడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తమ కార్మిక మంత్రిత్వ పదవికి రాజీనామా చేసి, ఆందోళనలో పాల్గొనసాగారు. తరువాత మరికొందరు శాసనసభ్యులు కూడా రాజీనామాలు సమర్పించి, ఆందోళనలో క్రియాశీలమైన పాత్రను నిర్వహించారు. యువజనులు, విద్యార్థులతో ప్రారంభమైన ఆందోళన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులను కూడా ప్రభావితం చేసి, క్రమంగా ఒక ప్రజాందోళనగా పరిణతి చెందింది. 'ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్మాణం' ఆనాటి తెలంగాణలోని తొమ్మిది జిల్లాలలో మార్మోగింది. తొమ్మిది జిల్లాల చిత్రపటం, ఈ చిత్రపటం ఉన్న జెండా ఈ ప్రాంతమంతా రెపరెపలాడింది. 'తెలంగాణ ప్రజాసమితి' ఉద్యమానికి నాయకత్వం వహించింది. 'జై తెలంగాణా' అంటూ లక్షలాది ప్రజలు రోడ్లపైకొచ్చారు. కొన్నిచోట్ల హింసాత్మక ఘటనలు జరిగాయి. ఆందోళనకారులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు, బాష్పవాయువులు ప్రయోగించారు. అయినా ప్రజలు వెనక్కి తగ్గలేదు. తెలంగాణ ప్రాంతమంతా ప్రజాందోళనలతో అట్టుడికిపోయింది. పోలీసులు, పారామిలటరీ దళాలు రంగంలోకి దిగాయి. అనేకచోట్ల నిరసన తెలియజేస్తున్న ప్రజలపై పోలీసులు కాల్పులు జరిపారు. వందలాది మంది ఉద్యమకారులు ప్రాణాలు కోల్పోయారు. 'జై తెలంగాణా' అంటూ నినదిస్తూ అస్తమించారు. వేలాది మంది జైళ్ల పాలయ్యారు.

తీవ్రమైన ప్రభుత్వ నిర్బంధం, బలప్రయోగం, కొందరు నాయకుల స్వార్థం మూలంగా తొలిదశ తెలంగాణ ఉద్యమం విజయం సాధించకుండానే విరమింపబడింది. అదొక చారిత్రక విషాదం.

1969 నాటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన తొలిదశ ఉద్యమం విజయం సాధించలేకపోయినప్పటికీ, ఇక్కడి రాజకీయ, సామాజిక, సాహిత్య, సాంస్కృతిక రంగాలపై అపారమైన ప్రభావాన్ని వేసింది. తెలంగాణ సోయి ఏర్పడింది. 'తెలంగాణ కవిత', 'మత్తడి', 'పొక్కిలి' మొదలైన ఎన్నో కవితా సంకలనాలు, కథా సంపుటాలు వెలువడినాయి. 'తెలంగాణ సాహిత్యవేదిక', 'తెలంగాణ రచయితల సంఘం', 'తెలంగాణ జనసభ' వంటి సంస్థలు తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షను ప్రజల్లో రగిలించడానికి విశేషమైన కృషిచేశాయి.

1996 నుండి మలిదశ (తుదిదశ) తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమం ప్రారంభమయింది. భువనగిరి, సూర్యాపేటల్లో సభలు జరిగాయి. వరంగల్ డిక్లరేషన్ వెలువడింది. తెలంగాణ ప్రాంతంలోని అన్ని విశ్వవిద్యాలయాలల్లో సదస్సులు, గోష్ఠులు, సభలు జరిగాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యమానికి గుండెకాయగా నిలిచింది. కాకతీయ విశ్వవిద్యాలయం కదన శంఖమూదింది. మిగతా విశ్వవిద్యాలయాలన్నీ ఉద్యమ కేంద్రాలుగా మారాయి. 'తెలంగాణ రాష్ట్ర సమితి' ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్, కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), విప్లవ పార్టీలు ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొన్నాయి. ఈ పార్టీల ప్రజాసంఘాలు, సాంస్కృతిక సంస్థలు తమ ఆట, పాట, మాటలతో ప్రజలను ఉర్రూతలూగించాయి. 'జయజయహే తెలంగాణ – జననీ జయకేతనం' అంటూ అందెశ్రీ రాసిన గీతం ఉద్యమానికి ప్రార్థనాగీతమయింది. 'ఉస్మానియా క్యాంపస్‌లో ఉదయించిన కిరణమా! వీర తెలంగాణమా!' అంటూ అభినయ శ్రీనివాస్ రాసిన పాట అగ్ని కెరటమయింది. గద్దర్ రాసి, స్వయంగా పాడిన 'పొడుస్తున్న పొద్దుమీద – నడుస్తున్న కాలమా!' పాట ఉద్యమాన్ని ఉత్తేజపరిచింది. ఇంకా ఎందరో ఉద్యమ కవులు, ప్రజా వాగ్గేయకారులు తమ పాటలతో, ప్రసంగాలతో ప్రజలను ఉద్యమోన్ముఖులను చేశారు.



కాంగ్రెస్ పార్టీ చొరవతో 'తెలంగాణ రాజకీయ జాయింట్ యాక్షన్ కమిటీ' (పొలిటికల్ జెఏసి) ఏర్పడింది. ప్రొఫెసర్ కోదండరాం ఈ జెఏసికి నాయకత్వం వహించారు. జెఏసి మొత్తం ఉద్యమానికి రూపురేఖలు దిద్దింది. అహింసాయుత పద్ధతిలో విభిన్న వినూత్న పోరాట రూపాల ద్వారా ప్రజలు తమ నిరసన తెలియజేశారు. వంటావార్పు, చలో అసెంబ్లీ, నల్లబ్యాడ్జీలతో నిరసన, గేట్ మీటింగులు, బహిరంగ సభలు, ఆట – పాట – మాట లతో ధూంధాం కార్యక్రమాలతో తెలంగాణాలోని అన్ని జిల్లాలు దద్దరిల్లిపోయాయి. సిపిఎం మినహా రాజకీయ పార్టీలన్నీ ఒకే ఎజెండాతో ఉద్యమబాట పట్టాయి. ఎక్కడికక్కడ జాయింట్ యాక్షన్ కమిటీలు ఏర్పడ్డాయి. విద్యార్థుల జెఏసీలు, ఉద్యోగుల జెఏసీలు, ఉపాధ్యాయుల జెఏసీలు, కులసంఘాల జెఏసీలు, వృత్తిసంఘాల జెఏసీలు రూపొందాయి. ఇవి ఆయా ప్రజాసమూహాలను ఉద్యమంలోకి నడిపించాయి.




ఇక 'మిలియన్ మార్చ్' పిలుపు ఉద్యమానికి పరాకాష్ట. లక్షలాది మంది ప్రజలు రోడ్లపై కొచ్చారు. పోలీసులు ఏర్పాటు చేసిన ముళ్లకంచెలను, బ్యారికేడ్లను తోసుకుంటూ ట్యాంక్‌బండ్‌ను ముట్టడించారు. జనాగ్రహానికి ఇదొక ప్రతీక.

ఇలా వివిధ పోరాట పద్ధతుల్లో ఉద్యమం కొనసాగుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకపోవడంతో నిరాశ చెందిన శ్రీకాంతాచారి మొదలుకొని వందలాది మంది యువకులు ఆత్మార్పణం చేసుకున్నారు. ఈ నేలతల్లి విముక్తి కోసం బలిదానాలు చేశారు.

ఒకవైపు యువకుల రక్తతర్పణం, మరో వైపు ఎగిసిపడుతున్న ప్రజల పోరాట చైతన్యంతో తెలంగాణ ప్రాంతం అగ్నిగుండమయింది. ఇక్కడి ప్రజల ఆగ్రహాన్ని, ఆందోళనను, ఆకాంక్షను పరిగణనలోకి తీసుకున్న ఆంధ్రప్రదేశ్ శాసనసభ కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో 'తెలంగాణ రాష్ట్ర నిర్మాణం' కోరుతూ తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపింది, 2009 డిసెంబర్ 9 నాడు తెలంగాణ ప్రక్రియను ప్రారంభిస్తున్నట్టు అప్పటి కేంద్ర హోంమంత్రి పి.చిదంబరం ప్రకటించారు. దీనికి వ్యతిరేకంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో కృత్రిమ సమైక్యాంధ్ర ఉద్యమం ప్రారంభమయింది. దీంతో తెలంగాణ ప్రాంతం అట్టుడికిపోయింది. కేంద్రప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని వేసింది. ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించి, ప్రజాభిప్రాయాలను సేకరించి తన రిపోర్టును కేంద్రప్రభుత్వానికి పంపింది. ఏకాభిప్రాయం కోసం కేంద్రప్రభుత్వం 2012 డిసెంబర్ 28న ఢిల్లీలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. సిపిఎం మినహా అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సానుకూలతను తెలిపాయి.

ఇన్ని పరిణామాల నేపథ్యంలో కేంద్రంలో ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌లో తెలంగాణ రాష్ట్ర నిర్మాణంకోసం బిల్లును ప్రవేశపెట్టింది. ఆంధ్ర ప్రాంత ఎంపిలు సృష్టించిన తీవ్ర గందరగోళాల మధ్య పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందింది. 2014 జూన్ 2న భారత దేశ చిత్రపటంలో 29 రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇక్కడి ప్రజల దశాబ్దాల కల సాకారమయింది. తరువాత జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణను ఇచ్చిన పార్టీ కాంగ్రెస్‌ను కాదని, తెలంగాణ సెంటిమెంట్‌తో ప్రజలు 'తెలంగాణ రాష్ట్ర సమితి'(టిఆర్ఎస్) పార్టీని గెలిపించారు. స్వంత రాష్ట్రంలో తమ సమస్యలన్నీ పరిష్కారమవుతాయని ఆశించారు. ప్రజల ఆశల అడియాశలయ్యాయి. తొమ్మిది సంవత్సరాల పాటు ఒక నియంత నేతృత్వంలో కుటుంబపాలన కొనసాగింది. నిరుద్యోగం పెరిగింది. అధిక ధరలు సామాన్య ప్రజల జీవితాలను దుర్భరం చేసింది. విద్య, వైద్యరంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. అధ్యాపకుల నియమకాలు లేక విశ్వవిద్యాలయాలు వెలవెలబోయాయి. పరిశోధనలు కుంటుపడ్డాయి. గిట్టుబాటు ధరలు దొరకక రైతులు ఆక్రందించారు. ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆదివాసీలపై అణచివేత కొనసాగింది. ప్రజల కనీస అవసరాలు కూడా తీరని దుస్థితి నెలకొన్నది. పేపర్ లీకులతో ప్రభుత్వ ప్రతిష్ఠ దెబ్బతిన్నది. ఎంతో ఆర్భాటంగా వేలకోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాజెక్టుల డొల్లతనం బయటపడుతున్నది.

ఈ పూర్వరంగంలో గత డిసెంబర్ మాసంలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో గెలిచి విజయం సాధించింది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. ప్రగతిభవన్ ప్రజాభవన్‌గా మారింది. ఆరు గ్యారెంటీలను అమలుపరిచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ఇది శుభపరిణామం. అందెశ్రీ రాసిన 'జయజయహే తెలంగాణ' గీతాన్ని ప్రభుత్వం రాష్ట్ర గీతంగా ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రం జూన్ 2న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జరుపుకుంటున్నది. ఈ ఉత్సవాల సాక్షిగా విద్య, వైద్యరంగాలను ప్రభుత్వం పట్టించుకుంటుందని, ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తుందని, ఉపాధి అవకాశాలు పెంచుతుందని, రైతులు, వృత్తి పనివారల సమస్యలు పరిష్కరిస్తుందని ఆశిద్దాం. సామాజిక న్యాయాన్ని సాదిద్దాం.

**(జూన్ 2న – తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా...)**

---

# తెలంగాణ ఉద్యమ లక్ష్యాలు నెరవేర్చాలి



ఉజ్జిని రత్నాకరరావు
9490952646

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కేవలం భౌగోళిక గుర్తింపు కోసం మాత్రమే పరిమితమైంది కాదు. ఈ ప్రాంతానికి పరిమితమైన సొంత అస్తిత్వం, ఆత్మగౌరవం, ప్రజా పాలన భాగస్వామ్యం కోసం ప్రజాసంఘాలతో కూడిన స్వేచ్ఛాయుత ప్రజాస్వామ్య పాలన కోసం సుదీర్ఘకాలం 60 ఏండ్లు సాగిన మహోద్యమం. తొలి దశ ఉద్యమం 1969లో 369 మంది ప్రభుత్వ నిర్బంద నిరంకుశ చర్యలకు, పోలీసు తూటాలకు బలైనారు. 2010 నుండి 2014 వరకు జరిగిన మలిదశ ఉద్యమంలో 1400 యువ కిశోరాలు ఆత్మబలిధానాలతో 2014 జూన్ 2 న స్వరాష్ట్రం సాకారమైనది.

తెలంగాణ వచ్చి పదేండ్లు పూర్తైనా, అనుకున్న లక్షాలు చేరుకోలేక పోయిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. సాధించుకున్న స్వరాష్ట్రంలో 2014, 2018 లో జరిగిన రెండు ఎన్నికల్లో కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ పార్టీ మెజార్టీ సీట్లు సాధించి అధికారంలోనికి వచ్చింది. ముచ్చటగా 3వ సారి 2023లో జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓటమిని చవిచూసింది. కాంగ్రెస్ విజయం సాధించి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా పాలనాపగ్గాలు చేపట్టింది. ఈ విజయానికి కారణం కాంగ్రెస్ కన్నా, టిఆర్ఎస్ పట్ల ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తి, నాయకుల అహంకారవైఖరి పట్ల వ్యతిరేకత, ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చలేదని, కోటి ఆశలతో తెచ్చుకున్న తెలంగాణ పోలీసు రాజ్యంగా, అవినీతి రాజ్యంగా మారిపోయిందని ఆగ్రహం, రాచరిక పాలనగా సాగిందని విమర్శలు వెల్లువెత్తినవి. తెలంగాణ రాష్ట్ర ప్రజల అకాక్షలను నెరవేర్చడంలో విఫలమైంది. అన్ని వ్యవస్థలను, పాలనా పద్ధతులను, సహజ వనరులను, పౌరహక్కులను, ప్రజాస్వామ్యాన్ని తెలంగాణ వ్యక్తిత్వాన్ని ధ్వంసం చేసిన పాలనగా సాగిందని విమర్శలు వెల్లువెత్తినవి. ఉద్యోగ కల్పనలో సాగిన అవకతవకలు, అక్రమాలు, వాగ్దాన భంగాలు, ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణ నిరుద్యోగుల ఉసురు పోసుకున్న ప్రభుత్వమిది.

గత ఉమ్మడి రాష్ట్ర పాలకులకు భిన్నంగా స్వరాష్ట్రంలో పాలన సాగింది. ఉద్యమకారులను దూరంపెడుతూ, ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారికి పదవులు ఇచ్చింది. 68 వేలకోట్లు అప్పులతో ఉన్న రాష్ట్రాన్ని ఈ పదేండ్ల కాలంలో రూ. 7 లక్షల కోట్లుకు పెంచింది. కానీ, అమలుకు నోచుకోని అంశాలు ఎన్నో ఉన్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఉద్యమానికి మూల కారణాలైన నీళ్లు, నిధులు, నియామకాలలో తెలంగాణాకు జరుగుతున్న అన్యాయాలు. కానీ స్వరాష్ట్రములో అవి సంపూర్ణంగా సాధించకున్నట్టుగా తెలంగాణ సమాజం భావించడం లేదు. రాష్ట్ర విజన చట్టంలో తెలంగాణకు ఇచ్చిన గ్యారెంటీలైన సాధించి అమలుపరచలేకపోయింది.

**నీళ్ల అంశం తీసుకుందాం :** ఆంధ్ర పాలకుల పాలనలో కృష్ణా, గోదావరి నదీ జలాల పంపిణీలో తీవ్ర వివక్షత చూపించారని, ఆ నదులపై చేపట్టిన ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని చెపుతూ వచ్చిన కెసిఆర్ ఈ పది సంవత్సరాల కాలంలో కృష్ణా నదిపై చేపట్టిన ఏ ఒక్క ప్రాజెక్టును పూర్తి చేయక పోగా, అదనంగా జలాలు తీసుకొచ్చినది లేదు. తెలంగాణలో కృష్ణానది పరివాహక ప్రాంతం 68 శాతం ఉంది. సీమాంధ్రకు ఉన్నది కేవలం 32 శాతం మాత్రమే. కానీ 1969లో ఏర్పడిన బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టిఎంసిలనే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం తాత్కాలిక కేటాయింపులు చేశారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా 68 శాతం కృష్ణా బేసిన్ ఉన్న తెలంగాణకు 299 టిఎంసిలతో 36శాతం నీటిని, కేవలం 32 శాతం కృష్ణా బేసిలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌కు 512టిఎంసిలతో 64% నీటిని కేటాయింపులు జరిగాయి. దీనిని ఉద్యమ కాలంలో తీవ్రంగా వ్యతిరేకించిన టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఆంధ్ర నాయకుల ఇండ్లలో విందులు చేసుకొని 'బేసిన్లు లేవు బేషజాలు లేవు 'అనడం, కృష్ణానది జలాలపై తెలంగాణ హక్కులు సాధనలో రాజీపడటమే. కాగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వంలో పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యాన్ని 11,000 క్యూసెక్కుల నుంచి 44,000 క్యూసెక్కులకు పెంచినప్పుడు దక్షిణ తెలంగాణ ఎడారిగా మారుతుందని టిఆర్ఎస్ పార్టీ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత కూడా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 80,000 క్యూసెక్కులకు పెంచినా కూడా తెలంగాణ ప్రభుత్వం దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మిగులు జలాల పేరుతో కృష్ణానది పరివాహక ప్రాంతం పరిధి దాటి నిర్మించ తలపెట్టిన రాయలసీమ (సంగమేశ్వర ) ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మిస్తుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరించింది.




**పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు :** ఉమ్మడి రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లాకు 3 లక్షల ఎకరాలకు సాగు, 560 గ్రామాలకు తాగునీరు అందించే ఎస్ఎల్‌బిసి సొరంగ పథకం దాదాపుగా 80 శాతం పూర్తి అయినప్పటికీ నిధులు ఇవ్వకుండా పక్కకు పెట్టారు. 2013 లోనే చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను రీడైజన్ పేరుతో 2015లో 12.5 లక్షల ఎకరాలకు నీరందిస్తామని చేపట్టి నేటికీ ఒక్క ఎకరానికి నీరివ్వలేక పోయారు. రూ.5000 కోట్లు ఖర్చు చేస్తే కల్వకుర్తి, నెట్టెంపాడు, ఎస్ఎల్‌బి సి పూర్తి అయ్యేవి. వీటిని గత పది సంవత్సరాలుగా పక్కకు పెట్టినాడు. రూ.1,50,000 కోట్లు ఖర్చు చేసి చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిన మూడు సంవత్సరాలలోనే మేడిగడ్డ, సుందిల్లా, అన్నారం బ్యారేజీలు నిర్మాణ లోపాలతో తిరిగి పునః నిర్మాణానికి వచ్చినవి. రూ.16.5 వేల కోట్లు ప్రతి సంవత్సరం వడ్డీలు కట్టే పరిస్థితి వచ్చింది.

ఇక నియామకాల విషయానికొస్తే గ్రామీణ నిరుద్యోగం ప్రబలుతుంటే, ఆ నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించలేదు. సరిగదా, 2021లో రాష్ట్ర ప్రభుత్వమే నియమించిన పిఆర్సి (బిస్వాల్ ) కమిటీ ప్రకారం 1,91,000 ఖాళీలు ఉన్నట్లు చెప్పినా, టిఎస్‌పిఎస్‌సి అస్తవ్యస్త నిర్వహణ ద్వారా వాటిని భర్తీ చేయడంలో అబాసుపాలయ్యింది. రెగ్యులర్ ఉద్యోగాలు లేకపోగా కాంట్రాక్టు పద్ధతిలో నియామకాలకు తెర లేపారు. ఉద్యోగుల రిటైర్‌మెంటు వయస్సును 61 సం. రాలకు పెంచి కొత్తగా ఉద్యోగ నియామకాలను చేపట్టలేదు.

తెలంగాణ ఉద్యమంలో ముందున్న ఉద్యోగ కార్మిక సంఘాల, ప్రజా సంఘాలను చీల్చి నిర్వీర్యానికి తెరలేపారు. ఉద్యమంలో ముందుండి వారి హక్కులకై ఉద్యమిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలైన సింగరేణి కార్మిక సంఘంలోను, ఆర్‌టిసి కార్మిక సంఘంలో, ఉద్యోగ సంఘాలలో చీలికలు తీసుకొచ్చారు. టిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్న ఉద్యోగాలతో చర్చలు జరుపుతు, ప్రభుత్వ విధానాలను విభేదిస్తున్న సంఘాలపై కక్షపూరిత చర్యలు చేపట్టినారు. ఉమ్మడి రాష్ట్రంలో నిరసనలకు, ధర్నాలకు వేదికగా ఉన్న 'ఇందిరా పార్క్ ధర్నా చౌక్' లో నిషేధాజ్ఞలు పెట్టి.. చివరకు హైకోర్టు అనుమతితో అనుమతి తెచ్చుకోవలసిన దుస్థితి కల్పించారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలలో పోలీసులను మోహరించటం.. జెఏసి నేత కోదండరాం నిరుద్యోగ సమస్యలపై నిరసన తెలిపితే వారి ఇంటిపై పోలీసులతో తలుపులు ఊడబీకి అక్రమ అరెస్టులు, ఆర్‌టిసిలో యూనియన్లను నిషేధించారు. విద్యుత్, అంగన్‌వాడీల సమ్మెలను నిషేధం పెట్టటం లాంటి నిరంకుశ చర్యలకు పాలుపడటం చివరికి ప్రతి దానికి న్యాయస్థానం మెట్లు ఎక్కే పరిస్థితి కల్పించినారు. . ఇది ఉద్యమ స్ఫూర్తి కి ఉద్యమ లక్ష్యానికి పూర్తిగా విరుద్ధంగా పాలన సాగించారు.

తెలంగాణను రియల్ ఎస్టేట్ సామ్రాజ్యంగా, మద్యం వ్యాపార అంగడిగా మాదక ద్రవ్యాల రవాణా కేంద్రంగా, ఇసుక మాఫియా క్రీడాస్థలిగా, ప్రభుత్వ పథకాల పైరవీల ప్రజా నిధుల స్వాహాల విశాల క్షేత్రంగా మార్చివేసింది. ముఖ్యమంత్రి కెసిఆర్ అహంకార శైలి, కనీవిని ఎరగని పోలీసు రాజ్యం, రాష్ట్ర సచివాలయానికి, ప్రజాభవన్‌కు సాధారణ ప్రజలకు అనుమతి లేకుండా, పైరవీకారుల రాజ్యంగా పాలనా వ్యవహార శైలి జరిగింది.

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలను ఘనంగా జరుపుకొంటున్న నేపథ్యంలో గత ప్రభుత్వ తప్పిదాలను జరుగకుండా చూడాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు.

తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన 369 మంది 1969 తొలి దశ ఉద్యమకారులను, మలిదశ ఉద్యమంలో ఆత్మాహుతికి పాల్పడిన 1400 మంది ఉద్యమకారుల కుటుంబాలను గత ప్రభుత్వం గౌరవించలేకపోయింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అయినా వారిని గౌరవించాలి. 2023 ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేస్తూ, ఉద్యోగ నియమాకాల్లో క్యాలెండర్‌ను ప్రకటించాలని, అవినీతి లేని నీతివంతమైన ప్రజాస్వామ్య పాలన అందించాలని, ఇరుగుపొరుగు రాష్ట్రాలతో సంబంధాలను కొనసాగిస్తూ పెండింగ్‌లో ఉన్న నీటి ప్రాజెక్టులను పూర్తిచేయాలని, పాలనలో పారదర్శకత కొనసాగిస్తూ, ప్రజారంజక పాలన కొనసాగించాలని తెలంగాణ ప్రజలు రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాల సందర్భంగా నూతన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

తెలంగాణ ఒక కంఠం గానీ, ఒక పార్టీ గానీ నిలదీస్తే రాలేదు. దాదాపు 6 దశాబ్దాలుగా తెలంగాణ ప్రజలు ముక్తకంఠంతో పోరాడితే మాత్రమే వచ్చింది. అలా కాదని చెప్పడం అంటే అది ముమ్మాటికీ చరిత్ర వక్రీకరణ అవుతుంది.

**( తెలంగాణ తొలి దశ 1969 ఉద్యమ విద్యార్థి జెఏసి సభ్యులు)**

---

## జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు జరిగేనా!

కొఠారి కమిషన్ (1964–66) సిఫార్సులను అనుసరించి ఉన్నత విద్య దేశమంతటకు ఒకే రీతిలో ఉండే విధంగా నూతన విద్యా పథకం 10 + 2 + 3 (10 సంవత్సరాలు పాఠశాల విద్య, 2 సంవత్సరాలు ఇంటర్ విద్య/ ప్రీ డిగ్రీ విద్య, 3 సంవత్సరాలు డిగ్రీ విద్య) అమలులోకి వచ్చింది. దీనిని గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలుపరిచింది. 1969–70 విద్యా సంవత్సరం నుండి 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ కోర్సును ప్రారంభించింది. ఈ కోర్సును కొన్ని డిగ్రీ కళాశాలలలోనూ, మరికొన్నింటిని ప్రభుత్వ జూనియర్ కళాశాలలలోనూ, మరికొన్ని అభివృద్ధి చేయబడిన బహుళార్థ పాఠశాలల( మల్టీపర్పస్ స్కూల్స్) లోనూ ప్రవేశ పెట్టడం జరిగింది. నేడు తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ కోర్సులను వివిధ గురుకుల సంస్థల్లో, ఆదర్శ పాఠశాలల్లో, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో అందిస్తున్నది. ఇటు ఉన్నత పాఠశాలలకు అటు డిగ్రీ కళాశాలలకు ఈ ఇంటర్మీడియట్ విద్య వారధిగా ప్రముఖ స్థానాన్ని ఆక్రమించింది. 1970 సంవత్సరంలో ఇంటర్మీడియట్ విద్యను విశ్వవిద్యాలయ పరిధి నుంచి తప్పించి ప్రభుత్వ చట్ట ప్రకారం ఇంటర్మీడియట్ విద్యా మండలి 'ఇంటర్మీడియట్ బోర్డు'ను 1971సంవత్సరం లో నెలకొల్పారు. ఈ మండలికి 'స్టాట్యుటరీ బాడీ' అధికారాన్ని ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో ప్రీ యూనివర్సిటీ కోర్స్ గా ఉన్న దీనిని 1969 వ సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యగా మార్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి 10 సంవత్సరాల (దశాబ్ది) కాలం గడుస్తున్నప్పటికీ నేటికీ (2024) పేద, బడుగు, బలహీన వర్గాల బాల, బాలికలకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన సదుపాయాలు, ఏకరూప దుస్తుల ( యూనిఫారం) ఏర్పాటు జరగలేదు. వీటి కోసం ఆశగా ఎదురుచూస్తున్న విద్యార్థులకు గత ప్రభుత్వం నిరాశను మిగిల్చింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విద్యాసంస్థలలో ప్రభుత్వ, పంచాయతీరాజ్, వివిధ గురుకుల సొసైటీలు, ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 2023–24 విద్యా సంవత్సరానికి గాను సుమారు 39 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, ఏకరూప దుస్తులు సమకూర్చిన గత ప్రభుత్వం, రాష్ట్రంలోని 412 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న సుమారు 1.5 లక్షల పైచిలుకు మంది విద్యార్థులకు మాత్రం ఈ సౌకర్యాలు కల్పించలేకపోవడం చాలా బాధాకరం. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం జూనియర్ కళాశాలలు (ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్, ఇంటెన్సివ్) 3269. దీనిలో ప్రైవేట్ కళాశాలలు 1443, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు. 421.

మధ్యాహ్న భోజన పథక నేపథ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2 జనవరి 2003 నుండి ప్రాథమిక పాఠశాలల్లో, అక్టోబర్ 2008 నుండి ప్రాథమికోన్నత పాఠశాలల్లో, 9 ,10 తరగతులకు 100% రాష్ట్ర నిధులతో 2008 నుండి వర్తింపజేశారు. నేషనల్ చైల్డ్ లేబర్ ప్రాజెక్ట్ (ఎన్‌సీఎల్పీ ) కింద పనిచేసే ప్రత్యేక పాఠశాలలకు (9–14 సంవత్సరాల పిల్లలు గనులలో కార్మికులుగా పనిచేస్తున్న వారి చదువు కై ప్రవేశపెట్టిన పాఠశాలలు) కూడా ఈ పథకాన్ని 2010–11 విద్యా సంవత్సరం నుండి అమలు చేశారు. ఆదర్శ పాఠశాలలకు కూడా ఈ పథకాన్ని 2013–14 విద్యా సంవత్సరం నుంచి వర్తింపజేశారు. ఇప్పటికైనా నూతన ప్రభుత్వం (ప్రజా ప్రభుత్వం) నూతన విద్యా సంవత్సరం నుండి (2024–25) మధ్యాహ్న భోజన సదుపాయాలు, ఏకరూప దుస్తుల (యూనిఫారం) పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలు చేసినట్లయితే బాలురు, బాలికల విద్యకు సంబంధించిన అంతరాన్ని తొలగించి, పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడినట్లవుతుంది. వారు విద్యలో రాణించటానికి, ఇంటర్ విద్యలో ప్రభుత్వ కళాశాలలు మరింత బలోపేతమవటానికి ఎంతగానో దోహద పడతాయి.



– షేక్ జాన్ పాషా
రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డ్ గ్రహీత

# సమ్మెలో ఇండేన్‌గ్యాస్ సిబ్బంది

పట్టించుకోని యాజమాన్యం

ఇబ్బంది పడుతున్న వినియోగదారులు



**ప్రజాపక్షం/నల్లగొండ :** వంటకోసం సెల్‌ఫోన్ ద్వారా బుక్ చేసుకున్న గ్యాస్ డోరు వద్దకు రాకపాయే.. డెలివరి కాకపాయే.. వేతనాల కోసం ఏజెన్సీలో పని చేస్తున్న సిబ్బంది సమ్మెలో గ్యాస్ కావాలంటే కిలో మీటర్ దూరం వెళ్లి గోదాం వద్ద తెచ్చుకోవాల్సిందే. గత వారం రోజులుగా గ్యాస్ వినియోగదారులు పడుతున్న అవస్థలు అంతా ఇంతా కాదు.. ఇదంతా ఏ మారుమూల ప్రాంతాల్లో.. గిరిజన తండాలలో అంటే అక్కడున్న పరిస్థితులను బట్టి అలా ఉన్నాయని చెప్పుకోవచ్చు. కానీ జిల్లా కేంద్రంలో గత వారం రోజులకు పైగానే గ్యాస్ వినియోగదారులు గ్యాస్ కోసం బుక్ చేసుకుంటే గంటల వ్యవధిలో వచ్చే గ్యాస్ రోజులు గడిచినా రాకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. జిల్లా కేంద్రంలో విజయదుర్గా గ్యాస్ ఏజెన్సీ (ఇండేన్ గ్యాస్) లో పనిచేస్తున్న గ్యాస్ సిలిండర్ డెలివరి సిబ్బంది కనీస వేతనాలు ఇవ్వాలని, సిలిండర్లు డోరు డెలివరి చేసిన వాటికి కమీషన్ ఇవ్వాలని, ఏజెన్సీ వాహనాన్ని సమకూర్చాలని డిమాండ్ చేస్తూ సమ్మె నోటీసు ఇచ్చి డోరు డెలివరి బంద్ చేశారు. అయితే సిబ్బంది చేసిన సమ్మెకు యజమాన్యం పట్టించుకోకుండా మొండిగా వ్యవహారించడంతో వినియోగదారులు మాత్రం వంట గ్యాస్ కోసం తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం నిప్పు కొలిమిలా మండుతున్న ఎండలలో జిల్లా కేంద్రానికి 4, 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న విజయదుర్గా గ్యాస్ ఏజెన్సీ గోదాం కెళ్లి గ్యాస్ సిలిండర్ తెచ్చుకోవడానికి వినియోగదారులు తిప్పలు పడుతున్నారు. అసలు సిబ్బంది సమ్మె చేయడానికి ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో నవచేతన ప్రోగ్రామ్ ద్వారా డోరు డెలివరి ఎలా చేయాలి.. సిబ్బందికి ఎలాంటి సౌకర్యాలు ఏజెన్సీ కల్పించాలి అనే అంశంపై అవగాహన కార్యక్రమం పెట్టడంతో ప్రోగ్రామ్‌లో వివరించే అంశాలు, సౌకర్యాలు తమకేమి చేరడం లేదని, తామే సొంతంగా వాహనం కొనుగోలు చేసి డోరు డెలివరి చేసి వినియోగదారుల నుండి డబ్బులు వసూల్ చేసుకొని వాటితో పూటగడుపుకుంటున్నామని ఇండేన్ ఆయిల్ కంపెనీ సిబ్బంది తెలియజేయడంతో విజయదుర్గా గ్యాస్ ఏజెన్సీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ సంస్థలో పనిచేస్తూ తమ విషయాలన్ని బయటికి వెళ్లిబుచ్చుతారా అంటూ తమవద్ద పని చేయవద్దని సిబ్బందిని తొలగించడంతో సిబ్బంది చేసేది ఏమి లేక లేబర్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. అయితే గ్యాస్ డోరు డెలివరి చేసే సిబ్బందికి వాహనాన్ని సమకూర్చి గ్యాస్ డెలివరి చేసిన వినియోగదారుల వద్ద బిల్లు రూపంలో ఉన్న డబ్బును మాత్రమే వసూల్ చేసి అందులో నుంచి 34 రూపాయలు కమీషన్ డబ్బులను డోరు డెలివరి చేసిన సిబ్బందికి ఇవ్వడమే కాకుండా కనీస వేతనం ఇవ్వాలి. కానీ ఏజెన్సీ మాత్రం కమీషన్ డబ్బులు 5 నుంచి 6 రూపాయలు ఇస్తూ మిగతా డబ్బులను వినియోగదారుల నుంచే వసూల్ చేసుకోవాలని, వేతనాలు కూడా ఇవ్వమని చెప్పడంతో గ్యాస్ డెలివరి చేసే సిబ్బంది అంతా ఏళ్ల తరబడి కుటుంబాలు పోషణ చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. అయినా ఏజెన్సీ మాత్రం కనీస వేతనాలు ఇవ్వకుండా, కమీషన్ డబ్బులు ఇవ్వకుండా, గ్యాస్ సిలిండర్లను డోరు డెలివరి చేసేందుకు వాహనాలు సమర్చకుండా సిబ్బంది ఇబ్బందులు పడుతున్నామని అందుకే సమ్మె చేస్తున్నామని తెలిపారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్యాస్ వర్కర్స్ యూనియన్ నాయకులు లేబర్ కమీషనర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

## సీడ్స్ దుకాణాలపై అధికారుల దాడులు



**ప్రజాపక్షం / అయిజ :** మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం అలంపూర్ తాలూకా టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు నాగేశ్వర్ రావు మరియు వ్యవసాయ అధికారులతో కలసి సీడ్స్ దుకాణాలపై దాడులు నిర్వహించారు. వానా కాలం ప్రారంభం కావడంతో రైతుల పత్తి, మిరప, కండి,ఆముదం, వంతి విత్తనాలను పెద్ద ఎత్తున రైతులు కొనుగోలు చేస్తుంన్నారు. ఈ క్రమంలో సీడ్స్ దుకాణాల్లో దుకాణ యజమానుదారులు రైతులకు బ్రాండెడ్ విత్తనాలను మాత్రమే అమ్మాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను రైతులకు నకిలీ విత్తనాలు అమ్మరాదని,అంటగట్టరాదని అలాచేస్తే కఠిణ చర్యలు ఉంటాయని వారికి హెచ్చరించారు.విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు ఓరిజినల్ రసీదులు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్ ,హెడ్ కానిస్టేబుల్ అమర్‌నాథ్ తదితరులు ఉన్నారు.

## పొగాకు ఉత్పత్తుల వినియోగంతో అనర్థాలు




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ప్రపంచ పొగాకు ఉత్పత్తుల వినియోగ వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సుజాత జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుజాత మాట్లాడుతూ దేశంలో పొగాకు ఉత్పత్తులైన సిగరెట్, పాన్ మసాలా, జర్దా, గుట్కా, తంబాకు, క్రర తదితర వాటితో రోజుకు 3500 మంది చనిపోతున్నారని తెలిపారు. పొగాకు ఉత్పత్తుల వలను అసంక్రమిక వ్యాధులైన క్యాన్సర్, రక్తపోటు, ఊపిరితిత్తుల వ్యాధులు, కార్డియో మస్కులర్ వ్యాధులు, డయాబెటిక్ వంటి దీర్ఘకాలిక రోగాలకు 60 శాతం మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ అవగాహన ర్యాలీలో డాక్టర్. కె.వి. రవీందర్‌రెడ్డి, జిల్లా టిబి అధికారి, డాక్టర్ సనా జవేరియా పిఓఎంసిహెచ్. డాక్టర్ శిల్ప ప్లోరోసిసిస్ కన్సల్టెంట్ ఆర్ఎల్ కాంతారావు, ఎస్ఓ రంగారెడ్డి, డిపిసి కో ఆర్డినేటర్ , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధిహామీ చట్ట పరిరక్షణకు రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ఆలేరు :** జూన్ 10న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాలు అనే అంశంపై నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సులో ఉపాధి హామీ కార్మికులు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆలేరు మండల పరిధిలోని గుండగూడెం గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల పని ప్రదేశాన్ని పరిశీలించి కార్మికుల సమస్యలు తెలుసుకునే కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలు ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడుతూ కోతలను రద్దుచేసి రోజుకు ఆరు గంటల పని రూ.600 కూలి ఇవ్వాలని సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పొలు, మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్మికులు దీనమ్మ, రాజేశ్వరి, శారద, ఆండాలు, భాగ్యమ్మ, సుగుణమ్మ, నరసమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడలు




**ప్రజాపక్షం / గద్వాల :** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో గద్వాల ఖ్యాతిని దేశవ్యాప్తంగా ఇనుమడింప జేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్‌రావు పేర్కొన్నారు. శనివారం గద్వాల ఇండోర్ స్టేడియంలో జిల్లా సోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాన్ని నెల రోజుల పాటు నిర్వహించిన అనంతరం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శరీరకంగా దృడంగా ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 10 శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. మన జిల్లాలో కబడ్డీ, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్‌లలో మంచిపేరు తీసుకొచ్చారని మీరు జిల్లాకు ఖ్యాతి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల అధికారి ఆనంద్, ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి జితేందర్,శిక్షకులు కృష్ణయ్య, నరసింహారాజు, శ్రీహరి, విజయ్. రజనీకాంత్, సతీష్ పాల్గొన్నారు.

## కానరాని ప్రత్యేక అధికారుల పాలన

**ప్రజాపక్షం/గుండాల :** గ్రామాలలో సర్పంచ్‌ల పాలన ముగిసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలలో ప్రత్యేక అధికారుల జాడ మాత్రం కనబడడం లేదు. గ్రామాలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు అంతంత మాత్రంగానే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధ్య పనులు, మంచి నీటి సమస్యలు తీవ్ర తరం కావడం జరిగింది. ప్రత్యేక అధికారుల పాలనలలో గ్రామాలలో అభివృద్ధి శూన్యంగా మారింది. గ్రామాలలో అన్ని సమస్యలు దర్శనమిస్తున్నాయి. పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అనే చందంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలలోని ప్రత్యేక అధికారుల పాలనలో అధికారులు సమయపాలన పాటించి సకాలంలో కార్యాలయాలకు వచ్చి గ్రామాలలోని పనులను చక్కబెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్ కేసులు

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ధనలక్ష్మి విత్తనాల దుకాణంలో శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. దుకాణంలో ఉన్న స్టాక్ వివరాలను,రశీదులను,విత్తన ప్యాకెట్లపై ఉన్న లేబుల్స్‌ను పరిశీలించారు.అనంతరం విలేకరులతో మాట్లాడారు.వానకాలం సీజన్ పుకస్కరించుకొని రైతులు విత్తనాలు వేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సమయంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు సరఫరా చేసేందుకు విత్తన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి వ్యవసాయ,పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నాలుగు విత్తన స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. నకిలీల బారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. లైసెన్సులు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు, ఎరువులు,పురుగుల మందు కొనుగోలు చేయాలని సూచించారు. డీలర్ల సంతకంతో కూడిన రశీదును తీసుకోవాలని చెప్పారు. కొనుగోలు చేసిన తేదీ, విత్తనాల రకం,పరిమాణం, ధర,లాట్ నంబర్ తదితర వివరాలను పూర్తి స్థాయిలో నమోదు చేయించుకొని సరిచూసుకోవాలని అన్నారు. రంగు రంగు ప్యాకెట్లను చూసి మోసపోవద్దని కోరారు.కంపెనీ విశ్వసనీయత, విత్తనాల నాణ్యత, మొలక శాతం వివరాలను పశీలించుకోవాలని అన్నారు. బిల్లులు ఇవ్వకుండా విత్తనాలు విక్రయించిన కూడ చర్యలు తప్పవని హేచ్చరించారు. జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ధరణితో రైతన్నకు ఇబ్బందులు

ప్రభుత్వం మారినా సరికాని ధరణి పోర్టల్

**ప్రజాపక్షం/గుండాల :** గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయాంలో ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. రాష్ట్రంలో వచ్చిన కొత్త ప్రభుత్వం అయిన ధరణి సమస్యను పరిష్కరించి రైతులను మేలు చేస్తుందని చూస్తున్న నేటికి సమస్య పరిష్కారం కాకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రైతులకు ధరణి అంటేనే వణుకు పుడుతుంది రాష్ట్రంలో ఏదో ఒక మూలన ధరణి కారణంగా ఇబ్బందులు పడుతున్న రైతులు ప్రతి రోజు దర్శనమిస్తున్నారు. అధికారంలోకి వస్తే ధరణి ని రద్దు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు హామీ ఇచ్చిందని కాని నేడు ప్రభుత్వం ధరణిలోని లోపాలను అంగికరించే సహసం చేయడం లేదని ధరణిలోని లోపాలు, వాటి పరిష్కార మార్గాలు నేటికి తెలియడం లేదని అన్నారు. ధరణి వలన చాలా మంది తమ భూములను కోల్పొవాల్సి వచ్చిందని, ధరణి పేరుతో నాయకులు భూ దందాలు ప్రారంభించారని ఆరోపిస్తున్నారు. సామాన్య రైతుకు ధరణితో తగిన సేవలు అందడం లేదని హైకోర్టు వ్యాఖ్యానించిందని తెలిపారు. తక్షణమే ధరణి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించి ధరణిలోని లోటుపాట్లను సవరించి సమస్యను పరిష్కరించి రైతులను మేలు చేయాలని కోరుతున్నారు.

## బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

బడిబాటను పండుగలా నిర్వహించండి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బడిబాట కార్యక్రమాన్ని గ్రామాల్లో పండుగలా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మానకొండూర్ మండలం ముంజంపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో చేపట్టిన పనులపై ఆరా తీశారు. పనులు నాణ్యతతో చేపట్టాలని విధ్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేలా చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బడీడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. హాజరు శాతాన్ని పెంచాలని, ఉపాధ్యాయులు విద్యాశాఖ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువు పూర్తయిన తర్వాత చిన్నారులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలలో చేపడుతున్న అభివృద్ధి పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పాఠశాలలకు కొత్తరూపు తీసుకువస్తున్నామని చెప్పారు. తాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ నిర్మాణం, గదుల్లో ఫ్లోరింగ్ తో పాటు పలు పనులు చేయిస్తున్నామని తెలిపారు. జూన్ 4లోపు ఏ ఒక్క పని మిగిలిపోకుండా చూడాలని పేర్కొన్నారు. పనులకు సంబంధించిన ఎంబి రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సైతం వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కిచెన్ షెడ్ల నిర్మాణంతో పాటు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. జూన్ 4వ తేదీ లోపు పనులు పూర్తి చేసి పాఠశాలలను అందంగా రెడీ చేయాలని సూచించారు. ఇందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో జనార్ధన్‌రావు, ఎంపిడివో నర్సయ్య, ఎంఈవో మధుసూధనాచారి, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సర్టిఫికెట్‌తో వైద్యశాల.. వైద్యుడి అరెస్టు

**ప్రజాపక్షం/కోదాడ :** ఉక్రెయిన్‌లో ఎంబీబీఎస్ పూర్తిచేసి తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఉత్తీర్ణత సాధించకుండా పట్టణంలో హృదయ ప్రైవేట్ హాస్పటల్ నడుపుతున్న డాక్టర్ వన్న యశ్వంత్‌కుమార్‌ను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. పట్టణ సిఐ రాము తెలిపిన వివరాల ప్రకారం డాక్టర్ యశ్వంత్ కోదాడలో వైద్యశాల అనుమతి కోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి దరఖాస్తు చేశారు. యశ్వంత్‌కుమార్ ధ్రువపత్రాలను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం ఉక్రెయిన్‌లో ఎంబీబీఎస్ పూర్తిచేసిన డాక్టర్ యశ్వంత్ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ పరీక్షలో ఉత్తీర్ణుడు కాకుండానే వెబ్‌సైట్ నుండి సర్టిఫికెట్లు డౌన్‌లోడ్ చేసుకుని అందులో ఉన్న వైద్యుల పేర్లను ఎడిట్ చేసి తనపేరుతో సర్టిఫికెట్ తయారు చేసుకుని వైద్యశాల నిర్వహణకు దరఖాస్తు చేసుకున్నట్లు దర్యాప్తు చేసి వెల్లడించారు. డాక్టర్ కోటాచలం ఫిర్యాదు మేరకు డాక్టర్ వన్న యశ్వంత్‌ను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు.

## నెలరోజులు పోలీసు యాక్ట్ అమలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని జూన్ 1 నుండి 30 వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్‌పి చందనా దీప్తి తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టొద్దన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు.

## వానాకాలం పంటకు సరిపడా విత్తనాల నిలువలు

గత ఏడాది కంటే ఈ ఏడాది విత్తన నిల్వలు ఎక్కువే

జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి :** జిల్లాలో ఈ వానాకాలం పంటకు సంబంధించి విత్తన నిలువలు సరిపడా ఉన్నాయని, రైతులు ఆందోళన చెందొద్దని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మండలాలలో సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎటువంటి కొరత లేదని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.జిల్లాలో లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద మాత్రమే ప్యాకేజీ లో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయాలని, ఒకవేళ లూజ్ విత్తనాలు అమ్ముతున్నట్లు దృష్టికి వస్తే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఇందుకోసం హెల్ప్ లైన్ నెంబర్ ని ఏర్పాటు చేశామని ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు తెలిస్తే హెల్ప్ లైన్ నెంబర్. 7288800023 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. నకిలీ విత్తనాలను అరికట్టడానికి, నకిలీ విత్తనాలు అమ్మే వాళ్లపై ఉక్కుపాదం మోపడానికి క్షేత్రస్థాయిలో పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులతో కూడిన టీం లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఆథరైజ్డ్ డీలర్ల వద్ద కాకుండా బయట విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని కోరారు. ఒకవేళ ఏ డీలర్ అయినా రైతులను తప్పుదోవ పట్టించిన, లూజు విత్తనాలు అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే తమ టీమ్స్ ద్వారా మిర్యాలగూడ, శాలిగౌరారం మండలాల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్న వారిపై పిడి యాక్ట్ నమోదు చేసి విత్తనాలను సీజ్ చేశామని తెలిపారు. గత ఏడాది కంటే ఈ ఏడాది ఎక్కువ విత్తన నిల్వలు ఉన్నాయన్నారు.. జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అన్ని మండలాలలో 941 అవుట్లెట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, విత్తనాలు అవసరమైన రైతులు ఈ ఔట్లెట్ల ద్వారా మాత్రమే కొనాలని తెలిపారు .ప్రభుత్వ ఆధ్వర్యంలో జీలుగా విత్తనాలను 30 కిలోలు రూ.1116, పిల్లి పెసర 40 కిలోలు రూ.1084,పత్తి విత్తనాలు 475 గ్రాములు రూ.864 చొప్పున అమ్ముతున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్రరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, సమాచార శాఖ సహాయ సంచాలకులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉపాధికూలీల సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు కంబాల పల్లి ఆనంద్ ఉపాధి హామీ కూలీలతో కలిసి ఎంపిడివో రాంరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు రోజుకు రూ. 600ల వేతనం చెల్లించాలని ప్రతి కుటుంబానికి సంవత్సరానికి రెండు వందల రోజుల పని కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పనిచేసే ప్రదేశంలో మంచినీరు, మెడికల్ కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఏదైన కారణాలతో ఉపాధి హామీ కూలీ చనిపోతే ఆ కుటుంబానికి రూ. 25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ, ఈ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తుందని ఆరోపించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వస్కుల యాదయ్య, బాలనారాయణ, మల్లయ్య, ఉపాధి హామీ కూలీలు తదితరులు ఉన్నారు.

## అమరవీరుల కుటుంబాలలో వెలుగులు నింపాలి



**ప్రజాపక్షం/జమ్మికుంట :** నీళ్లు, నిధులు, నియామకాలకై సుధీర్ఘ పోరాటం చేసి స్వరాష్ట్ర తెలంగాణ సాధన కోసం ఆంధ్ర పాలకులతో పోరాడి ఆత్మబలిదానాలు చేసుకుని అసువులు బాసిన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అండగా నిలిచి ఆదుకోవాలని నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ సాధనలో సుమారు 1200 మంది బలిదానాలు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 10 సంవత్సరాలు గడిచినా వారి కుటుంబాలకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆరోపించారు. జూన్ 2న జరిగే దశాబ్ది ఉత్సవాల సంధర్భంగా తెలంగాణ అధికారిక లోగోను మార్చడమే కాకుండా తెలంగాణ కోసం ప్రాణాలర్పించి అసువులు బాసిన కుటుంబాలకు అండగా నిలిచి ఒక్కొక్క కుటుంబానికి రూ.20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా, ఒక పక్కా ఇళ్లు, అమరులైన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని కల్పించి చిత్తశుద్దిని చాటుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో వీర పోరాటం చేసి పోలీసు కేసులతో నేటికీ కోర్టుల చుట్టూ తిరుగుతున్న ఉద్యమకారులందరినీ ప్రభుత్వం ఆదుకుంటూ నెలకు రూ.20వేల పింఛన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బుద్ధవనంపై నిర్లక్ష్యం...!

**ప్రజాపక్షం/నందికొండ :** అంతర్జాతీయ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లోని అందాలను తిలకించేందుకు ప్రపంచ నలు మూలల నుంచి పర్యటకులు వస్తుంటారు. అందులో ముఖ్యంగా బుద్ధవనం గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. కోట్ల రూపాయలతో నిర్మించిన బుద్ధ వనం, దానికి అనుబందంగా అధిక వ్యయం తో నిర్మించిన బుద్ధవనం రెస్టారెంట్, ఏ సి విశ్రాంతి గృహాలను పర్యాటకు లసౌకర్యార్థం గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశారు . ఆ తరువాత టెండర్ ప్రక్రియ ద్వారా వాటిని సంబంధిత టెండరు దారునికి ఐదు సంవత్సరాల కాలపరిమితి వరకు లీజుకు ఇవ్వడం జరిగింది. దానిని సిద్ధార్థ రెస్టారెంట్ పేరుతో గత ఐదు సంవత్సరాల కాలం పాటు నిర్వహించారు అయితే లీజు కాలపరిమితి పూర్తయిన తర్వాత వీటి నిర్వహణలో నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. ఇలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటిపై తెలంగాణ టూరిజం అధికారుల పర్యవేక్షణ కరువైంది కోట్ల రూపాయలతో నిర్మించి న ఏసి విశ్రాంతి గృహాలు ఉపయోగంలో లేకపోవడం, నిర్వహణ బాధ్యతను మర్చిపోవడంతో కోట్ల రూపాయల నిధులు వృథాగా మారుతున్నాయి. గతంలో రెస్టారెంట్, విశ్రాంతి గృహాలు , సమావేశ మందిరాలు వాటి బాహ్య, పరిసర ప్రాంతాలు, గార్డెన్, పూల మొక్కలతో కళకళలాడిన ప్రాంతము నేడు ఉపయోగంలో లే క శిథిలావస్థకు చేరుకుని, పిచ్చి మొక్కలు పేరుకుపోయి ఎందుకూ పనికిరాకుండా నిర్మానుష్యంగా మారాయి దీనితో ఇది మందు బాబులకు మంచి అడ్డాగా మారింది. వీటి నిర్వహణ విషయంలో సంబంధిత పర్యాటకశాఖ అధికారుల అశ్రద్ధ, నిర్లక్ష్య ధోరణి అనేది ఎవరికీ అంతు పట్టడం లేదు .సాగర్ కు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం రాత్రి సమయాలలో బస చేసేందుకు విశ్రాంతి గృహాలు, బోజన శాల అందుబాటులో ఉండాలని తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయడంలో చూపించిన శ్రద్ధ వీటి నిర్వహణ విషయంలో చూపించకపోవడం అందరినీ ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. అయితే వీటి నిర్వహణ విషయంలో పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకొచ్చేలా పాలకులు, సంబంధిత పర్యాటక అధికారులు స్పందించి ప్రత్యేక చర్యలు తీసుకోవడంలో ద్రుష్టి సారించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని స్థానికులు,ఔత్సాహికులు, విద్యావంతులు, పర్యాటకులు కోరుతున్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ ఏర్పాట్లు పూర్తి చేయాలి

కలెక్టర్ భవేష్ మిశ్రా



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం నుండి అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఎంపిడిఒలు, ఎంపిఒలతో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణ ఏర్పాట్లుపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ రెండో తేదీన ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలను శనివారం వరకు విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపాన్ని అందంగా ముస్తాబు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించాలని ఆయన సూచించారు. ఐడిఓసి కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఐడిఓసి కార్యాలయానికి ఉదయం 8:30 గంటల వరకు చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి మినహాయింపు లేదని అందరూ విధిగా హాజరు కావాలని అన్నారు. జిల్లా అంతటా వేడుక పండుగ వాతావరణంలో జరగాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి దళారుల బ్యారం

గతంలో లెక్కలు తేల్చాలంటూన్న గ్రామస్తులు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మండలం లోని ఉప్పరపల్లి గ్రామ ఎల్లమ్మ చెరువు నుంచి రాగడి మట్టి తీయడానికి పంచాయతీ కార్యాలయంలో మట్టిని తోడేయ్యడానికి దళారుల బ్యారం చేస్తున్నారు. గతంలో తీసిన మట్టి లెక్కలు గ్రామస్తులకు తెలుపాలని, గత సర్పంచ్లు ఎంపీటీసీలు నాయకులను లెక్కలు చెప్పలేదని, పాతలెక్కులు తేల్చేవరకు రాగడి మట్టి తిసేదులేదు గ్రామస్తులు అగ్రహారం వ్యక్తం చేస్తున్నారు. మట్టి బ్యారం చేసి దండిగా సంపాదించు కొన్నారని ఇప్పుడు లెక్కలు అడిగితె తెల్లమోహాలు వేస్తున్నారన్నటూన్నారు. ఏది ఏమైనా గత లెక్కలు చెప్పేవరకు చెరువులో నూచ్చి పిడికెడు మట్టి తీసేది లేదంటూ సవాల్ చేస్తున్నారు. మట్టి వ్యాపారాలు ఈ పంచాయతీ ని ఏవిదంగా డీల్ చేస్తారో వేచి చూడాల్సిందే మరి.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/ జఫర్‌ఘడ్ :** విత్తనషాపు యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వర్ధన్నపేట ఏసీపీ అంబాటి నర్సయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. అధిక ధరలకు విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ ఆంజనేయులు, ఎస్సై రవి యాదవ్, ఏఈవో శిరీష ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# తొలి తరం తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం



**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 1969వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాడిన మండలంలోని తెలంగాణ తొలి తరం ఉద్యమకారులను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహాదేవపూర్ శాఖ అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మలి తరం ఉద్యమకారులు ఆన్కారి ప్రభాకర్, ఎండి అయ్యూబొద్దీన్, కలికోట దేవేందర్, ఎండి ఇర్షాద్ అహ్మద్, జాడి గట్టయ్య శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం దేవస్థాన మాజీ చైర్మెన్ ఎనమండ్ర వామన్ రావు దంపతులు, ప్రముఖ కవి తోపుచెర్ల రంగారావు, ఎండి రహీమొద్దీన్,ఆరుట్ల వెంకటేశ్వరా చార్య, పన్నాల కిషన్ రావు, ఎండి షంషీర్ బేగ్, మాజీ ఉప సర్పంచ్ గయాస్ ఖాన్, మేసిపనేని కేశవరావు, తన్నీరు అంకమ్మ, ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం ప్రధాన కార్యదర్శి చిటికేసి కిషన్, బషీర్ ఖాన్‌లను పట్టు వస్త్రాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అనంతరం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు సట్ల సత్యనారాయణ మాట్లాడుతూ తొలి తరం ఉద్యమకారులు వేసిన బీజం ఫలితంగా నేడు తెలంబగాణ రాష్ట్ర సాధించుకున్నామని అన్నారు. తొలి తరం ఉద్యమకారులను సన్మానించుకోవడం తమ బాధ్యత అన్నారు. రాబోయో తరానికి రాష్ట్ర ఫలాలు అందడానికి అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేదారి ప్రవీణ్ కుమార్,జనగాం పోషం,పోత రమేష్,నట్టబూగ ధర్మయ్య,పిడుగు సమ్మయ్య,ఎండి ముజాహిద్ ఖాన్,బుద్ద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు వలన కలిగే నష్టాలపై అవగాహన

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ములుగులో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీని శుక్రవారం నిర్వహించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987 నుండి ప్రపంచ దేశాలన్నింటిలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మే 31న నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా ఆసుపత్రి నుండి ర్యాలీని డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ అవగాహన ర్యాలీలో వైద్యారోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ భారతదేశంలో మూడు లక్షలకు పైచిలుకు మరణాలు కేవలం ఒక పొగాకు ఉత్పత్తులు వాడడం వలన మరణాలు సంభవిస్తున్నాయని డబ్ల్యూహెచ్ఓ అంచనా వేసిందని, దూమపానం చేయడం వలన పొగ తాగే వారికి కాకుండా చుట్టు ప్రక్కల పరిసరాలు వారికి కూడా ఆరోగ్యానికి హాని చేయునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిడి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పవన్‌కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రవీందర్, డాక్టర్ సిహెచ్ శ్రీకాంత్, రాయినిగూడెం వైద్యాధికారి డాక్టర్ ప్రసాద్, డెమో తిరుపతయ్య, జిల్లా ఎన్‌సిడి కోఆర్డినేటర్స్ వంగేటి వెంకటేశ్వర్లు, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలకు ఎలాంటి కొరత లేదు

వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో విత్తనాల లభ్యత, వానాకాలం సాగుపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వాతావరణశాఖ సూచనల ప్రకారం ఈసారి గతం కంటే ముందుగానే రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు సాగుకు సమాయత్తం అవుతున్న దృష్ట్యా విత్తనాల కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయన్నారు. జిల్లాలో వచ్చే వానాకాలం ఈ సంవత్సరం లక్ష 5 వేల ఎకరాలలో వరి, 1లక్ష 28వేల ఎకరాలలో ప్రత్తి, 30వేల ఎకరాల్లో మొక్కజొన్న, 15వేల ఎకరాలలో మిరప పంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేశారని అన్నారు. వ్యవసాయశాఖ అధికారుల అంచనాల ప్రకారం జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదని ఎవరైనా కావాలని కృత్రిమ విత్తనాల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా జిల్లాలోని క్లస్టర్లలో రైతు వేదికలలో విత్తనాలు కొనుగోళ్లు, అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతు వేదికలలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన, నకిలీ విత్తనాలు కొనుగోలు కలిగే నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. రైతులు విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మేలైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు, వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఉషాదయాల్, వ్యవసాయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 30,30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

ఎస్‌పి చెన్నూరి రూపేష్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30,30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జూన్ 1వ తేది నుండి 30 వరకు పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని, జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు పబ్లిక్ మీటింగ్‌లు సభలు ,సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రజాధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ప్రజా ప్రతినిధులు ,వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండాపై చర్యలకు పాల్పడితే సంబందిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోడం జరుగుతుందన్నారు.

# 3న తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 3న తెలంగాణ ఉద్యమకారులను సన్మానిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం హన్మకొండ నయీంనగర్‌లోని శ్రీరస్తు బ్యాంకెట్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 3న హంటర్ రోడ్‌లోని డి కన్వెన్షన్ హాల్‌లో ఉద్యమకారులను సన్మానించడం జరుగుతుందన్నారు. కాకతీయ యూనివర్సిటి ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఒక కమిటి వేసి ఉద్యమకారులను గుర్తిస్తామని తెలిపారు. ఎవరిని నిర్లక్ష్యం చేయకుండా కమిటి సభ్యులు ఉద్యమకారులను గుర్తిస్తారని, ఒక వేళ ఎవరైనా ఉన్నా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమ పోరాటంలో కాంగ్రెస్ వెనక ఉండి ఓ విధంగా పోరటం చేసిందో అందరికి తెలుసునని, అలాగే యూనివర్సిటి విద్యార్థులు తెలంగాణ కోసం ముందుండి పోరాడారని, విద్యార్థులను, జర్నలిస్టులను సన్మానిస్తామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఉద్యమకారులను ఆదుకుంటామని చెప్పిన మేరకు ఆ హామీని నెరవేర్చుతామని అన్నారు. అందులో భాగంగానే జూన్ 2 నుండి తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు వరంగల్ ఉద్యమకారులను సన్మానించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, ఉద్యమకారులు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, పూల్లూరి సుధాకర్, బోడ డిన్నా,రహీమున్నీసా బేగం, నారాయణ రెడ్డి, దారం జనార్దన్, జైసింగ్ రాథోడ్,మంద వీరస్వామి, సిహెచ్ రాజేంద్ర ప్రసాద్, గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఈవి శ్రీనివాస్ రావు, అబూ బకర్,కార్పోరేటర్లు తోట వెంకన్న, పోతుల శ్రీమాన్, వీరగోని రవిందర్, చీకటి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** ఫర్టిలైజర్ వ్యాపారులు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఫర్టిలైజర్ వ్యాపారులను హెచ్చరించారు. శుక్రవారం జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ మండలం కేంద్రంలో గల తిరుమల ఫర్టిలైజర్ డిపో, ఆగ్రోస్‌రైతు సేవా కేంద్రం, చిల్పూర్ మండలంలోని రాజవరంలో గల అన్నపూర్ణ ఏజెన్సీలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలు పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో నేరుగా మాట్లాడారు. అన్ని రకాల విత్తనాలు దిగుబడి ఇచ్చేవేనని, భూమిలో బలం ఆదారంగా పంట దిగుబడి ఉంటుందన్నారు. రిజిస్టర్లను తనిఖీ చేసి రోజువారి విక్రయాల వివరాలను ఎప్పటికి అప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. చిల్పూర్ మండలంలోని మండల పరిషత్ పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. పాఠశాలలో జరుగుతున్న పనుల్లో పురోగతిలో భాగంగా తాగునీటి సంపులు, మరుగుదొడ్లు, డోర్లు, గడియలు, వాష్ ఏరియా ప్లాట్ ఫాం, నల్లాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. గదుల్లో ప్యాన్లు, లైట్లను పర్యవేక్షించి విద్యుత్ సరఫరా వైర్‌లైన్‌లను అత్యంత జాగ్రత్తగా పకడ్బందిగా అమర్చాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పనులకు త్వరితగతిన పూర్త చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట డిఎఓ వినోద్‌కుమార్, చిల్పూర్ ఎంపిడిఓ వేణుగోపాల్‌రెడ్డితో పాటు అధికారులు పాల్గొన్నారు.

# ఏడుపాయల ఆలయ ఇఒగా డిసి వినోద్‌రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** రాష్ట్రాల్లో నే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని మాత అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారిగా డిప్యూటీ కమిషనర్ వినోద్ రెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్గా పనిచేసిన వినోద్ రెడ్డిని ఏడుపాయలకు బదిలీ చేసినట్లు తెలిసింది. వినోద్ రెడ్డి గతంలో రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన బాసర పుణ్యక్షేత్రం, సికింద్రాబాద్ గణేష్ దేవాలయ ఆలయ కార్యాలయంలో గతంలో పని చేసి ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా విశేష ప్రశంసలు అందుకున్నారు. ఏడుపాయల్లో ఆలయ ఈవోగా పనిచేసిన పి.మోహన్ రెడ్డి నేటితో పదవి విరమణ పొందడంతో ఏడుపాయల గ్రేడ్ వన్ ఈఓగా డిప్యూటీ కమిషనర్ స్థాయి వినోద్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం కొండగట్టు మహా జాతర జరుగుతున్న దృష్ట్యా జాతర ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్‌గా వినోద్ రెడ్డి విధుల్లో ఉన్నారు. కొండగట్టు జాతర ముగిసిన అనంతరం ఏడుపాయల ఆలయ ఈఓగా త్వరలో వినోద్ రెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలిసింది.

# కౌంటింగ్ ప్రక్రియలో పొరపాట్లు చేయొద్దు

అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి :** జూన్ 4వ తేదీన మహబూబాబాద్‌లో జరగనున్న పార్లమెంట్ ఓట్ల లెక్కింపులో ఎలాంటి పొరపాట్లు లేకుండా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారిణి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రాతో కలిసి కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 4వ తేదీన జరగనున్న పార్లమెంట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో సిబ్బంది ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది పాటిస్తూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, సిబ్బందికి సంబంధించిన సిట్టింగ్, అరెంజ్‌మెంట్స్ కూడా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. రిజర్వ్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, సిలింగ్ సిబ్బంది ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిబ్బందికి అదనపు రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ చిత్రా మిశ్రా పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్, కంట్రోల్ యూనిట్లలోని ఓట్ల కౌంటింగ్, వివి ప్యాట్ స్లిప్లు కౌంటింగ్ విధి విధానాలను వివరించి కౌంటింగ్ సిబ్బంది నిష్పాక్షికంగా, పారదర్శకంగా వ్యవహరించాలని తెలియజేస్తూ పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఖచ్చితంగా అనుసరించాల్సిన నిబంధనల గురించి కూలంకషంగా వివరించి సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ, అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, ములుగు తహసీల్దార్లు విజయభాస్కర్, రవీందర్, ఎన్నికల సెల్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుండి 19 వరకు బడిబాట

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** బడీడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని, జూన్ 03 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరమని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు పంచాయితీ సెక్రటరీలతో బడిబాట కార్యక్రమంపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి మౌలిక వసతులు కల్పించి విద్యార్థిని విద్యార్థులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని దానికి అనుగుణంగా పని చేయాలని సూచించారు. బాట కార్యక్రమంలో ముఖ్యంగా 05 సంవత్సరాల పైబడిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వీటన్నిటికీ ప్రణాళికల రూపొందించి క్షేత్రస్థాయిలో అమలుపరచాలని దిశానిర్దేశం చేశారు. జిల్లా స్థాయి కమిటీ మండల స్థాయి గ్రామస్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి బడి బయట ఉండడానికి వీలులేదని ప్రభుత్వ పాఠశాలలో వారిని జాయిన్ చేయించాలన్నారు. బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు దశలవారీగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. బడిబాట ఇంటింట సర్వేలో భాగంగా పదవ తరగతి పూర్తి చేసుకున్న పిల్లలపై దృష్టి సారించాలని వెంటనే వారిని ఇంటర్మీడియట్‌లో జాయిన్ చేయించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా విద్యాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, సుదర్శన మూర్తి, ఎంఈఓ నీలకంఠం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యసంపద పెంచడమే లక్ష్యం

తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్

**ప్రజాపక్షం/అక్కన్నపేట :** కుల వృత్తులకు చేయూతనిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటికి పూర్వవైభవం తెచ్చేందుకు నడుం బిగించాయి. ఈ క్రమంలోనే చేపల వేటను జీవనాధారంగా మార్చుకున్న ముదిరాజ్, గంగపుత్రుల బ్రతుకులను బాగుచేసేందుకు కేంద్ర మత్స్యశాఖ(స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్షియం) సహకారంతో ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకంలో భాగంగా ప్రకృతి పర్యావరణ సంస్థ నేతృత్వంలో ఏర్పాటు చేసిన హుస్నాబాద్ ఫిషరీస్ ప్రొడ్యుసర్ కంపెనీ లిమిటెడ్‌ను బలోపేతం చేసేందుకు సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్,అక్కన్నపేట మండలాలకు చెందిన ముదిరాజ్ మత్స్యకారులకు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని మత్స్యపారిశ్రామిక భవనంలో అవగాహాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ హాజరై మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలకు ఉపాధి కల్పించే దిశగా హుస్నాబాద్ ఫిషరిస్ ప్రొడ్యుసర్ కంపెనీ లిమిటెడ్ కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కంపెనీతో చెరువుల్లో పెరిగిన చేపలను పట్టి మద్దతు ధరతో మార్కెటింగ్, మౌళిక సదుపాయాలను పొందవచ్చన్నారు. సమిష్టి సహకారంతో చేపల ఉత్పత్తితో వాటి పచ్చళ్ల తయారీ, విక్రయాలపై మెళుకువలను అవలంభిస్తూ మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. ప్రతీ మత్స్యకారుడు సంఘంలో వాటాధారుడిగా చేరి పథకం ప్రయోజనాలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ మత్స్యకార సంఘాల ప్రతినిధి నారదాసు ఈశ్వర్, హుస్నాబాద్ ఫిషరిస్ ప్రొడ్యుసర్ కంపెనీ లిమిటెడ్ భాద్యులు పొన్నబోయిన శ్రీనివాస్,గంగాధరి రాజయ్య,యెడల వనేష్,ఎంపిటిసి బైరి రవీందర్,గీకురు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

కలెక్టర్ వల్లూరి క్రాంతి



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి :** విద్యాశాఖ సమగ్ర శిక్షణ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ బడిబాట 2024 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు అందరు జిల్లా అధికారులు ఎంపిడిఓలు, ఎంఇఒ, సిడిపిఒలు, ఎపిఎంలు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమన్వయ సమావేశం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ తేది జూన్ 3 నుండి జూన్ 17 వరకు 17 రోజుల పాటు కొనసాగనున్న బడి బాట కార్యక్రమంలో అందరు అన్ని లైన్ డిపార్టుమెంట్‌లు పాల్గొని అత్యధికంగా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకలు ఉచిత యూనిఫాం ,మధ్యాహ్న భోజన వసతి ,స్కాలర్‌షిప్పులను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్‌మెంట్ అధికారులు ముఖ్యంగా ఉపాధ్యాయులు అందరు పూర్తి స్థాయిలో పాల్గొని రోజు వారి కార్యక్రమాలను విజయవంతం చేస్తూ ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు చేయాలని సూచించారు. జిల్లా విద్యాదికారి ఎస్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని గ్రామాలలోని గ్రామ విద్యా రిజిష్టర్ ప్రకారం 6–14 సంవత్సరాల పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పంచాలని సూచించారు. ప్రైవేటు పాఠశాల విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించేలా మన పాఠశాలల్లో గల ఆదునిక గ్రంథాలయాలు , కంప్యూటర్ ల్యాబ్‌లు డిజిటల్ తరగతి గదులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తద్వారా ప్రైవేటు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలో చేర్పించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ డిఆర్‌డిఓ , డిడబ్ల్యు సిఈఓ, డిఎంహెచ్ఓ ,డిడిబిసిడబ్ల్యు డిడి ఎస్‌డబ్ల్యు సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు కె. వేంకటేశం ,అనురాధ, సుప్రియ, డిసిఈఎస్ సెక్రటరీ లింబాజీ సైన్స్ అధికారి సిద్దారెడ్డి పాల్గొన్నారు.

# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో మంజులకు చోటు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** హైదరాబాద్ త్యాగరాయ గానసభలో కళా నిలయం సాంస్కృతిక, సామాజిక సంస్థ ఆద్వర్యంలో అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకుని జరిగిన కార్యక్రమంలో 133 మంది కళాకారులు,చిత్రకారులు పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. ఈ రికార్డ్స్‌లో హన్మకొండకు చెందిన ఆర్టిస్ట్, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అధినేత సాగంటి మంజుల పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్తాపకులు సురేందర్ శాలువా, జ్ఞపికతో సాగంటి మంజులను సన్మానించారు. ప్రముఖ కళాకారులు,చిత్రకారులు పాల్గొన్నారు.

# పొగాకుతో కేన్సర్ వ్యాధులు ప్రబలుతాయి




డిఎంహెచ్ఒ డాక్టర్ సాంబశివరావు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** పొగాకు ఉత్పత్తుల వాడకం మూలంగా కేన్సర్ వ్యాధి బారిన పడే అవకాశం ఉందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని హన్మకొండ జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ సాంబశివ రావు అన్నారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హసన్‌పర్తి పిహెచ్‌సిలో నిర్వహించిన ర్యాలీని డిఎంహెచ్ఒ జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ బ్యానర్లు, ప్లకార్డు, నినాదాలతో తహసీల్దారు కార్యాలయం వరకు నిర్వహించి మానవహారం నిర్వహించారు. అనంతరం ఎన్‌సిడి కాన్ఫరెన్స్ హాలులో డిఎంహెచ్ఒ డాక్టర్ సాంబశివరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి శ్రీనివాస హార్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రామక శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ డాక్టర్ సాంబశివరావు మాట్లాడుతూ.. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని 1987లో ప్రారంభించారని పొగాకు ఉత్పత్తుల వాడకం మూలంగా కేన్సర్ బారిన పడే అవకాశం ఉందని, ధూమపానం ఆరోగ్యానికి హానికరమని అన్నారు. కొత్త చట్టం 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం చట్ట విరుద్ధమని 18 ఏళ్ల లోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తులను విక్రయించకూడదన్నారు. విద్యా శాఖ సహకారంతో జిల్లాలో 72 విద్యా సంస్థలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి టొబాకో ఫ్రీ సంస్థలుగా ప్రకటించారన్నారు. డాక్టర్ రామక శ్రీనివాస్ మాట్లాడుతూ.. పొగాకు మహమ్మారి దాని వల్ల సంభవించే నివారించదగిన మరణాలు పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల వచ్చే వ్యాధులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ దృష్టిని కేంద్రీకరించిందని, పొగాకు వినియోగించడం వల్ల నివారించదగిన మృతులకు ప్రధాన కారణమని అసంక్రమిత వ్యాధులైన హృదయ సంబంధ వ్యాధులు, కేన్సర్ పొగాకు కారణంగా ఉంటున్నాయన్నారు. వైద్య ఆరోగ్య శాఖతోపాటు విద్య, పోలీసు, వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమాలతో పాటు పొగాకు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ మదన్‌మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్‌పాషా, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఉమశ్రీ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ ఇఫ్తర్ అహ్మద్, డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ అనిల్‌రెడ్డి, జిల్లా మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు, సీహెచ్ఓ మాధవరెడ్డి, ఎన్‌సీడీ కోఆర్డినేటర్ రాంచందర్, నరేశ్, సూపర్‌వైజర్లు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, హెల్ అసిస్టెంట్లు సంతోష్‌కుమార్, ఇంద్రారెడ్డి, సూపర్‌వైజర్ లచ్చులు తదితరులు పాల్గొన్నారు.

## బడుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని: కలెక్టర్



**ప్రజాపక్షం/కెరమేరిః** పాఠశాలల్లో చేపట్టిన మరమత్తులు, ఇతర అభివృద్ధి పనులు త్వరతిగతిన పూర్తి చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోపు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని మోడీ కస్తూర్బా పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పథకంలో భాగంగా ప్రభుత్వ బడుల్లో చేపట్టిన మరమ్మత్తు పనులు పాఠశాలల పునఃప్రారంభం లోపు పూర్తి చేయాలని, ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్ని వేగంగా చేయాలని సూచించారు. పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావు ఇవ్వరాదని, పాఠశాలలో తాగునీటి వసతి, వంటగది, మరుగుదొడ్లను అధునాతన సౌకర్యాలతో నిర్మించాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ధత్తు ప్రసాద్ రావు, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, ఇంచార్జి మండల అభివృద్ధి శాఖ అధికారి అంజాద్ పాషా, ఉపాధ్యాయురాలు మీనా, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ డీలర్ల వద్దనే కొనుగోలు చేయాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** లైసెన్స్ కలిగిన డీలర్ల వద్దనే రైతులు ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు కొనుగోలు చేయాలని టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు, తహాశీల్దార్ వీర్ సింగ్, వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య, ఏఎస్ఐ లక్ష్మయ్య అన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని జిల్లా కలెక్టర్ ఆదేశానుప్రకారం టాస్క్‌ఫోర్స్ టీం సభ్యులు ఎరువుల దుకాణాలలో తనిఖీలు చేశారు. కాగా ఫర్టిలైజర్ దుకాణాలలో స్టాక్ రిజిస్టర్ లైసెన్స్ బిల్ బుక్‌లను, రికార్డులను తనిఖీ చేసి కాలం చెల్లిన విత్తనాలు అమ్మరాదని, మండలంలో రైతులకు సరిపడా జనుము, జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచుతామని రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. రైతులు తప్పనిసరిగా లైసెన్స్ దుకాణాల్లోనే ఎరువులను కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు అమ్ముతున్నట్లు దృష్టికి తీసుకువస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీరి వెంట రైతులు సిబ్బంది పాల్గొన్నారు.

## నిందితుడిని ఉరి తీయాలి..



ఠాణాఎదుట మహిళల దర్నా,రాస్తారోకో

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధిలో ఉమ్మడి మండలంలోని వీర్నపల్లి మండలం బాబాయి చెరువుతండాలో చెందిన మమత(21) అనే యువతిని చంపి ఉరివేసుకుని అత్మహత్యకు పాల్పడిందని చిత్రికరించారని ఆరోపణలు వచ్చాయి.బానోతు సతీష్ అనే యువకుడు మమతను చంపి ఆత్మహత్యగా చిత్రికరించాడని కుటుంభసభ్యులు ఆరోపించగా మృతురాలికి న్యాయం చేయాలని బంధువులు గంటపాటు ఎల్లారెడ్డిపేటలో రాస్తారోకో చేశారు.భారిగా పోలీసులు మోహరించారు.ఆమెమృతికి కారణమైన గుగులోతు సతీష్‌ను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని లేదా మాకు అప్పచెప్పండని కుటుంభ సభ్యులు వెంటనే ఉరితీయాలన్నారు. ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్ ముందు 200 మహిళలు రోడ్డుపై నిరసించారు.సమాచారం అందుకున్న రాజన్నసిరిసిల్లా డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి వారిని సముదాయించారు.నిందితుడికి శిక్షపడేట్లుగా చేస్తామని హామి ఇచ్చారు. స్టేషన్ లోపలికి వెళ్ళకుండా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీసుల బలగాలను మోహరించారు. గంటసేపు వాహనాలు నిలిచిపోయాయి. ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్,ఎస్సై రమాకాంత్, వీర్నపల్లి, సిరిసిల్ల పోలీసులు, మహిళా కానిస్టేబుళ్ళు ఉన్నారు. చట్టపరంగా నిందితుడికి చర్యలు తప్పవని పోలీసు ఉన్నతాధికారులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ఎరువులు, విత్తన దుకాణాల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/కొడిమ్యాల:** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో సీడ్ టాస్క్‌ఫోర్స్ తనిఖీలో భాగంగా మండల కేంద్రంలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలను ఎంఆర్ఓ రాజమణి, మండల వ్యవసాయ అధికారిని పి.జ్యోతి మరియు ఏఎస్ఐ రాజయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. ఖరీఫ్ పంట కాలం ప్రారంభ దశలో ఉన్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే విక్రయించాలని విత్తన చట్ట నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని నకిలీ విత్తనాలు విక్రయిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పత్తి విత్తనాలు వివరాలు తనిఖీ చేసి విత్తనాలు, ఎరువుల విక్రయించిన సమయంలో రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని తెలిపారు. రోజు వారిగా డీలర్‌లు బిల్ రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్‌లు సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన పిట్టల వంశీ(సమాజ సేవకుడు) తన పుట్టిన రోజు సందర్భంగా ఎర్దండి గ్రామ మాజీ ఉప సర్పంచ్ శేఖర్ వినతి మేరకు ఒడ్డెర కాలనీకి చెందిన కొందరు నిరుపేద విద్యార్థులకు తన వంతు సాయంగా ఆరు సైకిళ్లు కొనిచ్చారు. విద్యార్థులు సంతోషంగా వంశీకి కృతజ్ఞతలు తెలుపుతూ, పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెబ్బటి రాజశేఖర్, నాంపెల్లి రమేష్, బొమ్మెన గణేష్, నేమూరి నరేష్, కుంభజి శ్రీకాంత్, అక్షయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వామ్మో జూన్ వచ్చేసింది...

# ఫీజుల భారం మొదలయ్యింది..!

బడి ఫీజుల మాట వింటేనే భయపడుతున్న తల్లిదండ్రులు

సంపాదనలో సగం మేరకు బడి ఫీజులకే మాయం

ఫీజుల నియంత్రణకు పలువురి డిమాండ్



**ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధిః** పేద, మధ్యతరగతి కుటుంబాలు జూన్ వచ్చిందంటేనే భయపడిపోతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుందని తలుచుకుంటేనే తల్లిదండ్రుల్లో గుబులు మొదలవుతుంది. నాలుగేళ్ల పిల్లాడు ఎల్‌కెజిలో చేరాలంటే అక్షరాలా రూ.25 వేలు చెల్లించాల్సిందే. ఇది కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే, దీంతో పాటు డొనేషన్, బిల్డింగ్ ఫండ్, రిజిస్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, రవాణా, యూనిఫాం, పుస్తకాలు, పెన్నుల ఖర్చులు అదనం. అంతా కలిపి ఒక్కో పిల్లాడు ఎల్‌కెజి పూర్తి చేయడానికి రూ.50 వేలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది. తరగతి పెరిగే కొద్దీ ఈ ఫీజులు కూడా పెరిగిపోతుంటాయి. పదో తరగతి చదవడానికి రూ.లక్షన్నరకు పైగా ఖర్చు చేయక తప్పడం లేదు. విద్య పేరిట కార్పొరేట్ సంస్థలు చేస్తున్న వ్యాపారానికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఫీజులు చెబితేనే విద్యార్థుల తల్లితండ్రుల ఫ్యూజులు ఎగిరిపోయే పరిస్థితి నెలకొంది. ఏటా జూన్‌లో ఇదే పరిస్థితి ఉన్నా ఇందుకోసం తల్లిదండ్రులు ఆదాయంలో 59శాతం ఖర్చు చేస్తున్నారు. ప్రతి ఏటా 10 శాతానికి పైగా ఫీజులు పెరుగుతున్నాయి. కార్పొరేట్ స్కూళ్లలో ఎల్‌కెజికి రూ.25వేలు, 6వ తరగతి నుంచి ఏ సీటు కావాలన్నా కనీసం రూ. అర లక్ష ఖర్చు చేయాల్సి వస్తోంది.

**సంపాదనలో సగం మేరకు ఫీజులకే..**

పేద, మధ్య తరగతి కుటుంబాల్లో తల్లిదండ్రుల సంపాదనలో ప్రతి నెల సగం డబ్బులు బడి ఫీజులకే ఖర్చు అవుతుందంటే ఆశ్చర్యం లేదు. జూన్ నెల 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయనే మాట వింటేనే మిడిల్ క్లాస్ కుటుంబాలు ఇప్పటి నుండే అప్పుల కోసం ప్రయత్నం చేస్తున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలల ఫీజులతో పాటు పాఠశాలల్లో యూనిఫాం, డైరీ, టై, బెల్ట్, బూట్లు అంటూ అధిక మొత్తంలో తల్లిదండ్రుల నుండి లాగుతున్నారు.

**ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..**

ప్రైవేట్, కార్పోరేట్ పాఠశాలలో ఫీజులపై ప్రభుత్వం నియంత్రణ తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పాఠశాలలో నియమించే పేరెంట్స్ కమిటీలో కూడా పాఠశాలల యాజమాన్యం అనేక తప్పిదాలకు పాల్పడుతుంది. పాఠశాల యాజమాన్యంకు అనుకూలంగా ఉన్న వారిని పేరెంట్స్ కమిటీ సభ్యులుగా నియామకం చేసి ఎలాంటి సమావేశాలు నిర్వహించకుండానే పేరెంట్స్ కమిటీ ఆమోదం మేరకే ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని అయాయక తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. విద్యా శాఖ అధికారులు దృష్టి సారించి పాఠశాలలో సౌకర్యాలను పర్యవేక్షించి ఫీజుల నియంత్రణ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## ఆర్‌ఎఫ్సీఎల్ ఉద్యోగాల పేరిట మోసం

నిరుద్యోగుల వద్ద భారీగా వసూలు

ఉద్యోగులులో ముగ్గురు ఆత్మహత్య:

డిహెచ్‌పియస్ ఆరోపణ

మాజీ ఎమ్మెల్యే వారి అనుచరులె కారణం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం ఎరువుల ఫ్యాక్టరీలో (ఆర్ ఎఫ్సిఎల్)లో ఉద్యోగలు ఇస్తామని డబ్బులు వసులు చెసి, నిరుద్యోగుల అత్మహత్యలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తిసుకోవాలన్నారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కందుకూరి రాజారత్నం, రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినెష్, నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య లు ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగుల్లో అలజడి మొదలై, ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి సమస్య వెళ్లిందని వారు పేర్కొన్నారు. దాదాపు ఏడాది క్రితం ఆర్‌ఎఫ్సీఎల్ బాధితుల్లో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడగా, అందులో హరీష్ అనే యువకుడు మృత్యువాత పడడం బాధాకరమని, ఉద్యోగాలు కావాలని ఆర్‌ఎఫ్సీఎల్ ఈ ప్రాంతంలో ప్రారంభం కావడంతో ఉద్యోగాల పేరుతో కొంత మంది అప్పుడున్న ప్రభుత్వంలో అధికారపార్టీ పేరు చెప్పుకొని బ్రోకర్లు, దళారులు మాజి ఎమ్మెల్యే అండ చూసుకొని విచ్చల విడిగా వసూళ్లకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. అఖిల పక్ష రాజకీయ కమిటీ ప్రకటించిన ప్రకారమే దాదాపు 73 మంది బ్రోకర్లు, పైరవీకారులు కలిసి సుమారు 700 మంది నుంచి డబ్బులు వసూలు చేసారని , ఇందులో కొంత మందికి డబ్బులు చెల్లించినట్లు కూడా అఖిల పక్ష రాజకీయ కమిటీ కూడా ప్రకటించిందని , ఎంత మందికి ఇచ్చారు, ఎంత ఇచ్చారు? ఎందుకు 40% ఇవ్వడం, వంద శాతం ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నించారు. ఆర్‌ఎఫ్సిఎల్ ఉద్యోగాల కుంభ కోణంలో బాధితులు నుంచి వసూలు చేసిన పైరవీకారులందర్నీ స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ చోరువ తీసుకొని బాధితులకు అండగా నిలవాలని వారన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రాష్ట్రంలోనే అతి పెద్ద ఉద్యోగాల మాఫియా ఐన ఈ కుంభ కోణం భారిగా ప్రచారం జరిగిందని వారు తెలిపారు. బాధితులేమో ఉద్యోగాల కోసం ఇండ్లు, భూములు, నగలు అమ్మి దళారుల చేతుల్లో పెడితే ఉద్యోగాలు ఇవ్వకుండా అట్టి డబ్బులతో భూములు, జాగలు కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ విలాసవంతంగా జీవిస్తున్నారని వారు ఆరోపించారు. ఇట్టి విషయం లో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ భాదితుల పక్షాన ఉండి వారికి న్యాయం చేయాలని వారు కోరారు.

## విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు



ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ప్రజాపక్షం/కెరిమేరి :** విత్తనాలను, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెంటేష్ ధోత్రే అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విత్తనాలు, ఎరువుల దుకాణాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులను విత్తన ధరలపై అడిగి వివరాలు తెలుసుకొని విత్తనాల బ్యాగులను, రశీదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల డీలర్లు, దళారులు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయిస్తే చట్టప్రకారమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణాల యజమానులు, నిర్వాహకులు విత్తనాల నిలువ, ధరల పట్టికలను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని, రైతులు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు అందజేయాలని సూచించారు. విత్తనాలు నాటిన తరువాత బ్యాగులను, రశీదులను భద్రపర్చుకోవాలని రైతులకు సూచించారు. దళారులు, డీలర్లు విత్తనాలను ఎక్కువ ధరకు విక్రయించినట్లయితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి గోపికాంత్, రైతులు ఉన్నారు.

## సుల్తానాబాద్‌లో లారీ బీభత్సం

ముగ్గురికి తీవ్ర గాయాలు

ద్విచక్ర వాహనాలు ధ్వంసం

ఒక్కసారిగా భయాందోళనకు గురైన ప్రజలు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** లారీ బీభత్సం.. ఒకసారిగా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది.. రాజీవ్ రహదారిపై ప్రజలు ఒక్కసారిగా పరుగులు తీశారు. భారీ లారీ వేగంగా వచ్చి రాంగ్ రూట్లో డివైడర్లను ఎక్కటం తో ఒక్కసారిగా పలువురు అసలు ఏం జరుగుతుంది. అని తెలియని పరిస్థితి ఏర్పడింది. రహదారిపై వాహనాలను ఢీకొట్టడంతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి.పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని పూసాల చౌరస్తాలో రాజీవ్ రహదారిపై శుక్రవారం సాయంత్రం లారీ బీభత్సం సృష్టించింది.దీంతో ఒక్కసారిగా ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. సంఘటన స్థలాన్ని ఎస్సై శ్రావణ్ కుమార్ సందర్శించారు. తీవ్ర గాయాలకు గురైన వారిని ఆసుపత్రికి తరలించారు, సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ నుండి పెద్దపల్లికి వెళ్తున్న లారీ పూసల రోడ్డు వద్ద ఒక ద్విచక్ర వాహనంకు ఢీ కొట్టడంతో పలువురికి గాయాలయ్యాయి. అక్కడ రాంగ్ రూట్లో డివైడర్లు ఎక్కించి కరీంనగర్ వెళ్లే రహదారిలో కి లారీ వెళ్ళింది. అక్కడ గప్ చుప్ బండిని ఢీకొట్టాడు.. మళ్లీ డివైడర్ లు ఎక్కించి పెద్దపల్లి కి వెళ్లే రహదారికి వచ్చి అక్కడ బస్టాండ్ సమీపంలో గల సంగీత సెల్ పాయింట్ వద్ద చెట్టును ఢీ కొట్టుకోవడంతో లారి ఆగింది.లారీ కింద ద్విచక్ర వాహనాలు ఇరుక్కుపోయి ధ్వంసం అయ్యాయి, డ్రైవర్ మద్యం మత్తులో ఉండడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు, ప్రజలు తెలిపారు. తీవ్ర గాయాలకు గురైన వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడం జరిగింది అని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.



### పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపును

## పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధిః** పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆదిలాబాద్ లోని ప్రభుత్వ పలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన నిర్మల్, ముధోల్, ఖానాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ఓట్ల లెక్కింపు కేంద్రాలను అదిలాబాద్,నిర్మల్ జిల్లాల ఎస్పీలు గౌస్ అలాం, జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, కిషోర్ కుమార్ లతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎన్నికల ప్రక్రియలో ఓట్ల లెక్కింపు కీలకమైన అంశమని పటిష్ట ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించారు.లెక్కింపు కేంద్రంలో స్ట్రాంగ్ రూమ్,కౌంటింగ్ హాల్‌లలో, సీసీ కెమెరాలు, మీడియా సెంటర్ తదితర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రౌండ్ల వారీగా ఫలితాలు, తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేసారు. రాజకీయ ప్రతినిధులు, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు త్రాగునీరు. భోజన సదుపాయం కల్పించాలని సూచించారు. అనధికార వ్యక్తులు ఎవరు లెక్కింపు కేంద్రాల్లోకి ప్రవేశించకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. రౌండ్ల వారిగా ఫలితాలు స్పష్టంగా తెలిపే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, ఉట్నూర్, ఆర్డీవోలు రత్నకళ్యాణి, జివాకర్‌లు, రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బీడీ దారులు కమిషన్ రేట్లు పెంపుదల.. ఏఐటీయూసీ



**ప్రజాపక్షం/నిర్మల్‌టౌన్ః** తెలంగాణ రాష్ట్రంలోని బీడీ పరిశ్రమల్లో పని చేస్తూ బీడీ కు కమిషన్ రేటు పెరిగినది .ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,బి గోవర్దన్, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు తెలిపారు. శుక్రవారం రోజున నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి హోటల్ లో సమావేశం మందిరం బీడీ మ్యానుఫ్యాక్చర్ అసోసియేషన్ అధ్యక్షులు జితేంద్ర భాయ్ ఉపాధ్యాయ కార్యదర్శి ధర్మేంద్ర గాంధీ ప్రతినిధులు రష్మిత్ కాంతు పటేల్, రామన్ భాయ్ పటేల్. పూర్ణ చంద్రరావు, బీడీ గౌరవ అధ్యక్షులు నాయకులు మధ్య రెండు విడుదలుగా చర్చలు జరిపిన పిమ్మట ఒప్పందం కుదిరింది. ఒక వెయ్యి బీడీల కు బీడీ కమిషన్ రేటు గతంలో 18 రూపాయల 10 పైసలు ఉండగా ఇప్పుడు నాలుగు రూపాయల 50 పైసలు పెరిగింది మొత్తము 22 రూపాయలు 60 పైసలు పెరిగింది. ఏప్రిల్ 2024 నుండి అమలులోకి వస్తుంది.బీడీ సంఘం అధ్యక్షులు బి.గోవర్ధన్, సుతారి రాములు. ఎండి ముక్కురం సజనం భానుచందర్, పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్




**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో జిల్లాలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బడి బాట విజయవంతం కావడానికి ఇప్పటికే కార్యచరణను రూపొందించినట్లు తెలియజేశారు. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఎపిఎం, లేబర్ ఆఫీసర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ అంగన్వాడీ కార్యకర్తలు అందరి భాగస్వామ్యంతో బడిబాట లక్ష్యాలు సాధించాలని కోరారు. జూన్ 11 వరకు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు, అదేవిధంగా జూన్ 13 నుంచి 19 వరకు ఉదయం 7గంటల నుంచి 9 గంటల వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులతో, పోషకులతో మాట్లాడి బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని, డ్రాప్ ఔట్ కాకుండా చూడాలని తెలిపారు. 19న క్రీడా దినోత్సవం నిర్వహించి వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ కటకం మధుకర్ మరియు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

కలెక్టర్ అనురాగ్ జయంతి



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:** జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత విత్తన, ఎరువుల దుకాణ దారులు, వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వేములవాడ టౌన్ లో గల మన గ్రోమోర్ సెంటర్, శ్రీ లక్ష్మి ఎరువుల విత్తనాలు దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, విక్రయాల నిర్వహణను, రిజిస్టర్ లను ,స్టాక్ వివరాలు కలెక్టర్ పరిశీలించారు. వానాకాలం 2024 పంటలకు జిల్లాలో అవసరమైన మేర ఎరువులు, విత్తనాలు సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు గానే స్టాక్ పెట్టుకుని రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకుంటున్నదని, మన జిల్లాలో సైతం ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయ శాఖ ఉన్నత అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేర ఎరువుల నిలువలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎరువుల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. దుకాణాల్లో నకిలీ విత్తనాలు అమ్మకూడదనీ, అమ్మినచో కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులకు సరిపోయే పత్తి విత్తనాలు అందుబాటులో ఉంచాలని, ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తే పిడి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్, ఏఓ సాయి కిరణ్ తదితరులు ఉన్నారు.

## సకాలంలో వాహన పన్నును చెల్లించాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలోని వాహనదారులందరూ సకాలంలో వాహన పన్ను చెల్లించాలని జిల్లా రవాణా అధికారి పి. రంగారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వాణిజ్య, వాణిజ్యేతర వాహనదారులు వాహనపన్నును సకాలంలో రవాణా శాఖకు చెల్లించాలని, వాహన పన్నులు సకాలంలో చెల్లించని యెడల వాహన తనిఖీలలో భాగంగా పట్టుకుంటే చెల్లించాల్సిన వాహన పన్నుపై అపరాధ రుసుము మొదటి నెల 50 శాతం, రెండవ నెల 100 శాతం, మూడవ నెల 200 శాతం అదనంగా వసూలు చేయబడుతుందని జిల్లా రవాణా అధికారి పి.రంగారావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి కన్నా.. కార్మికుల ప్రాణాలు ముఖ్యం

గురింపు సంఘం ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు సీతారామయ్య, రాజ్‌కుమార్



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణిలో గని ప్రమాదాలను నివారించేందుకు యాజమాన్యం రక్షణ చర్యలు చేపట్టాలని, కార్మికుల ప్రాణాలను కాపాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖనిలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ మొదటి రోజు జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో తరచూ గని ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, వారి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కును కోల్పోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణిలో గని ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన రక్షణ చర్యలు యాజమాన్యం చేపట్టక పోవడం వల్ల కార్మికులు గని ప్రమాదాల్లో మరణిస్తున్నారని ఆరోపించారు. యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి కన్నా కార్మికుల ప్రాణాలు ముఖ్యం కాబట్టి గని ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన రక్షణ, భద్రతా చర్యలు చేపట్టి బొగ్గు ఉత్పత్తి చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించకుండా నిలిపివేసినందున, రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కంపెనీకి వచ్చిన లాభాలను ప్రకటించి జూన్ లో 35 శాతం వాటా చెల్లించాలని కోరారు. యూనియన్ బలోపేతానికి నాయకులు కృషి చేయాలని వారు కోరారు. సమావేశంలో కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాశ్, మిట్టపల్లి వెంకట స్వామి, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, శేషయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి రావు, వీరభద్రం, మడ్డి ఎల్లా గౌడ్ నాయకులు ముస్కె సమ్మయ్య, కే.స్వామి, ఆరేల్లి పోషం తో పాటు అన్ని బ్రాంచిల కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమక్క, సారక్కలను చంపిందే కాకతీయ రాజులు

చిహ్నంలో కాకతీయ రాజుల తోరణం కావాలా?

అమరవీరుల స్తూపం ఎందుకు వద్దు

కెసిఆర్, కెటిఆర్‌లను ప్రశ్నించిన బెల్లయ్య నాయక్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సమ్మక్క సారక్క లను చంపింది ఎవరు?, కాకతీయ రాజులు కాదా అని టిపిసిసి ఆదివాసీ సెల్ ఛైర్మన్ బెల్లయ్య నాయక్ ప్రశ్నించారు. కాకతీయ రాజుల తోరణం కావాలా? అని ప్రశ్నించారు. అమరవీరుల త్యాగం, అమరవీరుల స్తూపం ఎందుకు వద్దు అని ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో ఊరికో కోట ఉందని, ఊరికో చరిత్ర ఉందన్నారు. తెలంగాణ గేయాన్ని పదేండ్లుగా తటస్థం చేస్తే, కాంగ్రెస్ వచ్చాక, సిఎం రేవంత్ రెడ్డి అందే శ్రీని పిలిచి, మాట్లాడి, ప్రజల ఉద్యమ కారుల అభిప్రాయాలను అందించే ప్రయత్నం చేస్తుంటే కోడిగుడ్డు మీద ఈకలు పీకే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశపతి శ్రీనివాస్ లాంటి వాళ్లు మాట్లాడుతుంటే తెలంగాణ సమాజం సిగ్గు పడుతుందన్నారు. కెటిఆర్ ధర్నా చేశాడని, ఏం సాధించావని ధర్నా చేశావని ప్రశ్నించారు. ప్రభుతం చేస్తున్న పనుల్లో అడ్డంకులు సృష్టించడం మానుకోవాలని హితవు పలికారు.




## తెలంగాణ పోలీస్ వ్యవస్థను కించపరచడం తగదు

పరిగి ఎంఎల్‌ఎ రామ్మోహన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** బిజెపి నాయకులు ఫోన్ ట్యాపింగ్‌కి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం మీద నమ్మకం ఉంచకుండా సిబిఐ విచారణకు డిమాండ్ చేయడం వింతగా ఉందని పరిగి ఎంఎల్‌ఎ రామ్మోహన్ రెడ్డి విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసులు అంటే దేశంలో అత్యున్నత గౌరవం ఉందన్నారు. వాళ్ళు, అలాంటి వ్యవస్థను బిజెపి కించపరచడం సరైందికాదన్నారు. బిజెపి కెసిఆర్‌ను జైలుకు పంపిస్తామని చెప్పారు, ఎందుకు ఇంకా సిబిఐకి ఆదేశాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. నిజంగా బిజెపి, ఆరోపణల్లో నిజం ఉందనుకుంటే యాఫిల్ కంపెనీ పంపించిన ఎస్ఎంఎస్‌పై సిబిఐ విచారణ చేపట్టాలన్నారు. సిబిఐతో బిజెపి తమను తాము విచారించుకోవాలన్నారు. బిజెపి, బిఆర్ఎస్ బయటికి నటిస్తున్న లోపల కలిసున్నారన్నది ఎన్నికల్లోనే స్పష్టమైందన్నారు.

# మత రాజకీయాలు అంతరించక తప్పదు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు




**ప్రజాపక్షం/జఫర్‌ఘడ్ :** మత రాజకీయాలు అంతరించక తప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. కులం, మతం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలని చూసే పార్టీలకు కాలం చెల్లిందన్నారు. లౌకిక భారత దేశంలో మత రాజకీయాలు, మతోన్మాద శక్తులు అంతరించికతప్పదన్నారు. శుక్రవారం జఫర్ ఘడ్ మండల కేంద్రంలో జరుగుతున్న జనగామ జిల్లా పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు ముగిసాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ తరగతులలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ముగింపు సమావేశానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న అధ్యక్షతన వహించగా కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శిక్షణ తరగతులలో కూనంనేని మాట్లాడుతూ దేశంలో ప్రస్తుత పరిస్థితుల్లో వామపక్షాలు బలోపేతం కావాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రంలో పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు మేలు చేకూర్చేందుకే పని చేసిందని, పేదలు, మధ్య తరగతి వర్గాల ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. దళితుల, గిరిజనుల, మైనార్టీలపై బిజెపి హయాంలో దాడులు పెరిగాయని, చివరకు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థలను కూడా ధ్వంసం చేసే ప్రయత్నం చేశారన్నారు. కమ్యూనిస్టులు, లౌకిక శక్తులతోనే ప్రజాస్వామ్య, రాజ్యాంగ రక్షణ సాధ్యమన్నారు. లోక్‌సభ ఎన్నికలలో దేశ ప్రజలు బిజెపికి సరైన గుణపాఠం చెప్పబోతున్నారన్నారు. ప్రజల పక్షాన నిలిచేది ఎర్రజెండానని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి సిపిఐ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని కూనంనేని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి సమక్షంలో బుల్లె దూదయ్య, శగా యాదగిరి ఆధ్వర్యంలో 20 మంది వివిధ పార్టీల నాయకులు సిపిఐలో చేరారు. శిక్షణ తరగతులలో పార్టీ నాయకులు పాతూరి సుగుణమ్మ, ఆకుల శ్రీనివాస్, మంగళంపల్లి జనార్ధన్, బికెఎంయూ జిల్లా అధ్యక్షుడు గట్టుమల్లు, మండల కార్యదర్శి జువారి రమేష్, పెండ్యాల సమ్మయ్య, రాడపాక సత్తయ్య, ఎండి యాకూబ్, ఎండి జఫర్, కూరపాటి చంద్రమౌళి, మంద బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి




**పెద్దపల్లి ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కొత్తగూడెం ఎంఎల్‌ఎ, ఎఐటియుసి యూనియన్ గౌరవాధ్యక్షుడు కూనంనేని సాంబశివరావు కోరారు. శుక్రవారం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ మొదటి రోజు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. సింగరేణిలో తరచూ గని ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రమాదాలకు కారణాలు వెతికి ప్రమాదాలు జరగకుండా చూడాలని, కార్మికుల రక్షణ ధ్యేయంగా సింగరేణి యాజమాన్యాలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, కేంద్ర ఉపాధ్యక్షుడు ఎల్.ప్రకాష్, మిట్టపల్లి వెంకట స్వామి, మిర్యాల రంగయ్య, వైవిరావు, వీరభద్రం, ఎల్లాగౌడ, మస్క సమ్మయ్య, కె.స్వామి, ఆరెల్లి పోశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన చరిత్ర సిపిఐది

పార్టీ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి




**ప్రజాపక్షం/ఆదిలాబాద్/నిర్మల్ :** తెలంగాణ రాష్ట్రం కొరకు ఉద్యమించిన చరిత్ర సిపిఐకి దక్కుతుందని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు పోరాడింది సిపిఐ అన్నారు. తెలంగాణ సెంటిమెంట్‌తో పదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సిఎం కెసిఆర్, ఆయన కుటుంబసభ్యుల అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటి బయటపడడాన్ని ప్రజలు గమనిన్నారన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ముందుకు వెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్ 2న జిల్లా వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సిపిఐ శ్రేణులకు ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళినిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కుంటాల రాములు, ఎస్.అరుణ్‌కుమార్, బెజ్జంకి నర్సింగ్‌రావు, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు గైడం పుచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## రెండో ఎఎన్ఎంల శ్రమను ప్రభుత్వాలు గుర్తించాలి

సిపిఐ కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

ఉత్సాహంగా రెండో ఎఎన్ఎంల ప్రథమ మహాసభ




**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి :** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న రెండో ఎఎన్ఎంల శ్రమను, త్యాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి క్రమబద్ధీకరణ ప్రక్రియ చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషా, ఎఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎఐటియుసి అనుబంధ రెండో ఎఎన్ఎం అసోసియేషన్ భద్రాద్రి జిల్లా ప్రథమ మహాసభ ఎఐటియుసి జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో శుక్రవారం జరిగింది. సమావేశంలో వారు మాట్లాడుతూ 17 సంవత్సరాలుగా ద్వితీయ శ్రేణి ఎఎన్ఎంలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ఆరోగ్య సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమవుతున్నారన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించారని, అనేక మంది సిబ్బంది కరోనా బారిన పడి మృత్యువాతపడ్డారన్నారు. రెండో ఎఎన్ఎంలు తమను క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా పాలకులు పెడచెవిన పెడుతుందన్నారు. ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నారటి ప్రసాద్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలనే సుప్రీంకోర్టు సూచనను పాలకులు తుంగలో తొక్కి రెండో ఎఎన్ఎంలకు కనీస వేతనాలు చెల్లించకుండా వారి శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. వీరికి గుర్తింపు లేదన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్16లో రెండో ఎఎన్ఎంలను చేర్చి రెగ్యులర్ చేయాలని, సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన వంద శాతం గ్రాఫ్, శాలరీని అమలు చేయాలని, ప్రసూతి సెలవులు, టిఎడిఏ బిల్లులు, ఇతర బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే త్రిసభ్య కమిటీని సమావేశపరిచ్చి పనిభారం తగ్గించేందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, ఇందిర, సొందె కృష్ణవేణి, సత్యవాణి, కొమరం బాలనాగమ్మ, బానోతు పార్వతి, ప్రియాంక, ఇందిర, అరుణ, సారిక, పుష్ప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## నూతన మానవ సంబంధాలు ఆవిష్కరించబడాలి : హరగోపాల్




**ప్రజాపక్షం/నల్లగొండ :** నూతన మానవ సంబంధాలు ఆవిష్కరించబడాలని ప్రొఫెసర్ జి.హరగోపాల్ పేర్కొన్నారు. ప్రకృతికి మనిషికి సత్స సంబంధం ఉండాలని కారల్ మార్క్స్ బోధిస్తే, అందుకు విరుద్ధంగా మనిషి ప్రవర్తిస్తున్నాడని ఆయన అన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సోమయ్య, జిల్లా అధ్యక్షుడు ఎండి ఖుర్షీద్ మియా, పూర్వ రాష్ట్ర కౌన్సిలర్ జె.వెంకట్ రాములు ఉద్యోగ విరమణ సందర్భంగా స్థానిక ఎస్‌బిఆర్ ఫంక్షన్ హాలులో విద్యాసదస్సు అభినందన సభ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్క్స్ నేపథ్యంలో మనిషి సమాజం అనే అంశంపై నిర్వహించిన సదస్సులో హరగోపాల్ మాట్లాడుతూ నియో లిబరలిజం వచ్చి మనిషిని మరింత ధ్వంసం చేసిందని, మానవ సంబంధాలు అడుగంటి పోతున్నాయని, నేటి తరానికి కేవలం సాంకేతికత మాత్రమే తెలుసని. టెక్నాలజీ పెరిగిన కొద్దీ అంతర్గత ఆధారం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివాసి సమాజం ప్రకృతితో మమేకమై సొంత ఆస్తి లేకుండా జీవిస్తున్నారని, కానీ పెట్టుబడిదారీ సమాజం అందుకు విరుద్ధంగా జీవిస్తూ శ్రమ విభజన చేసి మనిషిలోని అనేక సృజనాత్మక శక్తులను సమాజానికి ఉపయోగపడకుండా నిరోధిస్తున్న సమాజమని, ఉత్పత్తి సంబంధాల్లో గొప్ప మార్పు రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ విద్యా విధానం 2020 పరిణామాలు అనే అంశంపై ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్ఈపి 2020లో భిన్నత్వ సంస్కృతిని ధ్వంసం చేసే ప్రయత్నం జరుగుతుందని, సహజీవనానికి, బహుళ త్వానికి అందులో చోటు లేదని అభిప్రాయపడ్డారు. నూతన విద్యా విధానంలో కరికులంలో మౌలికంగా మార్చాలనే ప్రయత్నం జరుగుతుందని, దేశ సాంస్కృతిక ఔన్నత్యాన్ని కీర్తించే పాఠ్యాంశాలు ఉండాలని ఎన్ఈపి సూచిస్తుందని, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అంటూ సాంస్కృతిక బహుళత్వం నిర్మూలించే ప్రయత్నం జరుగుతుందని అలాగే ప్రాచీన స్వర్ణ యుగం ఔన్నత్యం గురించి పాఠ్యాంశాల్లో చేర్చాలనేది సూచిస్తుందని ప్రాచీన కాలంలో స్వర్ణయుగం అనబడే ఆ కాలం మనుస్మృతి ఆధారంగా, కుల అసమానత్వాన్ని పెంచే అలాగే మహిళా అణిచివేత జరిగిన ప్రాచీన పరిపాలనలో జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఇఒ బొల్లారం బిక్షపతి, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు లింగారెడ్డి, డాక్టర్ ఎం.గంగాధర్, రఘుశంకర్‌రెడ్డి, పి.వెంకులు, ఎం.సత్తయ్య, ఆర్.లింగయ్య, బీవీ రావు, లక్ష్మి నరసింహారెడ్డి, ఎం.నాగయ్య, పి.ఏడుకొండలు, ఎడ్ల సైదులు, సుంకరి బిక్షంగౌడ్, కొంపెల్లి బిక్షపతి పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మేవారిపై కఠిన చర్యలు : జూలకంటి డిమాండ్



**ప్రజాపక్షం/సూర్యాపేట :** నకిలీ విత్తనాలు అమ్మే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అధికారులను కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని 11వ వార్డు వికాస్ బి ఫార్మసి కళాశాలలో నిర్వహించిన జిల్లా కార్యదర్శివర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతునందున రైతాంగానికి కావాల్సిన ఎరువులు, విత్తనాలు, క్రమి సంహారక మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి సంవత్సరం నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కల్తీ విత్తనాలు లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు ఫర్టిలైజర్స్ షాపులపై దాడులు నిర్వహించి అక్రమార్కులపై కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే రైతులకు రైతుబంధు నగదును ఖాతాలలో జమ చేయాలన్నారు. రైతులకు అన్ని రకాల విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను ప్రభుత్వం సబ్సిడీ ధరలకే అందించాలన్నారు. రైతురుణమాఫి చేసి రైతులను రుణవిముక్తి చేయాలని పాలకులను కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య, మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు కోలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపెల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంలో ప్రధాని మోదీ

**(మొదటి పేజీ తరువాయి)**

చేసింది. ధ్యాన ప్రక్రియలో భాగంగా శుక్రవారం సూర్యోదయాన సూర్యుడికి నీటితో అర్ఘ్యం సమర్పించారు. అనంతరం సూర్య నమస్కారం చేశారు. వివేకానంద స్మారక ప్రాంగణంలో ప్రధాని మోదీ కలియ తిరిగారు. చేతిలో జపమాల పట్టుకుని జపం చేసుకుంటూ అడుగులు వేశారు. ఆ తర్వాత మళ్లీ ధ్యాన మండపంలో కూర్చుని ధ్యానంలో నిమగ్నమయ్యారు. కాషాయ చొక్కా, శాలువా, ధోతీ ధరించి మెడిటేషన్ చేస్తున్నప్రధాని మోదీ చిత్రాలను బిజెపి పోస్టు చేసింది. మెడిటేషన్ సమయంలో ప్రధాని మోదీ కేవలం ద్రవాహారం మాత్రమే తీసుకుంటారు. కొబ్బరి నీళ్లు, ద్రాక్షరసం మాత్రమే తీసుకుంటారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార గడువు ముగిసిన వెంటనే పంజాబ్ నుంచి వెనుదిరిగిన ప్రధాని మోదీ గురువారం తమిళనాడులోని భగవతి అమ్మన్ ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఓ పడవలో బయలుదేరి సముద్రం మధ్యలో ఉన్న శిలాస్మారకాన్ని చేరుకొని రామకృష్ణ పరమహంస, మాతా శారదాదేవి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. వివేకానందుడి విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించాక ధ్యానం చేపట్టారు.

**2014, 2019లో అక్కడ!**

ప్రధాని మోదీ లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆధ్యాత్మిక పర్యటనలకు శ్రీకారం చుట్టటం 2014 నుంచి మొదలైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండునెలలు ఊపిరి సలపని షెడ్యూల్‌తో అలసిపోయిన ఆయన ధ్యానం చేయటం ద్వారా ఉపశమనం పొందుతుంటారు. 2014 ఎన్నికల అనంతరం తొలిసారి శివాజీకి చెందిన ప్రతాప్‌గఢ్ కోటలో గడిపారు. 2019 ఎన్నికల తర్వాత కేదార్‌నాథ్ ఆలయ గుహల్లో ధ్యానం చేశారు. ఇప్పుడు కన్యాకుమారిలోని స్వామి వివేకానంద శిలాస్మారకం వద్ద ధ్యానం చేపట్టారు.

## ఎందుకు పెట్టొద్దు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆంధ్ర అనే పదం మీద సెంటిమెంట్ రాజేసి వాడుకున్నది కెసిఆర్ కుటుంబ సభ్యులని దుయ్యబట్టారు. సోనియమ్మ తెలంగాణ ఇచ్చిన తర్వాత ఆ సెంటిమెంట్‌ను తమ స్వలాభం కోసం వాడుకొని, అన్నిటినీ మరిపించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానిదే మండిపడ్డారు. అమరవీరు వల్లే కదా తెలంగాణ వచ్చిందని ప్రశ్నించారు. నానా యాగీ ఎందుకు చేస్తున్నారన్నారు. కెసిఆర్ తాను ఏ త్యాగం చేయకుండా చేసినట్లు, నటించి తాను నానా యాగీ చేస్తున్నట్లు తమకు కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్ నాలుగు నెలలుగా చేస్తున్న ప్రతి కార్యక్రమం, వేస్తున్న ప్రతి అడుగు నిజమైన తెలంగాణ వాదులు కోరుకున్న దిశగా అడుగులు పడుతుంటే, కెసిఆర్ కుటుంబం హంగామా చేయాలని చూస్తుందన్నారు.

**కవులు, కళాకారుల ఆకాంక్షల మేరకే ముందుకు..**

కవులు కళాకారులు, ప్రజలు ఏ విధంగా కోరుకుంటున్నారో ఆ విధంగా ముందుకు వెళ్తామన్నారు. 100 కోట్లు వెచ్చించి, ఆ ఆకారంలో ఒక్క అమరవీరుడి పేరు అయిన చెక్కించారా? అని ప్రశ్నించారు. ఇక్కడ చాలా మంది అసువులు భాస్తున్నారని తెలంగాణ రాష్ట్రాన్ని సోనియగాంధీ ఇచ్చారన్నారు. 2014 నుండి మొన్నటి వరకు మీరు చేసిన ఘనత మీ ముందు పెడతామన్నారు. చిన జీయర్ స్వామిని కూర్చోబెట్టినప్పుడు ఏ సెంటిమెంట్ గుర్తురాలేదా, మాకు స్వాములు అంటే సమస్య లేదని, అందే శ్రీ రాసిన గీతాన్ని తెలంగాణ పాట, ఆనాడు మీరు ఎవరుతో పాడించారని ప్రశ్నించారు. రామకృష్ణ అనే ఆంధ్ర వ్యక్తితో పాడించలేదా అన్నారు. రెండేళ్ల కిందనే తాము ప్రకటించామని, ఒక మంచి సంగీతం సమకూర్చాలని కీరవాణిని సంప్రదీస్తే, తనకు తెలిసి కళకి, కళాకారుడికి ప్రాంతాలు ఉండవన్నారు. కీరవాణి ఎంపిక తమదికాదన్నారు. తమ ఆలోచన కాదని, అందే శ్రీ ఆలోచన అన్నారు.

**పెద్ద పెద్ద కాంట్రాక్టులు ఏవరికిచ్చారు..**

యాదగిరిగుట్టని యాదాద్రిగా మార్చి, ఆనందసాయి అనే వ్యక్తి ఆంధ్ర వాడు కాదా? ప్రశ్నించారు. అపుడు మీకు గుర్తుకు రాలేదా? అన్నారు. అపుడు మీరు బ్రాండ్ అంబాసడర్‌గా ఎవర్నీ నియమించారన్నారు. రకుల్ ప్రీత్ సింగ్, మంచు లక్ష్మి, పుల్లెల గోపిచంద్ వారిని మీరు నియమించినప్పుడు గుర్తు రాలేదా ? అన్నారు. ఆంధ్ర బిర్యానీ అంటే పనికి రాదని అన్న మీరు రోజా ఇంటికి వెళ్లి తిన్నపుడు గుర్తుకు రాలేదా? అన్నారు. పనికి రాని ప్రాజెక్ట్ కట్టి, ఆంధ్ర సిఎంని ఆహ్వానించినప్పుడు గుర్తుకు రాలేదా?, ఎందుకు ఆంధ్ర సిఎంను పిలిచారన్నారు. కీరవాణి విషయంలో ఆస్కార్ గెలిచినప్పుడు మీరిద్దరూ కెసిఆర్, కెటిఆర్ ట్విట్ చేయలేదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. శారద పీఠం భూములు తెలంగాణలో ఇచ్చినపుడు మీకు గుర్తుకు రాలేదా?, అసలు తెలంగాణ అనే పదాన్ని మీ పార్టీ నుండి తీసేశారు కదా? అన్నారు. అందుకే మిమ్మల్ని ప్రజల్ని తీసేశారని విమర్శించారు. పెద్ద పెద్ద కాంట్రాక్టులుఎ ఎవరికి ఇచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాలు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డిల ఆలోచనలు కాదన్నారు. ప్రజల నుండి వచ్చిన అకాంక్ష అన్నారు. చిహ్నాన్ని అందరితో చర్చించి ఏది మెజారిటీ ప్రజలు కోరుకుంటారో దాన్ని ఎంపిక చేస్తామని పునరుద్ఘాటించారు.

**రాచరిక చిహ్నాలు ఎందుకు : మల్లు రవి**

రాచరిక పాలన తొసివేసి, ప్రజా పాలన తీసుకొస్తామని 2023 ఎన్నికల కంటే ముందే టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ఒక అజెండా ప్రజల ముందు తెచ్చారన్నారు. అందులో భాగంగా రాచరిక చిహ్నాలను తీసేస్తాం అని అర్థం అన్నారు. ప్రజా పాలనలో భాగంగానే జయజయ హే తెలంగాణా పాటని అధికారిక గీతం చెయ్యటం అన్నారు. ప్రభుత్వం అంటేనే చిహ్నామన్నారు. అది ముఖ్యమైన ప్రజా చిహ్నాం అమరవీరుల త్యాగం అన్నారు. తెలంగాణ కోసం చనిపోయిన వాళ్లని చిహ్నంలో పెట్టాలని ప్రజా పాలన కోరుకుంటుందన్నారు. చరిత్ర తెలియని వాళ్ళు పాలనకు అనర్హులన్నారు. రేవంత్‌కి చరిత్ర తెలుసు కాబట్టే గొప్పగా వాళ్ళని కలుపుకొని పోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు కాదు ప్రభుత్వం కార్యక్రమాలు తెలంగాణని ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు చెప్పుకోవాల్సిన సమాయం అన్నారు.






Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com

## జిహెచ్‌ఎంసిలో కాంట్రాక్టర్ల సమ్మె విరమణ



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జిహెచ్‌ఎంసి కాంట్రాక్టర్లు సమ్మె విరమించారు. జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ జియాఉద్దీన్‌లతో సమావేశమైన అనంతరం ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. జూన్ చివరి వారంలోపు పెండింగ్‌లో ఉన్న బిల్లులన్ని చెల్లిస్తామని కమిషనర్ హామీనిచ్చారని జిహెచ్‌ఎంసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధానకార్యదర్శి సురేందర్‌సింగ్ తెలిపారు. శనివారం నుంచి యధావిధిగా పనులు ప్రారంభిస్తామని, టెండర్లలలో పాల్గొంటామని చెప్పారు.

## పుంజాల లక్ష్మీబాయికి భట్టి విక్రమార్క నివాళి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** మాజీ గవర్నర్ పుంజాల శివ శంకర్ సతీమణి లక్ష్మీ బాయి మృతి పట్ల తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శుక్రవారం శంషాబాద్ శివారులోని మామిడి పల్లి గ్రామంలోని లక్ష్మీ బాయి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మీ బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లక్ష్మీ బాయి కుమారుడు డాక్టర్ వినయ్‌కుమార్, కోడలు అలేఖ్యలను పరామర్శించారు.

## కమిషనర్‌కు సిపిఐ నాయకుల వినతి

**ప్రజాపక్షం/హయత్‌నగర్ :** జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిసి సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. కొత్తపేట ఫ్రూట్ మార్కెట్ ఆవరణలో ఫుట్ పాత్ ఆనుకొని సుమారు 300 కుటుంబాలు పండ్లు అమ్ముకుని జీవనం సాగిస్తున్నారని, ట్రాఫిక్ పోలీసులు జిహెచ్‌ఎంసి అధికారులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని, నాలుగు నెలలుగా వారి వ్యాపారాన్ని అడ్డుకుంటే జీవనోపాదిలేక రోడ్డునపడ్డారని, వారి కి అక్కడే వ్యాపారం చేసుకునే వెసులుబాటును ఇవ్వాలని కోరారు. లేని యెడల వారికి ప్రత్యామ్నాయం చూపించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ని కలిసి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి, ఎఐటియుసి నాయకులు మద్దిలేటి గారు జ్యోతి. చిన్నారి వినతిపత్రం అందజేశారు.

## ఉద్యోగం చేసే ప్రతిఒక్కరూ పదవీ విరమణ చేయాల్సిందే : పద్మశ్రీ



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరు పదవీ విరమణ చేయాలిసినదేనని రంగారెడ్డి జిల్లా పౌర సంబంధాల అధికారి పద్మశ్రీ అన్నారు. శుక్రవారం డిపిఆర్ఒ కార్యాలయ సిబ్బంది ఎ.నర్సిములు ఎ.వి.సూపర్ వైజర్ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఎ.నర్సిములును డిపిఆర్ఒ పద్మశ్రీ సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ పిఆర్ఒ బాలేశ్వరి,ఎపిఆర్ఒ మధుసూదన్,ఎవి సూపర్ వైజర్ ప్రసాద్, టైపిస్టులు దయానంద్, అజీజ్,రికార్డు అసిస్టెంట్ సురేష్ గౌడ్, డ్రైవర్ ఈశ్వర్, ఫోటోగ్రాఫర్ ప్రవీణ్‌కుమార్, నాలుగవ తరగతి సిబ్బంది ఫకీర్ చంద్,అనిత,హబీబా బేగం,షేక్ లియాకత్ అలీ పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధులు రాకుండా టీకాలు

**ప్రజాపక్షం/షాబాద్:** సీజన్ వ్యాధులు రాకుండా జీవాలకు తప్పని సరిగా రోగ నిరోదక టీకాలు వేయించాలని మండల పశు వైద్య అధికారిణి స్రవంతి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని కుమ్మరిగూడ, సర్దార్‌నగర్‌లో జీవాలకు రోగ నిరోదక టీకాలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పశు సంపదన కాపాడుకుంటే రైతులు అర్థికంగా రాణిస్తారని వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది బాల్‌రాజ్ ఉన్నారు.

## నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నాగపూర్ణ శ్రీనివాస్



**ప్రజాపక్షం/నార్సింగి:** నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. వైస్‌చైర్మన్‌గా విజయ్‌బాబు ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన మునిసిపల్ సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్డీవో వెంకటరెడ్డి, నార్సింగి మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి చైర్మన్ వైస్ చైర్మన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపి అనిల్ కుమార్ యాదవ్, తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ బోర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎంపీ రంజిత్ రెడ్డి, పీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, గండిపేట్ మండల అధ్యక్షుడు అశోక్ యాదవ్, శుభాకాంక్షలు తెలియజేశారు. కౌన్సిలర్లు జి శివారెడ్డి, అమరేందర్ రెడ్డి, ఉషారాణి, దుర్గేష్, లక్ష్మీ ప్రవళిక, నరేష్, యాదమ్మ, గోపాల సునీత, ఆదిత్య రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/యాచారం :** మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో 2000–01 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల కేంద్రంలోని సాయిశరణం గార్డేన్‌లో శుక్రవారం జరిగింది. పూర్వ విద్యార్థులు ఈ కార్యక్రమానికి హాజరైనారు. చిన్నప్పటి జ్ఞాపకాలను మిత్రులందరు నెమరు వేసుకున్నారు. ఏం చేస్తున్నారు... ఎవరెవరు ఎం పనులు చేస్తున్నారని మిత్రులతో పంచుకున్నారు. కుటుంబసభ్యుల నేపథ్యం గురించి పంచుకున్నారు. చిన్నప్పుడు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## మనస్తాపంతో ఆత్మహత్యలు సరికాదు

షాద్‌నగర్ ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** మనస్తాపాలతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం సరికాదని స్థానిక ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రైతు కాలనీలో నివాసం ఉంటున్న ఆర్‌ఎంపి వైద్యుడు బుచ్చయ్య కుమార్తె కీర్తి(25) ఫిజియోతెరఫీ వైద్య పరీక్షల్లో తప్పిందని మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఎ శంకర్ వారి ఇంటికి చేరుకొని ఆత్మహత్య చేసుకున్న కీర్తి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి మృతదేహానికి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మనవ జీవితంలో ఒత్తిళ్లు, మానసిక స్థితి గతులు వస్తుంటాయని, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగితేనే జీవితంలో విజయం సాధించేందుకు అవకాశాలు ఉంటాయన్నారు. మానసికంగా బాదపడుతున్న వారిని ఒంటరిగా ఉండనివ్వకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులారా తల్లిదండ్రుల గురించి ఆలోచించి భవిష్యత్‌ను ముందుకు సాగించాలని పేర్కొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు ట్యాంక్‌బండ్, పరేడ్‌గ్రౌండ్ ముస్తాబు





## 'అధిక వడ్డీ' కేసులో పోలీసు కస్టడీ కోరుతూ కోర్టులో పిటిషన్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** అధిక వడ్డీ ఆశ చూపి రూ.200 కోట్లతో బిచాణ ఎత్తివేసిన శ్రీప్రియాంక ఎంటర్ ప్రైజెస్ సంస్థ నిందితులను పోలీసు కస్టడీకి అప్పగించాలని కోరుతూ శుక్రవారం సిసిఎస్ ఎసిపి కె.ఎం.కిరణ్ కుమార్ నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో అపెక్స్ బ్యాంక్ జనరల్ మెనేజర్ వాణిబాలతోపాటు ఆమె భర్త మేక నేతాజి (సంస్థ డైరెక్టర్), కుమారుడు శ్రీహర్షలను సిసిఎస్ పోలీసులు అరెస్టు చేసి చంచల్‌గూడ జైలుకు తరలించిన విషయం తెలిసిందే.1985లో స్థాపించిన శ్రీప్రియాంక ఎంటర్ ప్రైజెస్ సంస్థ చిట్టీలు, డిపాజిట్లు సేకరించింది. ఈ సంస్థకు డైరెక్టర్లుగా నేతాజి, అతని కుమారుడు శ్రీహర్షలు ఉన్నారు. సుమారు 500కుపైగా ఖాతాదారులను వీరు నిండాముంచి నెలరోజుల క్రితం సంస్థను మూసివేసి బిచారణ ఎత్తివేశారు. ఖాతాదారులకు చెందిన సుమారు రూ.200 కోట్లు ఏమయ్యాయని సిసిఎస్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఖాతాదారుల డబ్బులతోనే వీరు జీడిమెట్లలో శ్రీప్రియాంక గ్రాప్‌టెక్ ప్రైయివేట్ లిమిటెడ్, గ్రాఫిక్ సిస్టమ్స్ ప్రైయివేట్ లిమిటెడ్ పేర్లపై రెండు సంస్థలను ఏర్పాటు చేసి ఆయా సంస్థలకు స్టేషనరీ మెటేరియల్, ప్రింటింగ్ ప్రెస్‌లకు ఇతర వస్తువులను సరఫరా చేసేవారు. డిపాజిట్‌దారుల సొత్తును రికరవీ చేసేందుకు సిసిఎస్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ముగ్గు రు నిందితులను ఐదు రోజు పోలీసు కస్టడీకి అప్పగించాలని కోర్టులో పిటిషన్ వేశారు. పోలీసు కస్టడీపై కోర్టులో శనివారం వాదనలు జరగనున్నాయి.

## ప్రజలకు సేవ చేయడం అదృష్టం





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సహచర ఇంజనీర్‌లకు అన్యాయం జరిగితే ప్రశ్నించే గొంతుకగా కిషన్ పనిచేశారని పలువురు ఇంజనీర్లు అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రభుత్వ శాఖల్లోని తెలంగాణకు చెందిన ఐఎఎస్ నుంచి ఆఫీస్ అసిస్టెంట్‌ల వరకు ఉద్యమ పథం వైపు వారిని కదిలించారని అన్నారు. సుదీర్ఘకాలం పాటు పబ్లిక్ హెల్త్ ఇంజనీర్‌గా జిహెచ్‌ఎంసిలో విధులు నిర్వహించిన కె.కిషన్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం పన్వర్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిషన్‌ను ఘనంగా సన్మానించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పి.కృష్ణ చైతన్య, దుర్గం కోటేశ్వర్ రావు పదవీ విరమణ చేశారు. వారిని కూడా సహచర ఇంజనీర్లు సత్కరించారు. ఈ కార్యక్రమానికి పిహెచ్, జిహెచ్‌ఎంసి ఇంజనీర్ ఇన్ చీఫ్ జియాఉద్దీన్, చీఫ్ ఇంజనీర్ దేవానంద్, రిటైర్డ్ ఈఎన్‌సి సురేష్ కుమార్, పలువురు ఎస్ఈ, ఈఈ, డిఈ, ఎఈలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదీర్ఘ కాలం జిహెచ్‌ఎంసిలో పనిచేసిన కిషన్ వివిధ హోదాల్లో సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్య మ సమయంలో ఇంజనీర్ జెఎసి ప్రధాన కార్యదర్శిగా అనేక చైతన్య కార్యక్రమాలకు రూపకల్పన చేశారన్నారు. జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయం కేంద్రంగా ఉద్యమాన్ని ఊరుతలుగించారని గుర్తు చేసుకున్నారు. ఎస్ఎన్‌డిపి లాంటి క్లిష్టమైన బాధ్యతలను సైతం సమర్థవంతంగా నిర్వహించి, విజయవంతంగా పనులు పూర్తి చేశారన్నారు. ఇంజనీర్లకు ఏదైన సమస్య ఎదురైతే అసోసియేషన్ ద్వారా పరిష్కరించేందుకు కృషి చేశారని అభినందించారు. కిషన్ మాట్లాడుతూ జిహెచ్‌ఎంసిలో పనిచేయడం తన అదృష్టం అన్నారు. జిహెచ్‌ఎంసి ఉద్యోగులంతా తన కుటుంబంలా మారారన్నారు. ఎస్ఆర్‌డిపి ప్రాజెక్టు రూపకల్పనలో పలుపంచుకోవడం తనకు ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. జిహెచ్‌ఎంసిలో పనిచేయడం ద్వారా ప్రజలకు నేరుగా సేవ చేసే అవకాశం లభించిందన్నారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ కోటేశ్వర్ రావు, టిపిహెచ్ అండ్ ఎంఈ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీపాద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, సభ్యులు వెంకట్ నాగేంధ్ర తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధతతో పనిచేస్తేనే సంస్థ అభివృద్ధి

ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనర్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ(టిజిఆర్‌టిసి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌ఆపరేషన్స్ టి.రఘునాథరావు, చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ ఆపరేషన్స్ పి.జీవన్ ప్రసాద్ శుక్రవారం పదవీ విరమణ పొందారు. మరో ఏడుగురు రిటైర్డ్ అయ్యారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఆర్‌టిసికి అనేక ఏళ్ల పాటు సేవలందించిన వారిని టిజిఆర్‌టిసి ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికింది. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో శుక్రవారం వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆర్‌టిసి మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వారందరినీ ఆయన శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సజ్జనర్ మాట్లాడుతూ రఘునాథరావు 1990 నుంచి 34 ఏళ్ల పాటు ఎపిఎస్ఆర్‌టిసి, టిఎస్ఆర్‌టిసిలో వివిధ హోదాల్లో పనిచేశారని గుర్తుచేశారు. చీఫ్ మెకానికల్‌ఇంజనీర్ గా దాదాపు 2 వేల కొత్త బస్సులను రోడ్డు మీదకు తీసుకురావడంలో ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. జీవన్ ప్రసాద్ ఆపరేషన్స్ విభాగంలో సమర్థవంతంగా పనిచేశారని మెచ్చుకున్నారు. ప్రజల వద్దకు ఆర్‌టిసి, విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ, ఛాలెంజ్ లను విజయవంతం చేయడంలో ఆయన పాత్ర ఉందన్నారు. అధికారులు, సిబ్బం ది నిబద్ధత, అకింతభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లనే సంస్థ ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నదన్నారు. కాగా పదవీ విరమణ పొందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కమర్షియల్ పి.నగేష్,బిఆర్‌సి మూర్తి (అకౌంట్స్ ఆఫీసర్), రవిందర్ రావు (ఏఎంఎఫ్), హరికిషన్ (సూపరింటెండెంట్), హఫీజ్ (సీనియర్ అసిస్టెంట్), కృష్ణ (రోటిన్ క్లర్క్), బాలిరెడ్డి (రికార్డు ట్రేసర్) లను కూడా సజ్జనర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సివోవో డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వజర్ విజయపుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## కవితను తప్పించేందుకే.. బిఎల్ సంతోష్‌పై కేసులు : లక్ష్మణ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తమ పార్టీ నేత బి,ఎల్. సంతోష్‌పై కెసిఆర్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టిందని, కవితను మద్యం కేసు నుంచి తప్పించేందుకే ఆయనపై కేసులు పెట్టారని బిజెపి నేత, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మ ణ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మ ణ్ మాట్లాడుతూ తాను కూడా ఫోన్ ట్యాపింగ్ బాధితుడినే అని ఎన్నికల సమయంలో చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు దర్యాప్తునకు మీనమేషాలు లెక్కిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు కెసిఆర్ అవినీతిపై కూడా రేవంత్ రెడ్డి మాట్లాడారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం ఫోన్ ట్యాపింగ్ సహా ఏ కేసుల్లోనూ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీతో కెసిఆర్ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారా? అని ప్రశ్నించారు. ట్యాపింగ్ కేసును సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. కెసిఆర్ తన హయాంలో నిఘా వ్యవస్థను దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఉపఎన్నికల్లో ఓటర్లను కొనుగోలు చేసేందుకు, ప్రత్యర్థులను దెబ్బకొట్టేందుకు ఫోన్ ట్యాపింగ్‌ను ఉపయోగించుకున్నారని ధ్వజమెత్తారు. టెలికం రెగ్యులేటరీ చట్టానికి భిన్నంగా, కేంద్రం అనుమతి లేకుండా గత ప్రభుత్వం కుట్ర చేసిందన్నారు. ఫోన్ ట్యాపింగ్ సహా వివిధ అక్రమ కేసుల్లో దోషులకు శిక్ష పడేవరకు బిజెపి రాజకీయ, న్యాయ పోరాటం చేస్తుందన్నారు.

## పొగాకు నిర్మూలిద్దాం..క్యాన్సర్‌ను అరికడుదాం



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** క్యాన్సర్‌కు కారణమైన పొగాకును నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫరూక్‌నగర్ మండలం చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జగదీశ్వర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ, తిరుమల కాలనీలో పొగాకు వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుండి పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ గణాంకాల ప్రకారం ప్రతి ఏడాది 8మిలియన్లకు పైగా క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారని గుర్తు చేశారు. క్యాన్సర్‌కు కారణమైన పొగాకును నిర్మూలించేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు వచ్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పొగాకుతో తయారు చేసే ఉత్పత్తులను నిషేదించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే మార్పు వస్తుందన్నారు. వాస్తవాలను గ్రహించి నిండు జీవితాన్ని రోగాల పాలు చేసుకోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ డాక్టర్ జె.శ్రీనివాసులు, డాక్టర్ కార్తీక్, డాక్టర్ సంధ్య, డాక్టర్ ప్రవీణ్, హెల్త్ సూపర్ వైజర్లు శ్రీరామ, చంద్రకళ, గౌస్, రవికుమార్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌లు రద్దు



**ప్రజాపక్షం/షాద్‌నగర్:** ఖరీఫ్ సీజన్‌లో పత్తి విత్తనాలు, ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే వారి లైసెన్స్‌లను రద్దు చేస్తామని ఫరూఖ్‌నగర్ మండల వ్యవసాయశాఖ అధికారి నిశాంత్‌కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎరువులు, విత్తనాలు విక్రయించే షాపులతోపాటు గోదాములను పోలీసుల సహకారంతో తనిఖీ చేయడంతోపాటు రైతులకు విక్రయించిన రషీదులను, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ నిశాంత్‌కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో అన్నదాతలకు పత్తి విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే సహించేది లేదని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండే విధంగా డీలర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్ణీత ధరలకు మాత్రమే విక్రయించేందుకు డీలర్లు కృషి చేయాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు ఎవరైనా విక్రయించినట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, వారిపై పిడియాక్ట్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డిటెక్టివ్ సిఐ రామిరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ ఆనంద్ సింగ్, వ్యవసాయ విస్తరణ అధికారి తేజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

# స్కూల్ యూనిఫామ్‌లు సకాలంలో అందించాలి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక





**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్‌లను సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. జిల్లాలో స్కూల్ యూనిఫామ్‌లను కుట్టే బాధ్యతలను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగించగా, మొయినాబాద్ మండలం చిలుకూరు గ్రామంలోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్నీ కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి కుట్టు కేంద్రంలో కొనసాగుతున్న యూనిఫామ్‌ల తయారీ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని జతల యూనిఫామ్‌లను సిద్ధం చేశారు, ఇంకా ఎన్ని జతలు కుట్టాల్సి ఉంది, క్లాత్ మెటీరియల్ అందుబాటులో ఉందా, ప్రతిరోజూ సగటున ఎన్ని యూనిఫామ్ లను తయారు చేస్తున్నారు. తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

### పాఠశాలలు పునః ప్రారంభంకు ముందే యూనిఫామ్‌లు...

పాఠశాలలు పునఃప్రారంభం కావడానికి ముందే యూనిఫామ్ లు ప్రభుత్వ పాఠశాలలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులన్లు కలెక్టర్ ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులందరికీ స్కూల్ యూనిఫామ్‌లు అందించేలా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థుల కొలతలకు అనుగుణంగా నాణ్యతతో కూడిన యూనిఫామ్‌లు కుట్టేలా పర్యవేక్షణ జరపాలని, నిర్దిష్ట గడువులోగా తయారీ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. యూనిఫామ్ ల తయారీకి సంబంధించిన ప్రగతి నివేదికలను తనకు రోజువారీగా అందించాలని సంబంధిత విద్యా శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు.

### ఏ ఒక్క రైతు నష్టపోవొద్దు

మొయినాబాద్ లోని ఎరువులు,విత్తన విక్రయ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ శశాంక శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ,రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు పూర్తిచేసి తనకు నివేదిక అందించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.స్టాక్ రిజిస్టర్,ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను,విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పి రేటు,బ్యాచ్ నెంబర్,గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు,విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను కలెక్టర్ పరిశీలించి, దుకాణదారులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి, మొయినాబాద్ తహసీల్దార్ గౌతం, సంబంధిత అధికారులు ఉన్నారు.



## నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు

### దుకాణదారులకు పోలీసుల హెచ్చరిక

**ప్రజాపక్షం/జడ్చర్ల :** ఫర్టిలైజర్ దుకాణాలలో నకిలీ విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జడ్చర్ల సిఐ ఆదిరెడ్డి, రూరల్ సిఐ నాగార్జున్ గౌడ్‌లు హెచ్చరించారు. శుక్రవారం నాడు జడ్చర్ల పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ని ఫర్టిలైజర్ దుకాణాలలో వారు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులను మోసం చేసే విధంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇటీవల కొన్ని ప్రాంతాలలో నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని ఈ మేరకు తనిఖీలు చేస్తున్నామని అన్నారు. ఇటీవల మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో తయారు చేస్తున్న నకిలీ పత్తి విత్తనాలను ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా కొందరు గ్రామీణ ప్రాంతాలలో నకిలీ పత్తి విత్తనాలు తయారు చేసి విక్రయిస్తున్నట్లు గుర్తించినట్టుగా తెలిపారు. ఎక్కడైనా రైతులకు అన్యాయం చేస్తే సహించేది లేదని దుకాణాలను సీజ్ చేస్తామని ఆయన పేర్కొన్నారు. తనిఖీ చేసిన వారిలో జడ్చర్ల పోలీసులు పాల్గొన్నారు.



## జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు పదవీ విరమణ

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** జిల్లాలో జిల్లా పంచాయితీ అధికారిగా పదవీ విరమణ చెందుతున్న బి.వెంకటేశ్వర్లు జిల్లాలో పని చేసిన కాలంలో మంచి సేవలు అందించారని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణ కేంద్రంలో కాళికాంబ కళ్యాణ మండపంలో జిల్లా పంచాయితీ అధికారిగా పదవీ విరమణ చేయుచున్న వెంకటేశ్వర్లుకు పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో డివిజనల్ పంచాయితీ అధికారిగా, జిల్లా పంచాయితీ అధికారిగా పది సంవత్సరంలు పూర్తి చేశారని, పంచాయితీ రాజ్ శాఖ లో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని ఎటువంటి ఆరోపణలు లేకుండా ప్రజలకు సేవలు అందించారని అభినందించారు. ఏ స్థాయిలో ఉన్న ఉద్యోగంలో నిరంతరం కష్టపడి పని చేసినప్పుడే సార్థకత ఉంటుందని అన్నారు. డిపిఓగా వేసవిలో మంచి నీటి ఎద్దడి పై ఆయన అందించిన సేవలను కలెక్టర్ గుర్తు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు దంపతులను జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్, అదనపు కలెక్టర్‌లు శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, జడ్పిసిఈఓ రాఘవేంద్ర రావు, జిల్లా అధికారులు, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.

## మత్స్యసహకార సంఘాల ఎన్నికల షెడ్యూల్ విడుదల

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహబూబ్‌నగర్ జిల్లాలోని ఎనిమిది (8) మత్స్యసహకార సంఘాలకు, ఒక కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు, ఒక గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాలకు రాష్ట్ర కోఆపరేటివ్ ఎలక్షన్ అథారిటీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారిణి, జాయింట్ రిజిస్ట్రార్ ఏ.పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. పైన పేర్కొన్న జూన్ 6వ తేదిన నుండి జూన్ 28వ తేదిలోపు ఎన్నిక పూర్తి చేయడానికి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు ఆమె తెలిపారు. వివిధ సహకార సంఘాలు ఎన్నికల ప్రతిపాదనలకు సంబంధించి విధి నిర్వహణలో ఉన్న సంఘపాలక వర్గాలు పర్సన్ ఇంచార్జి కమిటీలు అధికారిక పరిపాలకుడు అడహక్ కమిటీ సంఘానికి ఎన్నికలు జరిపించాలని కమిటీ యొక్క పదవి కాలం ముగియుటకు కనీసం 60 రోజుల ముందు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ కి ప్రతిపాదనలు సమర్పించవలెనని ఆమె తెలిపారు. ఇట్టి సహకార సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు సంబంధిత శాఖ ద్వారా గాని లేదా జిల్లా సహకార అధికారి ద్వారా గాని రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ తెలంగాణ, హైదరాబాద్ కి ప్రతిపాదనలు పంపవలసిందిగా ఈ ప్రకటనలో ఆమె పేర్కొన్నారు .

## 5, 6 తేదీల్లో సర్జికల్ క్యాంపు

**ప్రజాపక్షం/వంగూర్ :** అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఈనెల 5,6తేదిలలో అచ్చంపేట ఎంఎల్‌ఎ డాక్టర్‌వంశీకృష్ణ అమ్రాబాద్‌జడ్పిటిసి డాక్టర్ అనురాధ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి హెల్త్‌క్యాంపును విజయవంతం చేయాలని జడ్పిటిసి కెవిఎన్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేదప్రజలకు ఈసర్జికల్‌క్యాంపు గొప్పవరమని ఆయన పేర్కొన్నారు. వివిధ సమస్యలపై శస్త్రచికిత్స చేయించుకుంటున్న వారు ప్రభుత్వ ఆస్పత్రుల్లోపేరు నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు.




## విత్తన ఎరువుల డీలర్లు ప్రభుత్వ నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** విత్తన, ఎరువులడీలర్లు ప్రభుత్వ నియమాలు పాటించాలని జిల్లా వ్యవసాయఅధికారి చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యవసాయయంత్రాంగం నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో విత్తన, ఎరువులడీలర్లకు అవగాహన కార్యక్రమం పాలెంప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానంలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయఅధికారి, నలుగురు ఏడిఎలు, 20మండలాల వ్యవసాయ అధికారులు, జిల్లాలో ఉన్న 438మంది విత్తన ఎరువుల డీలర్లు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లువారికి వచ్చిన విత్తనాలు, ఎరువులు ఎప్పటికప్పుడు రిజిస్టర్లు, పిఓఎస్‌మెషిన్‌లో ఆప్‌డేట్ చేయాలన్నారు. లైసెన్స్‌పత్రం షాపులో అందరికి కనపడేటట్లు ప్రదర్శించాలన్నారు. స్టాక్‌బోర్డులో షాపులో ఉన్న విత్తనాలు, ఎరువులు, ధరలవివరాలు ఎప్పటికప్పుడు నమోదుచేయాలన్నారు. సీల్డ్‌ప్యాకెట్ల విత్తనాలు, ఎరువులు మాత్రమే విక్రయించాలన్నారు. విత్తనాలు,ఎరువులు ఎమ్మార్పీ ధరలకు మించి అమ్మరాదన్నారు. ఎరువుల అమ్మకాలు పిఓఎస్‌ద్వారానే జరగాలన్నారు. జిల్లాలో ఎక్కువ వర్షాలుపడిన తగినన్ని విత్తనాలు, ఎరువులు నిల్వ ఉన్నందున రైతులు ఆందోళచెందాల్సిన అవసరంలేదన్నారు. కొరత అనివచ్చే పుకార్లను రైతులు నమ్మవద్దని ఆయన తెలిపారు.

### వంద చెంచుకుటుంబాలు ఉపాధి పొందేలా

# షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం

### రాష్ట్రగిరిజన సంక్షేమ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్



**ప్రజాపక్షం/అచ్చంపేట :** నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలపరిధిలోని మన్ననూరు గ్రామంలో వందచెంచు కుటుంబాలకు సరిపడా షాపింగ్‌కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని రాష్ట్రగిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి డాక్టర్ ఎ.శరత్ అన్నారు. శుక్రవారం అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు పరిశీలించారు. షాపింగ్‌కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు. మ్యూజియంలో ఉన్న మరమ్మత్తులను చేపట్టేందుకు ప్రణాళికలు చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటకశాఖ షాపింగ్‌కాంప్లెక్స్ చేయనున్నట్లు తెలిపారు. శానిటరీ న్యాపిన్‌కేంద్రాన్ని పరిశీలించి కొత్తయంత్రాలు పంపించనున్నట్లు తెలిపారు. చెంచు మహిళలు తమ జీవనవిధానంగురించి వివరించగా యాంత్రీకకాలంలో శ్రమచేయడం తగదన్నారు. భద్రాచలంలో నడిచే న్యాపిన్‌కేంద్రం మాదిరిగానే యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మన్ననూరు ఐటిడిఎ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధితోపాటు పూర్తిస్థాయి హంగులతో పర్యాటకులకుమరింత ఆహ్లాదకరంగా పునరుద్దరణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనితో స్థానికచెంచు యువకులకు ఉపాధి లభించే ఏర్పాట్లుచేయాలన్నారు. ఐటిడిఎ కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారులను నియమించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని చెప్పారు. స్థానిక చెంచుగిరిజన ప్రజాప్రతినిధులు కలిసి పలు సమస్యలు వివరించారు. ఐటిడిఎ కార్యాలయానికి ప్రత్యేక భవనం కేటాయించాలని అధికారయంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనివారు కోరారు. సానుకూలంగా స్పందించి భద్రాచలం ఐటిడిఎ మాదిరిగా ఆధునాతన సౌకర్యాలతో చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం జాతీయరహదారివెంట షాపింగ్ కాంప్లెక్స్‌కోసం ఇంచార్జీ పిఓ ప్రతిపాదనలు పంపారని అందుకు సంబంధించిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెంచులక్ష్మి, టూరిజంహోటల్, ట్రైబల్‌మ్యూజియాన్ని పూర్తి హంగులతో చేపట్టే ఏర్పాట్లు చేస్తామన్నారు. చెంచు గురుకులపాఠశాల సమన్వయకర్త ఆర్‌సిఓ కార్యాలయం మహబూబ్‌నగర్ జిలాలకేంద్రంలో ఉండటంవలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలో ఉండేలా ఏర్పాట్లుచేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తామన్నారు. గురుకులాలు ఉండటం వలన టిటిజి గురుకులాల ఆర్‌సిఓ కార్యాలయాన్ని మన్ననూరు ఐటిడిఎ కార్యాలయానికి బదిలీచేస్తామన్నారు. పాఠశాలలో విద్యార్థులు నాణ్యమైన మంచినీరు అందించేందుకు ఆర్‌ఓ ప్లాంటుమంజూరుచేస్తున్నట్లు తెలిపారు. చెంచులకు ప్రతి ఏడాది విత్తనాలు, ఎరువులు సబ్సిడితో ప్రభుత్వంచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విత్తనాలు రైతులకు అందించాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఐటిడిఎ ఇంచార్జీపిఓ రోహిత్‌గోపిడి, డిటిడిఓ కమలాకర్‌రెడ్డి, ఐటిడిఎ ఏఓజాఫర్, జిసిసిమేనేజర్ సంతోష్, ఇంజనీరింగ్‌శాఖడిఇ వెంకటేశ్వరసింగ్ , సరిత పాల్గొన్నారు.

# సజావుగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణ

### జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ , ఓట్లలెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ సూచించారు. నెల్లికొండమార్కెట్‌యార్డులో జూన్4న చేపట్టనున్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపును పురస్కరించుకొని కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో రెండోవిడత శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇవిఎంల ఓట్ల లెక్కింపు ఎలా చేయాలి, పోస్టల్‌బ్యాలెట్ ఓట్లలెక్కింపును ఎలా చేపట్టాలి అనే అంశాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా శిక్షణ అందించారు. పలువురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్తపర్చిన సందేహాలను మాస్టర్‌ట్రైనర్లు నివృత్తిచేశారు. ఈసందర్భంగా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలవారిగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా అన్నిజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపుకోసం నాగర్‌కర్నూల్, అచ్చంపేట, గద్వాలవనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16టేబుళ్లు, కల్వకుర్తి కొల్లాపూర్ అల్లంపూర్ నియోజకవర్గాలకు 14చొప్పున ఏర్పాటు చేస్తున్నామని, పోస్టల్‌బ్యాలెట్ కౌంటింగ్‌కు ప్రత్యేకంగా 14టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బంది అన్నివిధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశంలేకుండా నిబంధనలును తూచతప్పకుండా పాటించాలని, పోస్టల్‌బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకుగల కారణాలను అభ్యర్థులు వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఇవిఎంలలో ఏదైన సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులువచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యథాతథంగా కొనసాగించాలని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లోను సెల్‌ఫోన్లు అనుమతించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈసమావేశంలో శిక్షణ నోడల్ అధికారి డిప్యూటి సిఎం గోపాల్‌నాయక్, ఎల్‌డిఎం కౌశల్‌కిశోర్‌పాండే పాల్గొన్నారు.



## కలెక్టర్ ఫర్టిలైజర్ దుకాణాల ఆకస్మిక తనిఖీ

**ప్రజాపక్షం/కొత్తకోట :** కొత్తకోట మండల కేంద్రంలోని మన గ్రోమోర్ ,కేంద్రంలోని అగ్రి రైతు సేవ కేంద్రం, జై కిసాన్ దుకాణాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల నిల్వలు, అమ్ముడు అయిన వాటి రికార్డులను పరిశీలించారు. ఎక్కువగా ఏ బ్రాండ్ విత్తనాలకు డిమాండ్ ఉందని అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో వర్షాకాలం పత్తి సాగుకు సరిపడా నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లాకు 14,350 పత్తి విత్తనాల పాకెట్స్ రాగా ఇప్పటి వరకు కేవలం 2,512 అమ్ముడయ్యాయని తెలిపారు. విత్తనాలకు సంబంధించి ఎక్కడైనా కొరత ఉంటే కలెక్టర్ కంట్రోల్ రూం హెల్ప్ లైన్ నంబర్ 08545 233525కి కాల్ చేయమని సూచించారు. కంట్రోల్ రూంలో స్టాక్ పోసిషన్ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలలని జిల్లా అధికారులకు సూచించారు. విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ఘటనలు చోటు చేసుకోకుండా మండలాల వారిగా తనిఖీ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇకపోతే ఫర్టిలైజర్స్‌కు సంబంధించి కూడా సరిపడా అందుబాటులో ఉన్నాయన్నారు.

## విత్తనాల అక్రమ రవాణా, నిలువల అడ్డుకట్టకు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు : ఎస్‌పి రక్షితమూర్తి



**ప్రజాపక్షం / వనపర్తి ప్రతినిధి :** విత్తనాల అక్రమ రవాణాలను, అక్రమ నిలువలను అడ్డుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తూ ఆకస్మిక తనిఖీల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కె. రక్షిత మూర్తి తెలిపారు. విత్తనాలు అక్రమ రవాణా జరగకుండా పట్టణంలోని విత్తన గోడౌన్‌లను పోలీసు, రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విత్తనాల అక్రమ నిలువలు జరగకుండా అడ్డుకోవడానికి రెవెన్యూ , పోలీస్ అధికారులచే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా విత్తన గోడౌన్స్ వద్ద అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నకిలీ విత్తనాల అడ్డుకట్టకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ నకిలీ విత్తన వ్యాప్తిని అడ్డుకుంటున్నట్లు తెలియజేశారు. ప్రజలు, రైతులు అక్రమ నిలువలపై, రవాణాపై నకిలీ విత్తన తయారీపై ఎటువంటి సమాచారాన్ని అయినా జిల్లా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

## బిఆర్‌ఎస్‌లో ఉద్యమకారులకు అన్యాయం



**ప్రజాపక్షం/వనపర్తి టౌన్ :** తెలంగాణ ప్రత్యేకత రాష్ట్రం సాధన ఉద్యమంలో సమయంలో జయ జయహే తెలంగాణ జనని జయకేతనం పాట జనాల్లోకి ఎంతో బలంగా వెళ్లిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదని మలిదశ ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు వాల్మీకి నేత మండ్ల దేవన్న నాయుడు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జయ జయహే తెలంగాణ జనని జయకేతనం పాటను రేవంత్ రెడ్డి క్యాబినెట్ రాష్ట్ర గీతంగా ఆమోదించిందని మలిదశ ఉద్యమకారుల తరపున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే తూడి మెగారెడ్డికి ప్రత్యేక ధన్యావాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఈ పాటను రాష్ట్ర గీతంగా ప్రకటిస్తామని గత బిఆర్‌ఎస్ చెప్పిన అది అమలు కాకపోవడంతో కాంగ్రెస్ సర్కార్ పాటను రాష్ట్ర గీతంగా ప్రకటించింది. జూన్ 2న జయ జయహే తెలంగాణ పాట సరికొత్తగా రాష్ట్ర ప్రజలకు వినిపించనున్నదని , ఉద్యమకారులకు , జర్నలిస్టులకు, మేధావులకు, కళాకారులకు , రాజకీయ నాయకులకు సన్మానం కార్యక్రమం చేయడం హర్షదగ్గ విషయమని అన్నారు.

## గిరిజన తండాలపై ఎక్సైజ్ దాడులు సరికాదు

### తెలంగాణ గిరిజన సంఘం



**ప్రజాపక్షం/పాన్‌గల్ :** గుడుంబా తయారు చేస్తున్నారని తాండాలలో గిరిజన కుటుంబాలను వేధించడం సరికాదని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాల్య నాయక్ అన్నారు. శుక్రవారం పాన్‌గల్ మండల పరిధిలోని తెల్లరాళ్లపల్లి తండాలో ఎక్సైజ్ అధికారులు గుడుంబా తయారు చేస్తున్నారని గిరిజన కుటుంబాల ఇళ్లలో దాడులు నిర్వహించారని, ఇంటికి తాళాలు ఉన్న పగలగొట్టి దాడులు చేయడం సరికాదన్నారు. తండాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు కుమారులు వలన వెళ్లడంతో ఇండ్ల దగ్గరనే అంటున్న వృద్దులు తాగడానికి ఒక సీసా పెట్టి తాగుతున్నారు. తప్ప అమ్ముకోవడానికి కాదన్నారు. గిరిజన తండాలలో చాలా వరకు గిరిజన కుఉటంబాలు సారా తయారీని మానుకున్నారని అన్నారు. గిరిజనులపై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించడం సరైన విధానం కాదని ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెద్ద గిరిజన తండా అయిన తెల్లరాళ్లపల్లి తండాలో 70 శాతం గిరిజనులు బ్రతుకు తెరువు లలేక వలస వెళ్లారని, ఏ ఇంటికి వెళ్లిన ఇంటికి తాళాలు ఉంటాయని ఆయన అన్నారు. గిరిజన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే సంపూర్ణంగా సారా తయారిని అరికట్టవచ్చు అని అన్నారు.

# కెసిఆర్‌తోనే తెలంగాణ సాధ్యమైంది

### మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**ప్రజాపక్షం / మహబూబ్‌నగర్ ప్రతినిధి :** కెసిఆర్‌తోనే తెలంగాణ సాధ్యమైందని ఆయన చేసిన పోరాటం వల్లే అన్ని పార్టీలు ముందు వచ్చి మద్దతు ఇచ్చారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసిఆర్‌ని తక్కువ చేసి చూపించాలనే ప్రయత్నం సరికాదని, తెచ్చుకున్న తెలంగాణను 10 సంవత్సరాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేసిఆర్ కృషి చేశారన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కేసిఆర్ పాలన సాగిందన్నారు. కేసిఆర్ పది ఏండ్లలో తెలంగాణను అభివృద్ధి , సంక్షేమంలో పరుగులు తీయించారని ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 2014 కంటే ముందు తెలంగాణ ఆ తర్వాత తెలంగాణను ఒకసారి ప్రజలు గమనించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్ , డిసిసిబి వైస్ చైర్మన్ వెంకటయ్య, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్‌లు గణేష్ , సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్ , రామకృష్ణ, పాల సతీష్ పాల్గొన్నారు.



## నాణ్యమైన విత్తనాలు వాడండి

**ప్రజాపక్షం/వెల్దండ :** రైతులు నాణ్యమైన విత్తనాలువాడి అధికలాభాలను పొందాలని వ్యవసాయ విస్తరణ అధికారులు సురేష్, గణేష్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని పెద్దాపూర్ గ్రామాలలో ప్రధానకూడలిలవద్ద రైతులకు పచ్చిరొట్ట ఎరువులవాడకం రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు 60శాతం సబ్సిడికి పిఎసిఎస్ ద్వారా(జీలుగా జనుముపిల్లిపెసర) సరఫరా చేస్తున్నట్లు, ఇవి వాడటంవల్ల భూసారాన్ని మెరుగుపరచ్చడంతోపాటు 40శాతం నత్రజని స్థిరీకరిస్తుందని అన్నారు. అదేవిధంగా విత్తనాల కొనుగోలు చేసేటప్పుడు రశీదులు తప్పనిసరి తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా గుర్తింపు పొందిన ఆర్థరైజ్‌డీలర్ షాపులోనే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు విషయంలో విత్తన ప్యాకెట్లపై ప్రభుత్వముద్రను, డేట్‌ఆఫ్‌ప్యాకింగ్‌డేట్‌ఆఫ్ మ్యానుఫ్యాక్చరింగ్ తప్పనిసరిగా చూసుకోవాలని సూచించారు. ఆయా షాపుల్లో మీరు కొనుగోలుచేసిన విత్తన ప్యాకెట్లబిల్ రశీదును తప్పనిసరిగా తీసుకొని పంటకాలంపూర్తయ్యే వరకు రైతులదగ్గర అందుబాటులో ఉంచుకోగలరని సూచించారు. గ్రామాలలో నకిలీ విత్తనాల అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే సంబంధిత వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని రైతులకు సూచించారు. రైతులుసాగుచేసినటువంటి ప్రతి పంటను ఆయావ్యవసాయ విస్తరణ అధికారిదగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు.

## కొల్లాపూర్ నూతన చైర్మన్‌గా మేకల రమ్య



**ప్రజాపక్షం/పెద్దకొత్తపల్లి :** కొల్లాపూర్ మున్సిపాలిటి కార్యాలయంలో శుక్రవారం 6వవార్డుకౌన్సిలర్ మేకల రమ్యనాగరాజును రాష్ట్ర ఎక్సైజ్‌టూరిజంశాఖమంత్రి జూపల్లికృష్ణారావు, ఎంఎల్‌సి కూచుకుళ్లదామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు కొల్లాపూర్ మున్సిపల్‌చైర్మన్‌గా మేకల రమ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనచైర్మన్ మేకలరమ్య మాట్లాడుతూ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో కొల్లాపూర్ మున్సిపాలిటి పట్టణ అభివృద్ధికి కృషిచేస్తానని మున్సిపాలిటి ప్రజలందరూ సహకరించాలన్నారు.

## గోపాల్‌రెడ్డి మరణం బాధాకరం



**ప్రజాపక్షం/మానవపాడు :** జోగులాంబ గద్వాల్ జిల్లా ఉండవెల్లి మండలం బొంకూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంకూర్ గోపాల్ రెడ్డి మరణం బిఆర్‌ఎస్ పార్టీకే కాదు తోటి నాయకులు అయినా మాకు మా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి కి ఎమ్మెల్యే విజయుడికి తీరని లోటుగా మారింది. మా స్నేహం ఒకే కుటుంబం వ్యక్తులు కాకపోయినా ఒకే కుటుంబ అన్న దమ్ములలాగా మంచి చెడు విషయాలపై చర్చించుకుని పార్టీ కార్యక్రమాలను చూసుకునే వారిమి అంటున్నా ఇదే పార్టీకి చెందినా జల్లాపురం గ్రామ సీనియర్ నాయకుడు లక్కిరెడ్డి కర్ణసింహారెడ్డి తన కన్నీటి బాధతో చెప్పడం జరిగింది. ఈయన తన గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు అందించిన వ్యక్తి ఒక వైపు తన కుటుంబ బాధ్యతలు మోస్తూ మరొక్క వైపు ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మాట తూచ తప్పకుండా పార్టీ బాధ్యతలు చూసుకున్న వ్యక్తి ఈయన సేవలు మరవలేనివి. ఈయన హఠాత్ మరణం అందరినీ భయాందోళనకి గురిచేసింది. మీ యొక్క మంచితనం మా అందరి హృదయంలో చీరస్థాయిగా నిలిచిపోతుంది.

## రోడ్డుప్రమాదంలో ఒకరికి గాయాలు

**ప్రజాపక్షం/వెల్దండ :** మండలకేంద్రంలో మధ్యాహ్నం రోడ్డు ప్రమాదానికి గురై చెరుకూరు గ్రామానికిచెందిన రమేష్ తీవ్రంగా గాయపడ్డారు. కల్వకుర్తి నుంచి బైక్‌పై వెల్దండవైపు వస్తుండగా మార్గమధ్యలోకారు బైక్‌ఢీకొట్టింది. ఈఘటనలో రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు.



## ఘనంగా పొగాకు వ్యతిరేక దినోత్సవం

**ప్రజాపక్షం / వీపనగండ్ల :** ప్రపంచ పోగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పోగాకు దూరంగా ఉండాలంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా వైద్యాధికారులు డా. శబరి, డా. లక్ష్మీ నారాయణలు మాట్లాడుతూ పోగాకు నమ్మడం వల్ల ఆరోగ్యం పాడవటమే కాక పర్యావరణాన్ని అన్ని విధాలుగా పాడు చేస్తుందన్నారు. పొగాకు, సిగరేట్ , బీడీ , గుట్కా వాటి వల్ల ఊపిరితిత్తులు, స్వరపేటిక, నోరు, అన్నవాహిక, గొంతు, మూత్ర పిండాలు, మూత్రాషాయం వంటి అనేక రకాల క్యాన్సర్ వ్యాధులకు ప్రధాన కారణవుతాయని అన్నారు. పొగాకు వినియోగం దూమపానం వల్ల ఆరోగ్యాన్ని అన్ని రకాలుగా పాడు చేస్తుందని ప్రతి ఒక్కరు పొగాకును ఉపయోగించే వాటికి దూరంగా ఉండాలని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎద్యుకేటెడ్ కేశవులు, కంప్యూటర్ ఆపరేటర్ రాఘవేంద్ర, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. పొగాకు వినియోగం ఆరోగ్యానికి హనికరమని, పొగాకు వినియోగం మానుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి డా. వినీల హెల్త్ సూపర్ వైజర్ సూర్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ , ఏఎన్‌ఎం వెంకటమ్మ, వెంకటనరసమ్మ, ఆశ కార్యకర్తలు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీకాంత్ యాదవ్ తల్లిదండ్రులకు సూర్యప్రకాశ్ పరామర్శ

**ప్రజాపక్షం/అడ్డాకుల :** అడ్డాకుల మండలం బలీదుపల్లి గ్రామంకు చెందిన శ్రీకాంత్ యాదవ్ గత నెల 24వ తేదిన శ్రీ మల్లిఖార్జున వైన్స్ యాజమాన్యం దాడి కారణంగా మరణించడం జరిగింది. అందులో భాగంగా బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు సూర్యప్రకాశ్, బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు సాగర్, సీనియర్ జర్నలిస్టు రమణ, సత్యంసాగర్, శ్రీకాంత్ యాదవ్, తల్లిదండ్రులను వారి నివాసంలో కలిసి పరామర్శించారు. నిందితులకు శిక్షపడేవరకు శ్రీకాంత్ యాదవ్ తల్లిదండ్రులకు అండగా ఉంటామని వారు భరోసా ఇవ్వడం జరిగింది.

ప్రజాపక్షం
మహానగరి
మేడ్చల్ మల్కాజ్‌గిరి — వికారాబాద్
మహబూబ్‌నగర్ | శనివారం | 01 జూన్ 2024 | 11

## పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రం పరిశీలన

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** మేడ్చల్ జిల్లా కీసర మండలం బోగారంలోని హోలీమేరీ కళాశాలలో పార్లమెంట్ నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్లైన మేడ్చల్ మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతమ్ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ వెంట కుషాయిగూడ ఏసిపి మహేష్‌గౌడ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డితో కలిసి ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతి కౌంటింగ్ సెంటర్‌లో సిసి కెమెరాలు, బారి కేడింగ్, కరెంట్, ఇంటర్‌నెట్, మౌలిక వసతులు ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్‌రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రాజేశ్వర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## అతి ఖరీదైన తొమ్మిది సెల్‌ఫోన్లు స్వాధీనం

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ లోకమ సెల్ ఫోన్‌లను పోగొట్టుకొని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసిన 9మంది సెల్ ఫోన్‌లను సిఇఐఆర్ ద్వారా స్వాధీనం చేసుకున్నామని శుక్రవారం సిఐ నాగరాజు తెలిపారు. బాధితులకు అప్పగించామన్నారు. సిఐ మాట్లాడుతూ సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు భయపడాల్సిన పనిలేదన్నారు. సిఇఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకొని తాము పోగొట్టుకున్న సెల్ ఫోన్ వివరాలను పోర్టల్ నందు నమోదు చేయాలన్నారు. ఆ తర్వాత సంబంధిత ప్రాంత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అలా ఫిర్యాదు చేసిన వారిలో తొమ్మిది మంది సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. శుక్రవారం వాటిని బాధితులకు అప్పగించామన్నారు. వీటి విలువ సుమారు రూ 2,05,000 ఉంటుందని అన్నారు.సెల్ ఫోన్ లను పోగొట్టుకుంటే పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అందరూ సహకరించాలన్నారు.

## నవీన ఆదర్శ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం / కొడంగల్ :** ఎస్ఎంఎస్ జాతీయ ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో నవీన ఆదర్శ కాన్వెంట్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చడం జరిగిందని ఆ పాఠశాల ప్రిన్సిపల్ నరేష్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవలే జరిగిన రాష్ట్ర స్థాయి పరీక్ష పోటీలలో కొడంగల్ నవీన ఆదర్శ పాఠశాలకు చెందిన పదవ తరగతి కె.రాజు రాష్ట్ర స్థాయిలో ఏనిమిదవ ర్యాంకు సాధించడం జరిగిందన్నారు. వీరితో పాటు జోనల్ ర్యాంకులు సాధించిన 10వ తరగతి శివరాం, 9వ తరగతి సాయిశ్రీ, 8వ తరగతి రుచిత, 6వ తరగతి బీ.ఎం.జర్ సాహితి, 5వ తరగతి దీపికలు బహుమతులు సాధించడం జరిగిందన్నారు. వీరితో పాటు పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించి గురుకుల కళాశాలకు ఎంపిక అయిన చరణ్‌తేజ్, రాకేష్, అజయ్‌లకు పాఠశాల ఫౌండర్ వెంకటయ్యమదిరాజ్, వైస్ ప్రిన్సిపల్ సంతోష్‌లతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించారు. పోటీ పరీక్షలలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు త్వరలో సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబానికి చేయూత



**ప్రజాపక్షం / కొడంగల్ :** ఇటీవలే గుండే పోటుతో మృతి చెందిన జర్నలిస్టు వెంకటయ్య కుటుంబానికి కొడంగల్ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ జర్నలిస్టులు ఆర్థిక చేయుతనందించి కుటుంబానికి అండగా ఉంటామని టీయుడబ్లుజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీనియర్ జర్నలిస్టు ఎల్.శ్రీకిషన్ రావు అన్నారు. శుక్రవారం బోంరాస్‌పేట మండలంలోని దివంగత జర్నలిస్టు వెంకటయ్య భార్య వెంకటమ్మకు ఆర్థిక చేయుతనందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు మనలో ఒకడిగా ఉండి నిత్యం ప్రజా సమస్యలపై వార్తా కథనాలకు అందిస్తు తన జీవితంలో చెరగని ముద్రను సంపాదించుకున్న వెంకటయ్య ఈ రోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాదకరమన్నారు. వెంకటయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉండి అదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ పాత్రికేయులు కత్తి ప్రభాకర్, నర్సిములు, శ్రీనివాస్, అనంతప్రసాద్, పృధ్వీరాజ్, పకిరప్ప, కానుకుర్తి రమేష్, బోంకూర్ నరేష్‌కుమార్, గోపాల్, అవుల శ్రీకాంత్, ఆనంద్‌రాజ్, రాఘవేందర్‌లతో పాటు తదితరులున్నారు.

## వేంకటేశ్వర ఆలయంలో పూజలు



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలోని అతి పురాతణమైన శివ, విష్ణు ఆలయాల్లో శుక్రవారం వార్షిక బ్రహ్మోత్సవాల్లో బాగంగా వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుప్రబాత సేవతో స్వామి వారిని మేల్కోలిపిన అనంతరం గోపూజ, విఘ్నేశ్వపూజ, పుణ్యాహవనం, ధ్వజారోహనం, మంతపారాధాన, నాదస్వర గోష్టి, స్వామి వార్లకు అభిషేకం, ప్రత్యేక పూలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఉదయం నుంచే వేద పండితులు మంత్రోచ్చరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి వెళ్లి స్వామి వారిని దర్శించుకుని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పొగాకు వ్యతిరేక దినోత్సవంపై ర్యాలీ



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** శామీర్‌పేట మండల కేంద్రంలోని సమాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవం సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ ఆద్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. పొగాకు దాని పర్యావసనాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. ప్రాణాంతకమైన క్యాన్సర్, గుండె జబ్బులు, ఊపిరితిత్తులు పాడైపోవడం లాంటివి పోగాకు వలనే సంభవిస్తాయని డాక్టర్‌లు తెలిపారు. డాక్టర్లు రవీందర్‌బాబు, ఎంపిహెచ్‌వో రాకేష్‌సింగ్, సంగీత, సృజన, ఎఎన్ఎంలు, ఆశాలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అడ్డగోలుగా ఫీజు వసూలు చేస్తే చర్యలు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** కార్పొరేట్ కళాశాలలు,టెక్నో స్కూళ్లలో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తే చర్యలు తప్పవని ఉప్పల్ ఎంఎల్ఎ బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఇసీఐఎల్ ప్రాంతంలోని నారాయణ,శ్రీచైతన్య కాలేజీ,టెక్నో స్కూళ్లలో విద్యార్థుల నుండి అడ్డగోలుగా ఫీజులను వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులు తల్లి దండ్రులతో కలిసి ప్రిన్సిపాల్‌కు సమస్యలను వివరించారు.ఎంఎల్ఎ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలు స్కూళ్ల యాజమాన్యాల దోపిడిపై జిల్లా కలెక్టర్,విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్తాని స్పష్టం చేశారు.కార్పొరేట్ స్కూల్,కాలేజీలలో పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే చదువుతున్నారని ఆయన గుర్తు చేశారు.ట్యూషన్ ఫీజులంటూ పుస్తకాలు,షూస్,కంప్యూటర్ ఫీజులలో రాయితీ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నేమూరి మహేష్‌గౌడ్,కాసం మహిపాల్‌రెడ్డి,నవీన్‌గౌడ్,ఎంపల్లి పద్మారెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,జంపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడలో ప్రభుత్వ మెడికల్ కాలేజ్

## కళాశాల ఏర్పాటుపై హర్షాతిరేకం

**ప్రజాపక్షం/చర్లపల్లి:** మేడ్చల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను కుషాయిగూడ జిల్లా కోర్టు సముదాయం పక్కన ఏర్పాటు చేయడం హర్షనీయమని స్థానికులు అన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మంజూరైన మేడ్చల్ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను శాశ్వత భవనం నిర్మాణ పనులు పూర్తికానందున తత్కాలికంగా కుషాయిగూడలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్న ఈ భవనంలో గతంలో రత్న జూనియర్ కాలేజీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అందరూ సహకరించాలని కోరారు.

# నాణ్యమైన విత్తనాలే శ్రేష్ఠం

కలెక్టర్ నారాయణరెడ్డి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లాలో రైతులకు కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని రైతులను మోసం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎరువుల విత్తనాలు అమ్మే ఫర్టిలైజర్ షాప్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో వ్యవసాయ శాఖ ,పోలీస్ శాఖ ,రెవెన్యూ శాఖ ,విత్తన ఎరువుల డీలర్లు సమన్వయంతో పనిచేస్తున్నారు. ,నకిలీ కల్తీ విత్తనాల సరఫరా జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా లో 2లక్షల 63 వేల హెక్టర్లలో పత్తి సాగు చేయబడుతుందని ,5లక్షల 42వేలనిదువిత్తనప్యాకెట్లుఅందుబాటులో ఉందామని ,ఎలాం టి కొరత లేదని ,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎప్పటికపుడు స్టాక్ రిజిస్టార్ విధిగా నమోదు చేయాలన్నారు. ప్రతి ఎరువులు విత్తనాలు ,పురుగుమందుల దుకాణాదారులు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని పేర్కొన్నారు. జిల్లా వ్యవసాయాధికారి గోపాల్, ఏ.ఓ జ్యోతి, అధికారులు, తదితరులుపాల్గోన్నారు.

**గ్రూప్ 1పరీక్షకు ఏర్పాట్లు**

ఈ నెల 9న నిర్వహించే గ్రూప్ 1 ప్రిలిమరీ పరీక్షలకు చర్యలు తదితర వాటిపై సమావేశం నిర్వహించారు. కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షను 13 కేంద్రాల్లో 5468 మంది అభ్యర్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. వికారాబాద్‌లో 7, తాండూర్‌లో 4, పరిగిలో 2 కేంద్రాలలో పరీక్ష జరగనున్నట్టు వివరించారు. అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు ఎస్పీ రవీందర్‌రెడ్డి, గ్రూప్1 రీజినల్ కోఆర్డినేటర్ రాజేష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళంకు చెందిన వీర వర్ధన్ (33) బాచుపల్లి గ్రామం, కౌసల్య కాలనీలోని ఎస్ఎస్‌కె అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్నాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తాడు. ఇతనికి భార్య, ఓ కొడుకు ఉన్నారు. వీర వర్ధన్ భార్య ప్రసవానికి పుట్టింటికి వెళ్లింది. కొంతకాలంగా ఒంటరిగా ఉంటున్న వీర వర్ధన్‌కి ఆర్థిక సమస్యలతో నిత్యం సతమతమవుతున్నాడు. సమస్యలు తాళలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుండి నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవ ఉత్సవాలు

**ప్రజాపక్షం/కోట్‌పల్లి :** కోట్‌పల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ దేవాలయ వార్సికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఉదయం 8.30 గంటలకు అమ్మ వారి అభిషేకం, మద్యాహ్నం 2 గంటలకు అన్నప్రసన్నం, 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు బుగ్గాపూర్, అన్నసాగర్, లింగంపల్లి భజన మండలి సభ్యుల భజన కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, మద్యాహ్నం 2 గంటలకు అమ్మవారికి భోనాలతో నేవైద్యాన్ని సమర్పించడం జరుగుతుందని అన్నారు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించామన్నారు.

## పొగాకు మహమ్మారి పెద్ద వ్యాధి

–జిల్లా వైద్యాధికారి డాక్టర్ రఘునాధస్వామి

**ప్రజాపక్షం/మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** పోగాకు మహమ్మారి అతి పెద్ద వ్యాధి అయినప్పటికి నివారించదగిందని ప్రపంచ పోగాకు వ్యతిరేఖ దినోత్సవం సందర్బంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లావైద్యాధికారి రఘునాధస్వామిఅన్నారు. శుక్రవారం ఉప్పల్‌లో ప్రపంచ పోగాకు వ్యతిరేఖ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోగాకు వాడకం వలన కలిగే దుష్పరిమాణాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. పోగాకు ఉత్పత్తులను ఉపయోగించకుండా తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు పరిచయస్తులను ప్రోత్సహిస్తామని, పోగాకు ప్రభావాల నుండి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రతిజ్ఞ చేశారు. పోగాకు ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని, పోగాకు ఊపిరితిత్తులు క్యాన్సర్, గుండె జబ్బులు, మరియు శ్వాసకోశ వ్యాదులకు మాత్రమే కాకుండా పోగత్రాగని వ్యక్తులకు కూడా పోగ తాగే ప్రమాదాన్ని కల్గిస్తుందన్నారు.

## ఎరువులు, విత్తనాలపై అవగాహన తప్పనిసరి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని నారాయణపూర్ రైతువేదిక్లో వికారాబాద్ డివిజన్ అధికారి వినోత్‌కుమార్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని విత్తన పురుగుల ,ఎరువుల లైసన్స్ వ్యాపారస్తులకు వానాకాలం 2024 సీజన్ మొదలవుతున్నదున విత్తనాలు, ఎరువులు , పురుగుమందులు అమ్మేటప్పుడు పాటించవలసిన విషయలను రైతులకు తెలియజేయలని అన్నారు. ఈ సందర్భంగా ఎడి స్వరుప మాట్లాడుతూ , పకిలీ విత్తనాల నివరణకు అందరూ కలిసికట్టుగా పని చేసి నకిలీ విత్తనాలను గ్రామలలోకి రాకుడా నివారించలని తెలిపారు. రైతులు ఒకటే రకం విత్తనం కాకుండా పత్తి విత్తనాలు అన్ని బిజి 2 రకాలు అన్ని ఎక్కువ దిగుడి ఇచ్చే రకాల వావున రైతులు ఇన్ని రకాల తీసుకోని దిగుబడి పొందవచ్చని తెలియజేశారు. డీలర్లు ఎవరైన విత్తనాలు అమ్మెతే బిల్లు తప్పనిసారిగా ఇవ్వలేను ,పత్తి ప్యాకెట్లు విత్తనాలు అమ్మేతే వివరాలు బిల్లు తప్పనిసారిగా వరి రిజిస్టర్‌లో వ్రాసుకోవలని ,ప్రభుత్వం అనుమతించిన విత్తనాలను మత్రమే రైతులకు అమ్మలి తెలిపారు. ఈ కార్యక్రమనికి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఎడిఎ స్వరూప వికారాబాద్ సిఐ నాగరాజు వివిధ మండల ఎఓలు అనిల్‌కుమార్ రైతులు తదితరులు పాల్గోన్నారు.

## అంకితభావంతో పనిచేస్తేనే సంతృప్తి



**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో పదవి విరమణ పొందిన జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి పి.సునిల్‌కుమార్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులకు జిల్లా యంత్రాంగం ,వివిధ శాఖ అధికారులు ఘనంగా అత్మీయ విడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ సర్వీస్‌లో అధికారులు నిజాయతీ ,పారదర్శకతతో పని చేయాలన్నారు. వృత్తిరీత్యా సంతోషాన్ని మిగల్చాలి తప్పా తలవంచుకునే విధంగా అధికారులు ఉండకూడదని ఆయన హితవు పలికారు. ,పదవి విరమణ పొందిన అధికారులు తమ పదవి విరమణ పొందిన అధికారులు తమ జీవితంన్ని ఆయురారోగ్యాలతో ,సంతష జివితంన్ని గడపాలని అన్నారు. ఇద్దరు అధికారులు తమకు అప్పచెప్పిన పనులను సమర్ధవంతంగా నిర్వహించారని కలెక్టర్ కొనియాడారు. ఇద్దరి అధికారులను జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు యంత్రాంగం ,వివిధ శాఖల అధికారులు జ్ఞాపకలు అందజేవారు. ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ , మల్లేశం , ఉమేష్ , గోపాల్ , బుమొజేష్ , హన్మంతురావు తదితరులు పాల్గోన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

జిల్లా వైద్యాధికారి రఘునాధస్వామి



**ప్రజాపక్షం/ మేడ్చల్ జిల్లా ప్రతినిధి :** అనుమతులు లేకుండా ఆస్పత్రులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ మల్కాజ్‌గిరి వైద్యాధికారి డాక్టర్ రఘునాధస్వామి హెచ్చరించారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా రామంతపూర్‌లోని శ్రీ సాయి క్లినిక్‌ను ఏలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తుండటంతో ఆకస్మికంగా తనికీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ యాజమన్య ం అర్హత కలిగిన వైద్యులు సిబ్బంది లేకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ఆస్పత్రిని నడిపిస్తున్నారని ఇది ప్రజలకు నష్టం కలిగిస్తుందన్నారు. ఈ క్లినిక్‌లు చట్ట విరుద్ధంగా అర్హత కలిగిన వైద్యులచే నమోదు లేకుండా చిన్న చిన్న శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నాయన్నారు. అనుమతులు లేకుండా వైద్య నిపుణులుగా ప్రాక్టిస్ చేసి ప్రచారం చేసుకుంటున్నారని గమనించారు. డిఎంహెచ్‌వో బృందం, పోలీసులు,రెవెన్యూ శాఖ అధికారుల సమక్షంలో ప్రజారోగ్యాన్ని శ్రేయస్సు దృష్టిలో పెట్టుకుని క్లినిక్‌ను సీజ్ చేయడం జరిగిందన్నారు. శ్రీసాయి క్లినిక్‌ని ఎ సురేష్ ఎంబిబిఎస్ అర్హతలు లేకుండా క్లినిక్‌ను నడుపుతున్నాడని తెలిపారు. ఉపవైద్యాధికారి నారాయణరావు, వెంకట్‌రెడ్డి నగర్ వైద్యాధికారిణి మంజుల, డాక్టర్ వైశాలి, శ్రీనివాస్, రెవెన్యూ, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్కిడ్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**ప్రజాపక్షం/దుండిగల్:** ఆర్కిడ్ ఇంటర్నేషనల్ స్కూల్ గో కాస్మో యువర్ టికెట్ టూ స్పెస్ పేరుతో శుక్రవారం కె12 ఎడ్యుకేషనల్ చైన్ ను లాంచ్ చేశారు. అనంతరం గో కాస్మో అస్ట్రోనోమీ ఫయిర్ ను నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే స్పెసెల్ ఈవెంట్ లో వివిధ ప్రాంతాలనుండి విద్యార్థుల తో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. బాచుపల్లి క్యాంపస్ లో జరిగే ఈవెంట్ కు ముఖ్య అతిథిగా ఆర్కిడ్ ద ఇంటర్నేషనల్ స్కూల్ వైస్ ప్రెసిడెంట్ అన్నా మారియా నోరొన్హా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గో కాస్మో వంటి స్పెస్ ఎక్స్ప్లోరేషన్ ఫయిర్ లలో పొందవలసిన ఎక్స్పోజర్ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులకు చిన్నతనం నుండే ఖగోళం లో జరిగే అద్భుతాలను ఆవిష్కరిస్తూ వారికి అవగాహన కల్పించడమే ముఖ్య ఉదేశ్యం అన్నారు. తమ పాటశాలలో జరిగే స్పెస్ ఎడ్యుకేషన్ విద్యార్థులకు ఎక్స్ ట్ర క్యాలుక్యులర్ ఆక్టివిటీ గా ఉపయోగ పడుతుందన్నారు. ఇప్పటికే బెంగుళూర్, ముంబై, పూణే లలో నిర్వహించినట్లు తెలిపారు. అస్ట్రోనోమి ఫయిర్ అనేది ఒక ఈవెంట్ మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తాబుస్సుమ్ ఖైదీ, హైదరాబాద్ జోనల్ హెడ్ ఎస్ రవినాయక్, ఆస్ట్రోనోమి ఆకాడమిక్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అజిత్ సింగ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'నకలీలు అమ్మితే చర్యలు ఖాయం'

**ప్రజాపక్షం/యాచారం :** మండలంలో ప్రభుత్వం గుర్తింపుతో నడుస్తున్న ఫర్టిలైజర్ షాపుల్లో నకి లి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహింపట్నం ఎసిపి కెవిపి రాజ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాల్, మల్కిజ్ గూడ గ్రామాల్లో నడుస్తున్న ఫర్టిలైజర్ షాపులను అకస్మికంగా తనిఖి చేశారు. విత్తనాలు, ఎరువులు కల్తివి అమ్ముతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఎరువులు, విత్తనాలకు సంబధించిన రషిదులు రైతులకు ఇస్తున్నారా లేదా అని రికార్డులను పరిశీలించారు. ఎక్కువ రేట్లకు విక్రయిస్తే జిలా అధికారులకు ఫిర్యాదు చెస్తామని హెచ్చరించారు. వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున నకిలి పత్తి విత్తనాలు ఎక్కువగా విక్రయిస్తారు. ప్రభుత్వ నిభంధనల ప్రకారం విత్తనాలు అమ్ముతున్నారా అని పరిశీలించారు. యాచారం సిఐ శంకర్‌కుమార్,ఎస్ఐవెంకట్‌నారాయణ, మండల వ్యసాయధికారి సంధిఫ్, ఫర్టిలైజర్ షాపులకు చెందిన వ్యాపారులు. రేవెన్యూ అర్ఐ రామకృష్ణ ఉన్నారు.

## ఆరు గ్యారంటీల పట్ల సానుకూల దృక్పథం

కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ప్రజాపక్షం/కూకట్‌పల్లి:** కాంగ్రెస్ ప్రభు త్వం నిరుపేదల అభివృద్ధి కోసం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరేందుకు పెద్ద ఎత్తున ప్రజ లు, పలు పార్టీల నాయకులు ముందుకు వస్తున్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. శుక్రవారం బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరుతున్న వారికి బండి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఫతేనగర్ డివిజన్ స్థానిక నాయకులు అబ్దుల్ బాకీ, శైలేష్ యాదవ్ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ నగర్ కు చెందిన శ్రీనివాస్ యాదవ్ దుర్గయ్య, కృష్ణారెడ్డి, రామచంద్ర,రాములు, హరిప్రసాద్, నరేందర్, రవి తదితరులుచేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో, అభివృద్ధిలో, సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు. సేవా భావంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని పార్టీ అక్కున చేర్చుకుంటుందన్నారు.తెలంగాణ ముఖ్య మంత్రి రేవం త్‌రెడ్డి నాయకత్వాన్ని మరింతగా బలోపేతం చేస్తామన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్, లక్ష్మణ్, శేఖర్, రాములు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో ఉపాధి పనులు భేష్

కేంద్ర బృందం కితాబ్..
అధికారులకు ప్రశంసలు



**ప్రజాపక్షం/యాచారం :** యాచారం మండలంలో మహత్మాగాంధి జాతీయ గ్రామిణా ఉపాధి హమి పథకం కింద చేస్తున్న పనులు ఎంతో బాగున్నాయని ఉపాధి హమి పథకం కేంద్ర బృదం కితాబ్ నిచ్చింది. శుక్రవారం మండల పరిధిలోని గడ్డమల్లాయగూడ, చింతపట్ల, నజ్దిక్‌సింగారం గ్రామాల్లో కేంద్ర రూరల్‌డవలఫ్‌మేంటు అధికారులు అవింద్ర కుమార్, కిరణ్ చంద్ర పెద్దె, కిరణ్ పిమలి, హన్సల్ సుథార్, పంకజ్ రానా,అమిత్‌కుమార్, శివమ్ లహణి పర్యటించారు. అయా గ్రామాల్లో ఉపాధి హమి పథకం కింద అమలౌతున్న పనులను పరిశీలించారు. ఉపాధి హమి పథకంలో చేస్తున్న పనులు ల్యాడ్ లేవలింగ్, హర్టికల్చర్, పశువుల పాక,పల్లే ప్రకృతి వనం, స్మవాన వాటికలు, వన నర్సరిలను పరిశీలించారు. ఆసందర్భంగా వారు మాట్లాడుతూ పనులు ఎవిధంగా చేస్తున్నారు. ఈపనులు చేయడం ద్వారా కూలీలు ఎవింధంగా లబ్ధి పోందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. అధికారులు చెప్పిన మాటలతో కేంద్ర బృదం సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధిలో చేస్తున్న పనులు బాగున్నాయని అన్నారు. అధికారులందరు కలిసి కట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని వారు అశా భావం వ్యక్తం చేశారు. ఉపాధిలో కూలీలందరు ఉపాధి పోందడం సంతోషంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి హమి పథకం రాష్ట్ర జాయింట్ కమిషినర్ నర్సింహులు, ఎస్‌పియంలు మల్లిశ్వర్‌రావు, మురళిధర్, క్రిష్టమూర్తి, అబెద్‌ఖాన్, రఘువీర్, జిల్లా డిఆర్‌డిఒ శ్రీలత, అడిషినల్ డిఆర్‌డిఒ సుభాషిణి, అడిషినల్ ఎపిడి సక్రియా నాయక్, చరణ్, ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి, తహశీల్దారు అయ్యప్ప,,ఎంపిఒ ఉమారాణి, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

క్రీడ

# టి20 న్యూయార్క్ పిచ్



టి20 ప్రపంచకప్ 2024లో భాగంగా జరిగే లీగ్ దశలో టీమ్ ఇండియా తమ మ్యాచులన్నీ అమెరికాలోనే ఆడనుంది. ఇప్పటికే రోహిత్ సేన న్యూయార్క్ చేరుకుని ప్రాక్టీస్ కూడా చేస్తోంది. జూన్ 5న ఐర్లాండ్‌తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. అంతకన్నా ముందే బంగ్లాదేశ్‌తో జూన్ 1న వార్మప్ మ్యాచ్ ఆడనుంది. న్యూయార్క్‌లోని నసావూ కౌంటీ అంతర్జాతీయ స్టేడియం ఈ మ్యాచ్‌కు వేదిక. అయితే మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ, ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ ఈ మైదానంలోని పిచ్‌ను పరిశీలించారు. ఈ మైదానంలో డ్రాప్ ఇన్ పిచ్ ఉపయోగించారు. ఈ పిచ్ బ్యాటర్లకు అనుకూలించేలా ఉందని సమాచారం.

**డ్రాప్–ఇన్ పిచ్ అంటే? –**

బెస్ట్ పిచ్ తయారీకి స్టేడియంలోని నేల అనువుగా లేకపోతే డ్రాప్‌ఇన్ పిచ్‌లను ఉపయోగిస్తారు. పిచ్‌ను బయట తయారు చేసి ఆ తర్వాత దాన్ని మ్యాచ్ జరిగే స్టేడియానికి తరలిస్తారు. అనంతరం పిచ్‌ను నిర్ణీత ప్రదేశంలో అమరుస్తారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్–ఎంసిజి), పెర్త్‌లోని కొన్ని స్టేడియాలు, అడిలైడ్ ఓవల్ కూడా ఇలాంటి పిచ్‌లే. ఈ మైదానాల్లో కేవలం క్రికెట్ మ్యాచ్‌లే కాదు ఫుట్‌బాల్, రగ్బీ మ్యాచ్‌లు కూడా నిర్వహిస్తారు. మ్యాచ్‌లు ఉన్న సమయంలో కస్టమైజ్డ్ ట్రక్‌లో పిచ్‌లను తీసుకొచ్చి ప్రత్యేకమైన యంత్రం సాయంతో పిచ్‌ను డ్రాప్ చేస్తారు. మ్యాచ్‌లు ముగియగానే అదే మెషీన్ సాయంతో దానిని అక్కడి నుంచి తరలిస్తారు.న్యూయార్క్ మైదానంలో వాడేందుకు 10 డ్రాప్ ఇన్ పిచ్‌లను తయారు చేశారు. ఇందులో నాలుగు మ్యాచ్‌ల కోసం, మిగతావి వార్మప్ మ్యాచ్‌ల కోసం వినియోగించనున్నారు.

**తయారు చేసింది ఎవరంటే? –**

అమెరికాలోకి మొదటిసారి మేజర్ ఈవెంట్ జరుగనున్న నేపథ్యంలో గతేడాది నుంచే పిచ్‌ల తయారీ చేయడం ప్రారంభించారు. ఈ డ్రాప్‌ఇన్ పిచ్‌లు తయారు చేయడంలో నిపుణుడైన అడిలైడ్ ఓవల్ క్యురేటర్ డామియన్ హాక్‌తో ఐసిసి ఒప్పందం చేసుకుంది. ట్రేలలో పిచ్ మిశ్రమాన్ని రెడీ చేసి కంటైనర్ల ద్వారా వాటిని న్యూయార్క్‌కు రవాణా చేశారు. మైదానంలో ఈ ట్రేలను అమర్చి పిచ్‌ను సిద్ధం చేశారు. ఈ పిచ్‌ల గురించి అడిలైడ్ ఓవల్ హెడ్ ప్రధాన క్యూరేటర్ డామియన్ హా మాట్లాడుతూ 'అనుకున్నట్లుగా పక్కా టీ20 తరహా పిచ్‌లు తయారు చేశామని అనుకుంటున్నాను. పేస్, బౌన్స్‌కు అనుకూలించడంతో పాటు పరుగులు రాబట్టేందుకు కూడా ఈ పిచ్ అనుకూలంగా ఉంటుంది. బ్యాటర్లు షాట్లు ఆడేందుకు వీలుగానే ఉంటుంది' అని అన్నారు.

**అమెరికాలో టీ20 వరల్డ్ కప్ వేదికలు ఇవే?**

న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ స్టేడియం, ఫ్లోరిడాలోని లాడర్‌హిల్‌లోని సెంట్రల్ బ్రోవార్డ్ పార్క్ కౌంటీ స్టేడియం, డల్లాస్‌లోని టెక్సాస్‌లోని గ్రాండ ప్రయరీ క్రికెట్ స్టేడియం. లీగ్ దశలో న్యూయార్క్ స్టేడియంలో ఎనిమిది మ్యాచ్‌లు జరుగనున్నాయి. హై వోల్టేజ్ భారత్ పాకిస్థాన్(జూన్ 9)కు కూడా ఇదే వేదిక.

## ఈ ప్లేయర్లు యమ డేంజర్ బాసూ..!

ఆ ప్లేయర్ల ఆటను చూసి చప్పట్లు కొట్టాం. మనల్నే గెలిపించడానికి వచ్చారని సంబరపడ్డాం. వికెట్ తీస్తే జేజేలు.. బౌండరీలు బాదితే శభాష్ అంటూ పొగడ్తలు. ఇప్పుడు అదే ప్లేయర్‌లను చూస్తే వణుకు. దానికి కారణం టి20 ప్రపంచకప్. ఇప్పటివరకు అన్ని దేశాల క్రికెటర్లు ఆడిన 'ఐపిఎల్' మజాలో ఉన్న క్రికెట్ అభిమానుల కోసం.. పొట్టి కప్ సందడి వచ్చేసింది. మరి ఎవరు 'ప్రమాదకారి'..? ప్రత్యర్థులను భయపెట్టే ఆ ప్లేయర్లెవరో చూద్దాం..

**విండీస్ బ్యాచ్..:** అసలే సొంత మైదానం. ఐపిఎల్ పుణ్యమా అని హార్డ్ హిట్టర్లంతా ఫామ్‌లోకి వచ్చేశారు. ఈ సీజన్ ఛాంపియన్ కెకెఆర్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన ఆండ్రీ రస్సెల్‌తోపాటు లఖ్‌నవూకు ఆటగాడు నికోలస్ పూరన్, రొమారియో షెఫర్డ్, షై హోప్, రోవ్‌మన్ పావెల్, షిమ్రాన్ హెట్‌మయెర్ గత సీజన్‌లో పెద్దగా రాణించలేదు. ఈసారి మాత్రం ప్రతిఒక్కరూ వీర బాదుడు బాదేశారు. వారి దేశంలో టీ20 ప్రపంచ కప్ జరగనుండటంతో విండీస్‌ను ఆపడం చాలా కష్టమని క్రికెట్ వర్గాల అభిప్రాయం. పిచ్ పరిస్థితులు వారికి కొట్టిన పిండి. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రత్యర్థికి ఇబ్బందులు తప్పవు.

**ఆసీస్‌ను చూస్తుంటే..:** ఐపిఎల్ భారత క్రికెటర్లకు ఎంతమేర ఉపయోగపడిందో కానీ.. ఆస్ట్రేలియా ఆటగాళ్లకు మాత్రం అద్భుతమైన ఫేమ్‌ను తీసుకొచ్చింది. కోల్‌కతా, హైదరాబాద్‌ను ఫైనల్‌కు తీసుకురావడంలో ఇద్దరు ఆసీస్ స్టార్లే కీలక పాత్ర పోషించారు. వారిలో తొలి క్వాలిఫయర్‌లో, ఫైనల్‌లో వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్ కాగా.. హైదరాబాద్ తరపున కెప్టెన్‌గా వ్యవరించిన పాట్ కమిన్స్, ఓపెనర్ ట్రావిస్ హెడ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. వన్డే ప్రపంచ కప్‌లో శతకంతో జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఐపీఎల్ మొదట్లో స్టార్క్ పెద్దగా ప్రభావం చూపించలేదు. అంత డబ్బు (రూ. 24.75 కోట్లు) వేస్ట్ చేశారని కామెంట్లు చేశారు. కానీ, నాకౌట్ స్టేజ్‌లో తన సత్తా ఏంటో ప్రపంచానికి తెలియజేశాడు. ఇక టిమ్ డేవిడ్, డేవిడ్ వార్నర్, కామెరూన్ గ్రీన్, మార్కస్ స్టొయినిస్ ప్రతిభ చూపారు. గ్లెన్ మ్యాక్స్‌వెల్ పెద్దగా ఆడలేకపోయినా.. జాతీయజట్టు తరపున ఎలాంటి పరిస్థితుల్లోనైనా రాణించగలనని గత వన్డే ప్రపంచ కప్‌లో ద్విశతకంతో నిరూపించాడు. జేక్ ఫ్రేజర్ కూడా పొట్టి కప్ జట్టులో ఉండుంటే ఆసీస్‌ను అడ్డుకోవడం చాలా కష్టమయ్యేదనే కామెంట్లు వచ్చాయంటే.. అతడి దూకుడు ఏపాటిదో అర్థం చేసుకోవచ్చు.

**ఇంగ్లాండ్‌కు తక్కువేం కాదు..:** డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగుతున్న జోస్ బట్లర్ నాయకత్వంలోని ఇంగ్లాండ్‌కు ఐపీఎల్ అనుభవం తప్పకుండా అక్కరకొస్తుంది. రాజస్థాన్ ప్లేఆఫ్స్‌కు చేరడంలో బట్లర్ కీలక పాత్ర. బెంగళూరు తరపున మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడిన విల్ జాక్స్, పంజాబ్‌ను నడిపించిన సామ్ కరన్.. ఆ జట్టులో ఓపెనర్‌గా దూకుడుగా ఆడిన జానీ బెయిర్‌స్టో ఉండనే ఉన్నాడు. ఇక ఫిల్ సాల్ట్ గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. కోల్‌కతా అగ్రస్థానంతో ఛాంపియన్‌గా నిలవడంలో సునీల్ నరైన్‌తో కలిసి సాల్ట్ ఇచ్చిన శుభారంభాలే కారణం. మొయిన్ అలీ, లివింగ్ స్టోన్ ఈసారి పెద్దగా రాణించలేదు.

**దక్షిణాఫ్రికా 'క్లాస్' టచ్..:** దక్షిణాఫ్రికా జట్టు పేపర్ మీద చాలా బలంగా ఉంటుంది. ఇప్పటివరకు మెగా టోర్నీల్లో ఒత్తిడికి గురికావడం సర్వసాధారణమైంది. ఈసారి మాత్రం తీవ్ర పోటీనివ్వడం ఖాయం. ఆ జట్టులో హెన్రిచ్ క్లాసెన్ ఉన్నాడు. హైదరాబాద్ జట్టు తరపున భారీ ఇన్నింగ్స్‌లను చూశాం. క్వింటన్ డికాక్, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ కూడా దూకుడుగా ఆడారు. బౌలర్ల విషయంలో కగిసో రబాడ, గెరాల్డ్ కొయిట్జీ, ఆన్రిచ్ నోకియాకి కావాల్సినంత టీ20 అనుభవం దక్కింది.

రీల్




## 'గం గం గణేశా' మరో హిట్?

గం గం గణేశా చిత్రం విశ్వక్ సేన్ యొక్క గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మరియు భజే వాయు వేగంతోపాటు మే 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా లన్నింటికీ మంచి బజ్ ఉంది, కానీ అదే సమయంలో, ఆనంద్‌పై చాలా ఒత్తిడి ఉంది అని చెప్పాలి. అతని చివరి చిత్రం బేబీ, బాక్సాఫీస్ వద్ద భారీ బ్లాక్ బస్టర్ హిట్dగా నిలిచింది. ఆనంద్ యొక్క నటన చాలా ప్రశంసించబడింది. కానీ ఈసారి ఆనంద్ చాలా సాధారణమైన సబ్జెక్ట్ని ఎంచుకున్నాడు. గం గం గణేశా చిత్రం క్రైమ్ కామెడీ. కాబట్టి, కంటెంట్ మరియు కామెడీ అన్ని సరిగ్గా వర్కవుట్ అవ్వాలి. అయితే ట్రైలర్ మాత్రం అందరి దృష్టిని ఆకర్షించింది. మరో రెండు సినిమాలతో ఈ సినిమా విడుదలవుతుండడంతో నెగెటివ్ టాక్ స్ప్రెడ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## గ్లోబల్‌గా మరోస్థాయికి వెళ్ళబోతున్న ప్రభాస్.!

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ ఇప్పుడు పాన్ ఇండియా లెవెల్ నుంచి పాన్ వరల్ లెవెల్‌కి రీచ్ అయ్యే దిశలో దూసుకెళ్తున్నాడు అని చెప్పడంలో సందేహం లేదు. బాహుబలి తర్వాత నుంచి ప్రభాస్ వేసిన అడుగు విజయం, అపజయం పక్కన పెడితే ఖచ్చితంగా తాను చేస్తున్నది మన తెలుగు సినిమా ఖ్యాతిని పెంపొందించేలా ఉందనే చెప్పాలి. అలా తాను లేటెస్ట్‌గా చేస్తున్న అవైటెడ్ సినిమానే కల్కి 2898 ఎడి. ప్రభాస్ అపీల్‌కి దర్శకుడు నాగ్ అశ్విన్ విజన్ తోడవడంతో ఇప్పుడు ప్రభాస్ యూనివర్సల్ గా మరో స్థాయికి వెళ్లడం గ్యారెంటీ అనిపిస్తుంది. ఈ సినిమా సంబంధించిన జస్ట్ ఓటిటి ప్రీల్యూడ్ చూస్తేనే మేకర్స్ గ్లోబల్ లెవెల్లో రీచ్ ఉండేలా ప్లాన్ చేసినట్టుగా కనిపిస్తుంది. ఈ తరహా యూనివర్సల్ అపీల్ ఉండే సిరీస్ లు సినిమాలు మనం హాలీవుడ్ నుంచి ఎక్కువగా చూస్తూ ఉంటాం. మరి ఇదే కోవలో కల్కి కూడా ఉందని చెప్పాలి. ఇక ఇదే ఈ లెవెల్లో ఉంటే సినిమా కూడా వేరే లెవెల్లో ఉంటుందని చెప్పడంలో డౌట్ లేదు. వీటితో అయితే రానున్న రోజుల్లో ప్రభాస్ రేంజ్ మరింత పెరుగుతుంది అని డెఫినెట్‌గా చెప్పవచ్చు.





## పవన్, ఉంటే మేమెలా వస్తాం?

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ నటిస్తున్న అవైటెడ్ చిత్రాల్లో దర్శకుడు సుజీత్‌తో చేస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం ఓజి కూడా ఒకటి. మరి ఈ సినిమా కోసం అభిమానులు కూడా ఎప్పుడు నుంచో ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తుండగా సరిగ్గా ఈ సినిమా రిలీజ్ డేట్ సెప్టెంబర్ 27లోనే సితార ఎంటర్టైన్మెంట్స్, దుల్కర్ సల్మాన్ కాంబినేషన్ లో వస్తున్నా ఇంట్రెస్టింగ్ చిత్రం లక్కీ భాస్కర్‌ని అనౌన్స్ చేయడం జరిగింది. అయితే ఇది ఖచ్చితంగా కావాలని అనౌన్స్ చేసిన డేట్ కాదని ఇది వరకే మేము తెలియజేసాం. ఇక దీనిపై ప్రొడ్యూసర్ నాగవంశీ ఇచ్చిన సూపర్ క్లారిటీ వైరల్‌గా మారింది. సెప్టెంబర్ 27న కళ్యాణ్ గారి సినిమా ఉంటే అసలు మేమెలా వస్తాం అని ఆయన సినిమా అంటే మా సినిమా అన్నట్టే అని క్లారిటీ ఇచ్చారు. దీనితో ఒకవేళ ఆ సినిమా వస్తే తప్పకుండా మా సినిమా తప్పుకుంటుంది అని మరి వస్తుందా రాదా అనేది తెలీదు అని క్లారిటీ ఇచ్చారు. సో ఇక ఇప్పుడు బాల్ పవన్, డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ కోర్ట్‌లో ఉందని చెప్పాలి. మరి వారు ఏమన్నా క్లారిటీ ఇస్తే తప్ప ఈ సస్పెన్స్‌కి తెరపడదు.

## ఉత్తరాదికి ఎండదెబ్బ: ఒక్క రోజులో 50 మంది మృతి

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా భానుడు భగభగమంటున్నాడు. వారం రోజులుగా ఉత్తరాదిన 50 డిగ్రీల సెల్సియస్ వరకు రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు నివేదికలు వస్తున్నాయి. ఢిల్లీ, రాజస్థాన్, బీహార్, యుపితోపాటు మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో వడదెబ్బల ధాటికి అనేకమంది పిట్టల్లా రాలిపోతున్నారు. గత 24 గంటల్లోనే దేశవ్యాప్తంగా 50 మందికి పైగా చనిపోయినట్లు అంచనా. బీహార్‌లో ఒక్కరోజులో 14 మంది చనిపోగా.. అందులో పది మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు. రాజస్థాన్‌లోనూ పదుల సంఖ్యలో మరణాలు నమోదవుతున్నాయి. ఈ సంఖ్య 100 దాటిందని విపక్షాలు, నిపుణులు ఆరోపిస్తున్నారు. బీహార్‌లో అనేకచోట్ల రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బక్సర్‌లో గురువారం 47.1 డిగ్రీలు నమోదయ్యింది. వడదెబ్బ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 24 గంటల వ్యవధిలోనే 14 మంది చనిపోయినట్లు అక్కడి విపత్తు నిర్వహణ విభాగం వెల్లడించింది. వీరిలో 10 మంది పోలింగ్ సిబ్బంది ఉన్నారని తెలిపింది. అయితే, వడదెబ్బ కారణంగా రాష్ట్రంలో చనిపోయిన వారి సంఖ్య 30కిపైగా ఉన్నట్లు మీడియా కథనాలు వెల్లడించాయి. ఒడిశాలోనూ ఈ మరణాలు నమోదవుతున్నాయి. రావుర్కెలాలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో 10 నుంచి 12 మంది చనిపోయినట్లు సమాచారం. దాదాపు 50 మంది బాధితుల్లో ఎనిమిది మంది ఆసుపత్రికి వచ్చేసరికే ప్రాణాలు కోల్పోయారని, మరో నలుగురు చికిత్స పొందుతూ మృతి చెందారని అధికారులు వెల్లడించారు. పోస్టుమార్టం తర్వాత మరణాలకు గల కారణాలు తెలుస్తాయన్నారు. దేశ రాజధాని ఢిల్లీలో పలుచోట్ల 49 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వడదెబ్బ కారణంగా బుధవారం ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. జార్ఖండ్‌లో నలుగురు, మధ్యప్రదేశ్‌లో ఇద్దరు, యుపిలో ఇద్దరు చనిపోయినట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. రాజస్థాన్‌లో అనేకచోట్ల 50 నుంచి 52 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో అనేక జిల్లాలకు ప్రభుత్వం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ వేసవి సీజన్‌లో వడదెబ్బ కారణంగా దాదాపు 122 మంది చనిపోయినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వీరిలో 61 మంది గత వారం రోజుల వ్యవధిలోనే మరణించినట్లు అంచనా. అయితే, వీటిలో ఎక్కువభాగం మరణాలను ప్రభుత్వం అధికారికంగా గుర్తించడం లేదని విపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. పరిహారం చెల్లించకుండా తప్పించుకునేందుకే వీటిని దాచిపెడుతోందని మండిపడ్డాయి.

## వివేకానందుడి చివరి మాటలపై మోదీకి అవగాహన ఉందా? : ఏచూరి



**న్యూఢిల్లీ :** కేవలం తమ మతం మాత్రమే పరిఢవిల్లుతుందని కలలు కనే వారి పట్ల తాను జాలి చూపిస్తానని స్వామి వివేకానంద వ్యాఖ్యానించారని కన్యాకుమారిలో వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తున్న ప్రధానిని ఉద్దేశించి సిపిఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి ఎద్దేవా చేశారు. ప్రపంచ మతాల పార్లమెంటు సందర్భంగా స్వామి వివేకానందుడు చెప్పిన చివరి మాటల గురించి మోదీకి అవగాహన ఉన్నదా అని తన 'ఎక్స్' ఖాతాలో ప్రశ్నించారు. హిందూ సాధువు, తత్వవేత్త, రామకృష్ణ పరమహంస శిష్యుడు వివేకానంద 1893 సెప్టెంబర్ 1127 తేదీల మధ్య షికాగో నగరంలో జరిగిన ప్రపంచ సర్వమతాల పార్లమెంటులో అద్భుత ప్రసంగం చేశారని, ప్రసంగం చివరలో వివేకానందుడు అన్న మాటలు మోదీకి తెలుసా అని ప్రశ్నించారు. ఇతర మతాలు విధ్వంసమై తమ మతం మాత్రమే ప్రత్యేకంగా పరిఢవిల్లుతుందని ఎవరైనా కలలు కంటే , వారి పట్ల నా హృదయాంతరాల నుండి జాలి పడుతున్నానని వివేకానందుడు చెప్పారని ఏచూరి గుర్తు చేశారు. సాయం చేయాలే తప్ప పోరాటం కాదని, ఇముడ్చుకోవాలే తప్ప విధ్వంసం చేయకూడదని, శాంతి, సామరస్యత తప్ప విరోధం తగదన్నారని తెలిపారు. కన్యాకుమారిలో మోదీ 48 గంటల పాటు అంటే, జూన్ 1వ వరకు ధ్యానం చేయనున్నారు.

## ఇండియా కూటమిలో చేరేందుకు క్యూ

ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విశ్వాసం



**న్యూఢిల్లీ :** లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమికి అనుకూలంగా జూన్ 4న స్పష్టమైన, నిర్ణయాత్మక తీర్పు వస్తుందని , ఎన్‌డిఎ కూటమిలోని అనేక పార్టీలు కూడా ఇండియా కూటమిలో చేరేందుకు క్యూ కడతాయని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ విశ్వాసం వ్యక్తం చేశారు. 2019 ఎన్నికల్లో తుడిచి పెట్టుకుపోయిన అనేక రాష్ట్రాలలో తమ పార్టీ బలమైన పని తీరు ప్రదర్శిస్తుందన్నారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మరో పల్టీ కొడతారని ఆర్‌జెడి నాయకుడు తేజస్వీ యాదవ్ చేసిన వ్యాఖ్యలపై ప్రశ్నించగా, ఆయనకు పల్టీ కొట్టే పాత అలవాటు ఉన్నప్పటికీ, ఈసారి జూన్ 4న ఆయన ఏమి చేస్తాడనే విషయంపై తన వద్ద సమాచారం లేదని జైరామ్ రమేశ్ అన్నారు. అయితే ఎవరైతే పల్టీకి అలవాడు పటాపడ్డారో వారిని ఆపలేమని చెప్పారు. జూన్ 4న ప్రజామోదాన్ని పొందుతామని కాంగ్రెస్‌కు ధీమా ఎలా వచ్చిందని ప్రశ్నించగా, రెండు దశల ఎన్నికల తరువాత ఇండియా జనకూటమికి స్పష్టమైన, నిర్ణాయాత్మక తీర్పు వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాజస్తాన్, కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, బిహార్, తెలంగాణ రాష్ట్రాలలో 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ దాదాపు తుడిచిపెట్టుకుపోయిందని, ఈ సారి తాము మంచి విజయాలు సాధిస్తామని తెలిపారు. రాజస్థాన్‌లో మంచి ఫలితాలు సాధిస్తామని, యుపి, మహారాష్ట్ర , బిహార్ రాష్ట్రాలలో కూటమికి బలమైన ప్రదర్శన కనబరుస్తుందన్నారు. తాను ఈ విషయాలను ఢిల్లీలో కూర్చొని చెప్పడం లేదని, తాను రాష్ట్రాలలో తిరిగానని, మా నేతలు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు రాష్ట్రాలు తిరిగారని, అక్కడ ఉన్న పరిస్థితులే తాను చెబుతున్నానని వివరించారు. ఆ రాష్ట్రాలలో 2019 కంటే కాంగ్రెస్ మెరుగైన ఫలితాలు సాధిస్తుందన్నారు. హర్యానా, పంజాబ్ రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ మంచి ఫలితాలు సాధిస్తుందని జైరామ్ రమేశ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఆత్మ విశ్వాసానికి అతి పెద్ద కారణం ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రచారమేనని, ఆయన భయపడ్డారని అన్నారు. కాంగ్రెస్‌కు ఎలాంటి వృత్తాంతం లేదని, ఎప్పుడు తన వైఖరిని మారుస్తూ ఉంటుందని, కాని ఈ సారి ఆ వ్యాఖ్యలను మోదీని ఉద్దేశించి అనొచ్చని అన్నారు. ఈసారి ప్రచారంలో ఏదో ఒక కొత్త అంశాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రజల దృష్టిని మళ్ళించారని ఎద్దేవా చేశారు. తమ పార్టీ మ్యానిఫెస్టోపై, రాహుల్‌గాంధీ , మల్లిఖార్జున ఖర్గే ప్రసంగాలపై వరుస అబద్ధాలు చూస్తుంటే ప్రధాని బెదిరిపోయారని అర్థమవుతోందన్నారు. ఈ సారి మోదీ మాట్లాడిన తీరులో ఆత్మవిశ్వాసం లోపించిందని అన్నారు. 2019లో బాలాకోట్ అనే భావోద్వే అంశం ఉందని, ఈసారి ఎలాంటి గాలి లేదన్నారు. రైతులు, యువత మౌనంగా ఓట్లేశారని, రాజ్యాంగం, రిజర్వేషన్‌ల అంశం తమకు ఉపయోగడిందని అన్నారు. అందుకే తాను తమకు స్పష్టమైన, నిర్ణయాత్మక విజయం లభిస్తుందని విశ్వాసంతో చెబుతున్నానని జైరామ్ రమేశ్ అన్నారు. ఎన్‌డిఎలోని అనేక పార్టీలు ఇండియా కూటమిలో చేరేందుకు క్యూ కడతాయన్నారు.

## జూన్ 2న లొంగిపోతా..

నా తల్లిదండ్రులు జాగ్రత్త : కేజ్రీవాల్ ఉద్వేగం

**న్యూఢిల్లీ :** ఎన్నికల ప్రచారం నిమిత్తం మధ్యంతర బెయిల్‌పై జైలు నుంచి బయటకు వచ్చిన ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్.. జూన్ రెండున తిరిగి లొంగిపోనున్నారు. శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. జైల్లో తనను ఎన్ని వేధింపులకు గురిచేసినా తలవంచనని తన మద్దతుదారులకు వెల్లడించారు. 'జూన్ రెండున నేను లొంగిపోవాల్సి ఉంది. ఈసారి ఎంతకాలం జైలులో ఉంటానో తెలియదు. నియంతృత్వం నుంచి ఈ దేశాన్ని కాపాడేందుకు నేను జైలుకు వెళ్తున్నాను. అందుకు గర్వంగా ఉంది. వారు నన్ను అణచివేయడానికి ప్రయత్నించారు. జైల్లో ఉన్నప్పుడు మెడిసిన్ అందకుండా అడ్డుకున్నారు. అరెస్టయినప్పుడు 70 కిలోలు ఉన్నాను. అక్కడున్న సమయంలో ఆరు కేజీలు తగ్గిపోయాను. బయటకువచ్చిన తర్వాత ముందులాగా బరువు పెరగలేదు. దాంతో కొన్ని పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అంతర్గతంగా ఉన్న ఆరోగ్య పరిస్థితికి ఇది ఒక సంకేతం కావొచ్చని వారు అనుమానిస్తున్నారు' అని వెల్లడించారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు ఇంటినుంచి బయల్దేరి, పోలీసుల ముందు లొంగిపోతానని కేజ్రీవాల్ చెప్పారు. 'ఈసారి తనను ఇంకా వేధింపులకు గురిచేసేలా ప్రయత్నాలు జరగొచ్చు. నేను జైలుకెళ్లిన తర్వాత.. మీ (ప్రజలు) గురించే ఎక్కువ ఆలోచిస్తాను. ఈ సమయంలో మీకు ఒక హామీ ఇస్తున్నాను. మీకు అందుతున్న సేవల్లో ఎలాంటి మార్పు ఉండదు. త్వరలో నా తల్లులు, సోదరీమణులకు రూ.1,000 అందుతాయి. ఒక కుమారుడిలా నేను మీకోసం పనిచేశాను. ఈరోజు మీకొక అభ్యర్థన చేస్తున్నాను. అనారోగ్యంతో ఉన్న నా తల్లిదండ్రుల్ని జాగ్రత్తగా చూసుకోండి' అని కోరారు. మద్యం కుంభకోణం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై మార్చి 21న కేజ్రీవాల్‌ను ఇడి అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. తన అరెస్టును సవాల్ చేస్తూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దానిపై విచారణ ఆలస్యమవుతుండటంతో ఎన్నికల్లో ప్రచారం కోసం చేసిన అభ్యర్థనను అంగీకరిస్తూ.. కోర్టు షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ ఇచ్చింది. జూన్ 2న తిరిగి జైలుకు వెళ్లాలని ఆదేశించింది. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంతర బెయిల్‌ను మరో ఏడు రోజుల పాటు పొడిగించాలని కేజ్రీవాల్ ఇటీవల సుప్రీంను ఆశ్రయించారు. జూన్ 9న జైలుకు వెళ్లి లొంగిపోతానని పేర్కొన్నారు. అయితే దానిపై ట్రయల్ కోర్టుకు వెళ్లాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. ప్రస్తుతం ఢిల్లీ కోర్టులో రెగ్యులర్, మధ్యంతర బెయిల్ కోసం ఆయన వేసిన పిటిషన్లు విచారణ దశలో ఉన్నాయి.

## ఎగ్జిట్ పోల్స్‌పై సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు అప్రమత్తం



**లక్నో :** బిజెపి అబద్ధాలు, ఆ పార్టీ ఎగ్జిట్ పోల్స్ పట్ల సమాజ్‌వాదీ పార్టీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌పి అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ అన్నారు. ఈ మేరకు తన 'ఎక్స్' ఖాతాలో శుక్రవారం ఒక సందేశాన్ని ట్వీట్ చేశారు. ఎస్‌పి కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాలని, జూన్ 1న జరిగే పోలింగ్ సందర్భంగా నిఘా పెట్టాలని, ఓటింగ్ తరువాత కౌంటింగ్ సర్టిఫికెట్ వచ్చేంత వరకు బిజెపి చేతిలో తప్పుదోవ పట్టొద్దని హెచ్చరించారు. శుక్రవారం పోలింగ్ ముగిసిన వెంటనే వివిధ ఛానళ్ళలో బిజెపికి 300 వరకు సీట్లు వస్తాయని ప్రచారం చేసేందుకు బిజెపి ప్రణాళిక రచించిందని, అది పూర్తిగా తప్పు అని పేర్కొన్నారు. ఇలాంటి వాటిని ఎస్‌పి కార్యకర్తలు నమ్మవద్దని, బిజెపి కౌంటింగ్‌లో కూడా అవకతవకలు పాల్పడే ప్రమాదముందని అఖిలేశ్ హెచ్చరించారు. కార్యకర్తలను నిరశా పడేలా ఈ వ్యూహం రచిస్తుందని, చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో కెమెరాల ముందే బిజెపి సభ్యులు అవకతవకలకు పాల్పడ్డారని, కాబట్టి అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు.

## ప్రధాన రిజర్వాయర్లలో 23 శాతం తగ్గిన నీటి నిల్వలు

**న్యూఢిల్లీ :** దేశంలోని 150 ప్రధాన రిజర్వాయర్లలో నీటిమట్టం 23 శాతానికి పడిపోయింది. ఇదే సమయంలో గత ఏడాది కంటే 77 శాతం తక్కువగా ఉంది. ఈ మేరకు సెంట్రల్ వాటర్ కమిషన్ (సిడబ్ల్యుసి) గణాంకాలను వెల్లడించింది. ఈ రిజర్వాయర్లలో గత వారం నీటి నిల్వలు 24 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. ప్రస్తుత నిల్వ గత సంవత్సరం స్థాయిలలో కేవలం 77 శాతం అని, సాధారణ నిల్వలో 94 శాతం మాత్రమేనని సిడబ్ల్యుసి గణాంకాల ద్వారా వెల్లడియింది. అందుబాటులో ఉన్న మొత్తం నిల్వలు 41.705 బిలియన్ క్యూబిక్ మీటర్లు (బిసిఎం) అని, ఇది మొత్తం సామర్థ్యంలో 23 శాతానికి సమానమని శుక్రవారం విడుదల చేసిన తాజా వారపు బులెటిన్‌లో కమిషన్ వెల్లడించింది. గత సంవత్సరం ఇదే కాలంలో సాధారణ నిల్వ స్థాయి 53.832 బిసిఎంలు నమోదు కాగా, ప్రస్తుతం ఆ స్థాయి 44.511 బిసిఎంకు పడిపోయింది. తగ్గుదల తత్ఫలితంగా, ప్రస్తుత నిల్వ గత సంవత్సరం స్థాయిలలో 77 శాతం, సాధారణ నిల్వలో 94 శాతం మాత్రమేనని కమిషన్ తెలిపింది. సిడబ్ల్యుసి పర్యవేక్షిస్తున్న 150 ప్రధాన రిజర్వాయర్‌లు ప్రస్తుతం 178.784 బిసిఎంల నీటి నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి, ఇది దేశంలో సృష్టించబడిన మొత్తం నిల్వ సామర్థ్యంలో 69.35 శాతం. 150 రిజర్వాయర్లలో పది రిజర్వాయర్లు ఉత్తర ప్రాంతాలైన హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్‌లో ఉన్నాయి. వాటిలో ప్రస్తుతం 19.663 బిసిఎంలు నీరు ఉంది. మే 16 నుండి మే 31 సిడబ్ల్యుసి వెల్లడించిన బులెటిన్ ప్రకారం నీటి నిల్వ సామర్థ్యం 5.864 బిసిఎంలకు (మొత్తం సామర్థ్యంలో 30 శాతం) పడిపోయింది. గతేడాది ఇదే కాలంలో నిల్వ 38 శాతంగా ఉంది. అదే విధంగా సాధారణ నీటి నిల్వ సామర్థ్యం 31 శాతంగా ఉంది. తూర్పు ప్రాంతాలైన అసోం, జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, త్రిపుర, నాగాలాండ్, బీహార్‌లో 23 రిజర్వాయర్లు ఉండగా, వాటిలో నీటి నిల్వలు సామర్థ్యం 20.430 బిసిలు. మొత్తం సామర్థ్యంలో అందుబాటులో ఉన్న నిల్వలు 5.645 బిసిఎంలు లేదా 28 శాతం అని కమిషన్ తెలిపింది. గతేడాది ఇదే కాలంలో ఇది నీటి నిల్వలు 25 శాతంగా ఉండగా, సాధారణ నిల్వలు 26 శాతం. ఇక పశ్చిమ ప్రాంతమైన గుజరాత్, మహారాష్ట్రలో 49 రిజర్వాయర్లు ఉన్నాయి. వాటి నీటి నిల్వ సామర్థ్యం 37.130 బిసిఎంలు. మొత్తం సామర్థ్యంలో ప్రస్తుత నీటి నిల్వలు 8.833 బిసిఎం లేదా 24 శాతం. ఇది గతేడాదితో పోలిస్తే 28 శాతం తగ్గింది. అయితే సాధారణ నిల్వ 23 శాతం కంటే ఎక్కువగా మెరుగుపడింది. మధ్య ప్రాంతాలైన ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో 26 రిజర్వాయర్లు ఉన్నాయి. నీటిలో మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 48.227 బిసిఎంలు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వలు 14.046 బిసిఎం లేదా మొత్తం సామర్థ్యంలో 29.1 శాతం. గతేడాది 37 శాతం నిల్వ ఉండగా, సాధారణ నిల్వ 29.4 శాతంగా ఉంది. దక్షిణ ప్రాంతాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడులో 42 రిజర్వాయర్లు ఉన్నాయి. వీటి మొత్తం నీటి నిల్వ సామర్థ్యం 53.334 బిసిఎంలు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిల్వ 7.317 బిసిఎం లేదా మొత్తం సామర్థ్యంలో 14 శాతం. ఇది గతేడాది కంటే 24 శాతం కంటే తక్కువ. సాధారణ నిల్వ 19 శాతం. గంగా, సింధు, బ్రహ్మపుత్ర, బ్రాహ్మణి, బైతరణి, నర్మదా, తాపి, సబర్మతి బేసిన్లలో సాధారణ నిల్వ కంటే మెరుగైన నిల్వ అందుబాటులో ఉందని నివేదికలో సిడబ్ల్యుసి పేర్కొంది. సుబర్ణరేఖ, బరాక్, మహి, గోదావరి, మహానది, పశ్చిమాన ప్రవహించే కచ్, సౌరాష్ట్ర నదులు, లూని, తాపి నుండి తాద్రీ వరకు పశ్చిమాన ప్రవహించే నదులు, తాద్రి నుండి కన్యాకుమారి వరకు పశ్చిమాన ప్రవహించే నదులలో నిల్వ స్థాయిలు సాధారణ స్థాయికి దగ్గరగా ఉన్నాయి. ఏదేమైనప్పటికీ, కృష్ణా, పెన్నార్, కన్యాకుమారి, కావేరి బేసిన్ల మధ్య తూర్పున ప్రవహించే నదులు, మహానది, పెన్నార్ బేసిన్ల మధ్య తూర్పు ప్రవహించే నదులలో నిల్వ తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది.